




విద్యారంగ ప్రత్యేక సంచిక

ఉమ్మడి వరంగల్ జిల్లా

అనుదినం... జనస్వరం

వరంగల్, ములుగు, భూపాలపల్లి, జనగామ, మహబూబాబాద్

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

శుక్రవారం 21 జూన్ 2024

www.navatelangana.com

విద్యాభివృద్ధికి ప్రణాళిక అవసరం

జిల్లా అదనపు కలెక్టర్ కె వెంకటేశ్వర్లు

నవతెలంగాణ-భూపాలపల్లి

విద్యాభివృద్ధికి ప్రణాళిక అవసరమని ప్రణాళిక దిక్సూచి లాంటిదని, ప్రణాళికను అనుసరించే ఉపాధ్యాయులు అందరూ విద్యాభివృద్ధికి పాటుపడాలని జిల్లా అదనపు కలెక్టర్ కే వెంకటేశ్వర్లు అన్నారు గురువారం జిల్లా కేంద్రంలోని అదనపు కలెక్టర్ ఛాంబర్ లో 2024 విద్యా ప్రణాళిక బుక్లెట్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఉపాధ్యాయులు అందరూ సమయపాలన పాటిస్తూ అంకిత భావంతో విధులు నిర్వర్తించాలని సూచించారు. విద్యార్థుల భవిష్యత్తుకు పాటుపడాలని సకాలంలో పాఠ్య బోధన అందించాలన్నారు.



పదో తరగతిలో వంద శాతము ఉత్తీర్ణత సాధించడానికి నేటి నుండి కార్యచరణ రూపొందించుకొని అమలు చేయాలని సూచించారు విద్యా వార్షిక ప్రణాళికలో పొందుపరిచినా అంశాలను ప్రధానోపాధ్యాయులు అందరూ అమలు చేస్తూ విద్య అభివృద్ధికి పాటుపడాలన్నారు. విద్యా వార్షిక ప్రణాళిక ఆవిష్కరణలో జిల్లా విద్యాశాఖ అధికారి రామ్ కుమార్. అసిస్టెంట్ డైరెక్టర్ రాజేందర్, ఉమ్మడి జిల్లా పరీక్షల బోర్డు కార్యదర్శి చంద్రశేఖర్, .సహాయ కార్యదర్శి శనిగరపు భద్రయ్య, మండల విద్యాశాఖ అధికారి ప్రభాకర్, ప్రభుత్వ పరీక్షల నియంత్రణ అధికారి మండల రవీందర్ రెడ్డి, సెక్టోరల్ ఆఫీసర్స్ దుప్పటి రాజగోపాల్, కాగితపు లక్ష్మణ్, భాష పండిత పరిషత్ ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షులు దిల్షాద్ తదితర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

గోల్డెన్ పాత్ ప్లే స్కూల్‌లో మెరుగైన విద్య

సద్వినియోగం చేసుకోవాలి : కరస్పాండెంట్ ఆర్ ప్రకాష్ 3లో...

చదువుల్లో ఏజెన్సీ ఆణిముత్యాలు...

గేట్ ఫలితాల్లో మెరిసిన పల్లవి

కర్ణాటక సూరత్కల్ ఎన్ఐటీ సీటు సాధించిన శ్రీకాంత్

పలువురి ప్రశంసలు, ఆర్థిక చేయూత 3లో...



ప్రభుత్వ పాఠశాలలకు

మహర్దశ..

మౌలిక వసతుల కల్పనలో ప్రత్యేక దృష్టి

కొనసాగుతున్న నిర్వహణ పనులు

విద్యార్థులను పెంచేందుకు పటిష్ట చర్యలు 6లో...





సీబీఎస్ఈ ఫలితాల్లో సాన్‌మారియో నెంబర్ వన్

-అత్యంత ప్రతిభ కనబరిచిన విద్యార్థులు -విద్యార్థుల ఉత్తీర్ణత 100 శాతం

నవతెలంగాణ-జనగామ

సిబిఎస్ఈ వెల్లడించిన పరీక్షా ఫలితాల్లో జనగామ జిల్లాకు చెందిన సాన్ మారియో పాఠశాల విద్యార్థులు జిల్లా టాపర్‌గా నిలిచారు. సీబీఎస్ఈ సిలబస్ తో జనగామ జిల్లా కేంద్రంలో ప్రారంభించిన అనతి కాలం లోనే సాన్ మారియో పాఠశాల అత్యుత్తమ ఫలితాలు సాధించుకుంటూ ముందు వరుసలో నిలుచుంది. 2024 విద్యా సంవ త్సరంలో సీబీఎస్ఈ ప్రకటించిన సీనియర్ సెకండరీ పాఠశాలకు చెందిన ఫలితాల్లో విద్యార్థులు 100 శాతం ఉత్తీర్ణతను సాధించారు. అలాగే పాఠశాలకు చెందిన ఎల్ రఘు వర్షిని అత్యుత్తమ ప్రతిభ కనపరిచి జిల్లా టాపర్‌గా నిలిచింది. ఏం సాత్విక సెకండ్ ర్యాంక్, ఎం ఐశ్వర్యలు వరుసగా మూడవ ర్యాంకు సాధించారు. ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ జగన్మోహన్ రెడ్డి నీరజలు మాట్లాడుతూ మారుతున్న పరిస్థితుల కనుకూలంగా విద్యార్థులను ఎప్పటి కప్పుడు చదువులో రాణించేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. సీబీఎస్ఈ ఫలి తాల్లో అత్యుత్తమ ప్రతిభ కనపరచిన విద్యార్థులకు ఈ సందర్భంగా వారు అభినందించారు. అలాగే పాఠశాల ప్రిన్సిపల్ ఆంథోనీ మేనేజర్ మధు కోఆర్డినేటర్లు పాఠశాల ఉపా ధ్యాయులు విద్యార్థులకు విద్యార్థుల, తల్లిదండ్రులను అభినందించారు.


L. RAGAVARSHINI
District Topper (96.6%)





ఫలితాల్లో 'లయోల' విద్యార్థుల ప్రభంజనం

పాఠశాల ప్రిన్సిపాల్ పాలకుర్తి శ్రీధర్



నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్

గత దశాబ్దాల కాలంగా విద్యారంగంలో సంచలనాలను సృష్టిస్తూ ప్రతీ సంవత్సరం స్టేషన్‌ఘన్‌పూర్ మండలంలో ప్రతీ విద్యా సంవత్సరపు పదవ తరగతి ఫలితాలల్లో 'నెంబర్ 1' స్థానాన్ని సాధిస్తూ, ఈ సంవత్సరం పదవ తరగతి ఫలితాలలో కూడా అత్యుత్తమ ర్యాంకులు సాధించి మరొకసారి 'నెంబర్ వన్' అని నిరూపించుకున్న విద్యాసంస్థ 'లయోలఉన్నత పాఠశాల' అని ప్రిన్సిపాల్ పాలకుర్తి శ్రీధర్ తెలిపారు.

ఈ సంవత్సరం పదవ తరగతిలో తమ విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించి మరొకసారి సంచలనాన్ని సృష్టించారని తెలిపారు. ఈ అఖండ విజయానికి కారకులైన విద్యార్థులు, వారివిజయానికి సహకారాన్ని అందించిన ఉపాధ్యాయ బృందాన్ని ప్రత్యేకంగా అభినందించారు. గత విద్యా సంవత్సరం విద్యా ర్థులకు అత్యుత్తమ విద్యను అందించడం ద్వా రానే అనేక ర్యాంకులు సాధించడం జరిగింద ని తెలిపారు. తమ విద్యార్థులు ప్రతీ సంవత్సరం పద వ తరగతిలో మంచి ఫలితాలు సాధించటంతో పాటు ఇంటర్మీడియట్లో కూడా రాష్ట్రస్థాయి ర్యాంకులు సాధించారని తెలిపారు. క్రీడలలో, సాంస్కృతిక కార్య క్రమాల్లో జిల్లా,రాష్ట్రస్థాయి ర్యాంకులు సాధించి వి జేతలుగా తమ విద్యార్థులు నిలిచారని తెలిపారు. పా ఠశాల విజయవంతంగా సాగుటకు తమ వంతు సహా య సహకారాలు అందించిన విద్యార్థుల తల్లిదండ్రు లకు, ఉపాధ్యాయ సిబ్బందికి, పూర్వ విద్యార్థులకు, పాఠశాల శ్రేయోభిలాషులకు పాఠశాల యాజమాన్యం ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.

'విద్యాహక్కు' చట్టంపై అవగాహన అవసరం

నవతెలంగాణ-స్టేషన్ ఘనపూర్

అన్ని చట్టాల కంటే ప్రధానమైనది విద్యా హక్కు చట్టం. ఈ చట్టంపై గురించి చాలా మందికి అవగాహన ఉండదు. ఈ నేపథ్యంలో విద్యాహక్కు చట్టం గురించి ప్రత్యేక కథనం... భారతదేశంలోని ఆరేండ్ల నుంచి 14ఏండ్ల గల పిల్లలకు ఉచిత నిర్బంధ విద్యను అందించడమే ఈ చట్టం ముఖ్య ఉద్దేశం. ఈ చట్టం 2010 ఏప్రిల్ 01న అమల్లోకి వచ్చింది. అప్పటి నుంచి విద్యను ప్రతీ విద్యార్థికి ప్రాథమిక హక్కుగా అందించే దిశగా ప్రభుత్వం పూనుకుంది. ఇందులో బాల కార్మికులు, వలస వచ్చిన వారి పిల్లలకు, ప్రత్యేక అవసరాలు గల పిల్లలను ఆర్థిక, భౌగోళిక, భాష, లింగపరంగా ఎలాంటి కారణం వల్ల నష్టపోకుండా పిల్లలు విద్య నేర్చుకుని ప్రయోజకులను తీర్చిదిద్దేందుకు ప్రత్యేకమైన ఏర్పాట్లతో ఈ చటాన్ని తయారు చేశారు. విద్యా హక్కు చట్టంలో ఒకటో తరగతి అంతకన్నా ముందు (ప్రీ ప్రైమరీ) తరగతుల్లో ప్రవేశం పొందేందుకు విద్యార్థులకు వారి తల్లిదండ్రులకు ఆయా విద్యా సంస్థలు ఎలాంటి పరీక్ష నిర్వహించొద్దు. విద్యా హక్కు చట్టం ప్రకారం అన్ని అన్ ఎయిడెడ్ ప్రత్యేక విభాగపు పాఠశాలల్లో కనీసం 25శాతం (అనాథలు, హెచ్ఐవీ బాధితులు, వికలాంగులకు 5శాతం, ఎస్సీలకు 10, ఎస్టీలకు నాలుగు, వార్షిక ఆదాయం రూ.60వేల లోపున్న బీసీ, మైనారిటీ, ఓసి విద్యార్థులకు 6శాతం) సీట్లను సమీప ప్రాంతాల్లోని నిరుపేదబలహీనవర్గాల పిల్లలకు ఉచితంగా సీట్లు కేటాయించి ప్రాథమిక విద్య పూర్తయ్యేంత వరకు చదువు చెప్పాలి. మిగిలిన 75శాతం సీట్లు సహాయక విధానాన్ని అనుసరించాలి. తల్లిదండ్రుల విద్యార్హతల ఆధారంగా విద్యార్థుల సామర్థ్యాన్ని లెక్కించే పద్ధతి మానుకోవాలి.

నాణ్యమైన విద్యను అందిస్తున్న 'సేయింట్ థెరిస్సా హైస్కూల్'

నవతెలంగాణ-ఆత్మకూర్

గ్రామీణ ప్రాంత విద్యార్థులను ఆణిముత్యాల్లా తీర్చిదిద్దుతూ నేటి పోటీ ప్రపంచంలో అన్నిరంగాల్లో నిలదొక్కుకోవాలనే ఏకైక లక్ష్యంతో విద్యాబోధన చేస్తున్న ఆత్మకూరు మండల కేంద్రంలోని ఏకైక ఇంగ్లీష్ మీడియం పాఠశాల సేయింట్ థెరిస్సా హైస్కూల్. ప్రా థమిక స్థాయి నుంచే విద్యార్థులు ఖచ్చితమైన బేసిక్స్ విధానంతో భవిష్యత్తుకు పునాది వేస్తూ గ్రామీణ ప్రాంత విద్యార్థులకు ఆంగ్ల మధ్యంలో చదువుకోలేక పోవడంతో ఉన్నత స్థాయికి ఎదగడానికి గల అవరోధాలను అధిగమిస్తూ ఆ సమస్యను పోగొట్టేందుకు సేయింట్ థెరిస్సా స్కూల్ గట్టి ప్రయత్నం చేస్తుంది. స్కూల్లో వెనుకబడిన విద్యార్థుల కోసం ప్రత్యేక శ్రద్ధ తీసుకొని విద్య అందిస్తున్నారు.

- విశిష్ట అనుభవం, అంకితభావం గల ఉపాధ్యాయులు
- డిజిటల్ క్లాసెస్, ఆంగ్ల స్పెషల్ కోచింగ్
- ఐఐటి ఫౌండేషన్ ఎడ్యుకేషన్
- ఆహ్లాదకరమైన వాతావరణంలో స్కూల్ నిర్వహణ

'సేయింట్ థెరిస్సా హై స్కూల్' ప్రత్యేకతలు

ప్రొఫైల్ కంపెనీ ద్వారా ఇంటర్నేషనల్ ఎడ్యుకేషన్ కంపెనీ ద్వారా డిజిటల్ కంటెంట్‌కై ఒప్పందం-డిజిటల్ క్లాసులు ఏర్పా టు. అనుభవం, అంకితభావం గల మణిపూర్, అస్సాం, కొలకత్తా కేరళ, (ఫ్యాకల్టీ) ద్వారా ఉపాధ్యాయుల విద్యాబోధన అందిస్తున్నా రు. ఆంగ్లం కొరకు ప్రత్యేక శిక్షణ తరగతులు. విద్యార్థులకు మార్షల్ ఆర్ట్స్ కరాటే విద్యను నేర్పుట. సంస్కృత కార్యక్రమాలు క్లాసికల్, వెస్ట్రన్ డాన్స్ శిక్షణ తరగతులు. ఐఐటి ఫౌండేషన్ 6 నుంచి 9 తరగతి విద్యార్థులకు ఆహ్లాదకరమైన వాతావరణంలో స్కూల్ నిర్వహణ. విశాలమైన



ప్లేగ్రౌండ్. విద్యతోపాటు విద్యార్థులకు సమాజం పై అవగాహన విలువలతో కూడిన విద్యను అందిస్తూ.. విద్యార్థులు శారీరకంగా దఢంగా ఉండా డానికి ఆటల పోటీలు కూడా నిర్వహిస్తూ క్రీడల్లోనూ వారిని ప్రోత్సహిస్తూ మెరుగైన విద్యార్థులు తయారు చేయ డమే సేయింట్ థెరిస్సా ముఖ్యఉద్దేశం అని స్కూల్ నిర్వాహకులు తెలిపారు. 20 24-25 సంవత్సరానికిగాను అడ్మిషన్స్ జరుగుచున్నవని ఆసక్తిగలవారు పాఠశాల లో లేదా సెల్‌నెంబర్ 9490457024లో సంప్రదించాలని కోరారు.



'నిత్యం యోగాతో....

ఆరోగ్య'మస్తు'

జూన్ 21న ప్రపంచ యోగా దినోత్సవం

నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్

యోగాతో సంపూర్ణ ఆరోగ్యం సాధ్యమని పలు వురు భావి స్తున్నారు. నేటి జీ వనశైలిలో హడావుడి, ఉరుకుల పరు గుల జీవి తంలో మానవుడు.. ఉక్కిరి బిక్కిరి అవుతున్నాడు. ఈ నేపథ్యంలో చక్కని ఆరోగ్యానికి యోగాతో పరిష్కారం. ప్రతిరో జూ యోగా చేయడం ద్వారా ఆరోగ్యవంతమైన జీవనాన్ని గడపవచ్చని, మానసికంగా, శారీరకంగా, ధృఢంగా ఉండటానికి యోగాసనాలు ఉపయోగపడతాయని సూచిస్తున్నారు. చిన్నపాటి అనారోగ్యానికి ఆసుపత్రుల్లో రూ. వేలల్లో వసూలు చేస్తున్న ప్రస్తుతతరుణంలో నిత్యం యోగాభ్యాసంతో ఆరోగ్యాన్ని కాపాడుకోవ చ్చని అంటున్నారు. నేడు యోగా దినోత్సవం సందర్భంగా 'నవతెలంగాణ' ప్రత్యేక కథనం

'యజ' నుంచి ' యోగ'

యోగ అనేది 'యజ' అనే సంస్కృత పదం నుంచి పుట్టింది. యజ అంటే దేన్నైనా ఏకం చేయగలం అని అర్థం. ఆసనం అన్న పదానికి సంస్కృతంలో భంగిమ అని అర్థం ఉంది. ఈ రెండింటిని కలిపితే యోగాసనం అవుతుంది. యోగా వల్ల కలిగే ప్రయోజనాలను గుర్తించిన ఐక్యరాజ్యసమితి ప్రతి సంవత్సరం జూన్ 21న యోగా దినోత్సవం జరుపుకోవాలని నిర్ణయించింది.

యోగాసనంతో లాభాలెన్నో ...

యోగాతో శరీర అందంతో పాటు ముఖంలో కాంతి కూడా పెరుగుతుంది. శరీరంలోని గ్రంథులన్నీ సక్రమంగా పనిచేస్తాయి. మలినాలు బయటికి వెళ్తాయి.. శ్వాస వ్యవస్థ అదుపులో ఉండి శారీరక, మానసిక సమస్యలకు అవకాశం ఉండదు. రక్తప్రసరణతో పాటు జీర్ణ వ్యవస్థ కూడా సమతుల్యంగా పనిచేస్తుంది. శరీరంలోని ప్రతి భాగం మీద యోగ ప్రభావం ఉంటుంది.

ఆరోగ్యానికి ఎంతో మేలు



నిత్యం యోగా చేయడం వల్ల ఆరోగ్యంగా ఉం డటం, మానసిక ప్రశాంతత, జ్ఞాపకశక్తి పెరగ డం, యవ్వ నంగా ఉండటం, ఏకాగ్రతతోపాటు, శరీర అవయవాలన్నీ సక్రమంగా పనిచేస్తాయి. యోగాసనాలపై అందరికీ అవగాహన కలిగి ఉండటం అందరికీ అవసరం.

-భీం శర్మ, ఏసీపి స్టేషన్‌ఘనపూర్

సంపూర్ణ ఆరోగ్యానికి సులభ మార్గం



సంపూర్ణ ఆరోగ్యానికి యోగ సులభ మార్గం. చిన్నపిల్లలు, వద్దులు సైతం యోగాను పాటిస్తే ఆరోగ్యంగా జీవించగలం. యోగాను జీవనశైలిగా మార్చుకోవాలి. ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా జీవించాలంటే ప్రస్తుత పరిస్థితుల్లో యోగాను జీవనశలిగా మార్చుకోవాలి. మందులతో తక్కువకాని వ్యాధులు యోగాతో పూర్తిగా నయమై కోలుకున్నవారు చాలామంది ఉన్నారు.

- గీతిక శార్వాణి, విద్యార్థిని

సర్కారు బడిలోనే నాణ్యమైన విద్య

మండల విద్యా శాఖ అధికారి తేజావత్ వెంకటేశ్వర్లు

నవతెలంగాణ-వాజేడు

సర్కారు బడిలోనే నాణ్యమైన విద్య అందుతుందని మండల విద్యా శాఖ అధికారి తేజావత్ వెంకటేశ్వర్లు నవతెలంగాణకు వివరించారు. ఉమ్మడి ఖమ్మం, ప్రస్తుత ములుగు జిల్లాలో ఉపాధ్యాయుల కొరత తీవ్రంగా ఉంది. బదిలీల అనంతరం వెంటనే వాలంటీర్లను తీసుకుని ఉపాధ్యాయుల కొరత ఉన్న పాఠశాలలను వాలంటీర్లతో భర్తీ చేసి పిల్లలకు విద్యా నందించేలా అధికారులు చర్యలు తీసుకోవాలి. లేదంటే ఈ విద్యా సంవత్సరం విద్యా వ్యవస్థ కుంటుపడే అవకాశం ఉంది. మండలంలో 57 ప్రభుత్వ పాఠశాలలో ఒక ప్రైవేటు పాఠశాల ఉన్నాయి. 2738 మంది విద్యార్థిని విద్యార్థులు 98శాతం ఉత్తీర్ణతతో విద్యాభ్యాసం బా గుంది. మండలంలో గత సంవత్సరం ఒక పాఠశాల మూత పడింది. మూతపడిన పాఠశాలను పునర్ ప్రారంభిస్తాం. మండలంలో ఉపాధ్యాయుల కొరత తీవ్రంగా ఉంది. మొత్తం 125మంది ఉపాధ్యాయులు 82మంది మాత్రమే విధుల్లో ఉన్నారు. 43మంది ఉపాధ్యాయుల కొరత ఉంది. విధులలో ఉన్న ఉపాధ్యాయులు మరల బదిలీలో ఉన్నారు. పాఠశాలలో స్కావెంజర్ల వ్యవస్థ రద్దు తర్వాత గ్రామ పంచాయతీ నుండి సిబ్బంది వారానికి ఒక సారి ఆవరణం అపరిశుభ్రంగా ఉంటుంది. పాఠశాల మైనర్ రిపేర్లు అమ్మ ఆదర్శ పాఠశాలల నిర్మాణం కోసం మండలానికి రూ.70లక్షలు ప్రతిపాదనలు వచ్చి పనులు ప్రారంభమై 25 శాతం మేర నిధులు మంజూరై ఇంకా 75శాతం నిధులు మంజూరు కావాల్సి ఉంది. బడిబాట



కార్యక్రమం ద్వారా ఫలితాలు గతం కంటే ఎక్కువ అడ్మిషన్లు పెరుగుతున్నాయి. ఆదర్శ పాఠశాలల్లో అన్ని వసతులతో కూడిన విద్య అందుతుండడంతో ప్రభుత్వ పాఠశాలకు పంపేందుకు తల్లిదండ్రులకు ఆసక్తి చూపుతున్నారు. ఎస్ఎంసీ కమిటీల పనితీరు సంతృప్తికరంగా ఉంది. పదవ తరగతిలో 98.44శాతం ఉత్తీర్ణత ఉంది. వచ్చే విద్యాసంవత్సరంలో పదవతరగతి విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధ పెట్టి, స్పెషల్ క్లాసులు, స్టడీ అవర్స్ ద్వారా ఈ అకాడమిక్‌లో మండలంను ముందు వరుసలో నిలిపేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటాం. పిల్లలు డ్రాపౌట్ కాకుండా తల్లిదండ్రులు ప్రత్యేక చొరవ తీసుకుని, పిల్లల చదువు పట్ల ఉపాధ్యాయులకు తల్లిదండ్రులు సహకారం అందించాలి. ఇంటివద్ద పిల్లలపై తల్లిదండ్రులు వారి వ్యక్తిగత నడవడికపై దృష్టి పెట్టాలి. సెల్ ఫోన్లకు దూరంగా ఉంచాలని ఎంఈఓ వెంకటేశ్వర్లు సూచించారు.

గోల్డెన్ పాత్ ప్లే స్కూల్‌లో మెరుగైన విద్య

నవతెలంగాణ-భూపాలపల్లి

జిల్లా కేంద్రంలో నూతనంగా ప్రారంభించిన గోల్డెన్ పాత్ ప్లే స్కూల్‌లో మెరుగైన విద్య అందుతుందని పిల్లలకు చిన్నతనం నుండే భవిష్యత్తుకు బంగారు బాటలు పడుతాయని, విద్యార్థుల తల్లిదండ్రులు సద్వినియోగం చేసుకోవాలని గోల్డెన్ పాత్ ప్లే స్కూల్ కరస్పాండెంట్ ఆర్ ప్రకాష్ అన్నారు. ఎడ్యుకేషన్ స్పెషల్ సందర్భంగా ఆయన 'నవతెలంగాణ'తో మాట్లాడారు.

జిల్లా కేంద్రంలోని మంజూరునగర్‌లో నూతనంగా నిర్వహిస్తున్న గోల్డెన్ పాత్‌ప్లే స్కూల్ ఈనెల 12న భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు చేతుల మీదుగా ప్రారంభించారని అన్నారు. ఇప్పటికే అడ్మిషన్లు ప్రారంభమయ్యాయని, భూపాలపల్లి పరిసర ప్రాంతాల ప్రజలు వారి పిల్లలను ప్లే స్కూల్‌లో చేర్పించి వారి బంగారు భవిష్యత్తుకు బాటలు వేయాలని కోరారు.

సాధారణంగా 3 నుంచి 5 ఏండ్ల వయసులోనే పిల్లల్లో సామాజిక, భావోద్వేగ, అభిజ్ఞా నైపుణ్యాలు పెంపొందుతాయని నిపుణులు చెబుతున్నారన్నారు. అందుకే ఈ వయసులో పిల్లలు ప్లే స్కూల్‌కు వెళ్లి అక్కడ ఏదో ఒకటి నేర్చుకునేందుకు సిద్ధంగా ఉంటారని తెలిపారు. ఈ వయస్సులో పిల్లలు తమ తోటి పిల్లలతో మాట్లాడటానికి ఆసక్తి చూపుతారని, ఇది వారి సామాజిక నైపుణ్యాలను అభివృద్ధి చేయడానికి సహాయపడుతుందన్నారు. అందుకే పిల్లల్ని 3 నుంచి 5 ఏండ్ల వయసులో ప్లే స్కూల్ కు పంపాలని కోరారు.

పిల్లలను ప్లే స్కూల్‌కు పంపడం వల్ల కలిగే ప్రయోజనాలు...

చిన్నతనం నుండే భవిష్యత్తుకు బంగారు బాటలు
విద్యార్థుల తల్లిదండ్రులు సద్వినియోగం చేసుకోవాలి
కరస్పాండెంట్ ఆర్ ప్రకాష్



ప్లే స్కూల్ వల్ల పిల్లలు మంచి దినచర్యను ప్రారంభిస్తారు. ఇది వారిని పాఠశాల విద్యకు సిద్ధం చేస్తుంది. దీంతో ఆ తర్వాత వారిని బడికి పంపితే మానసికంగా కూడా సన్నద్ధమవుతారు. ఏదేమైనా వ్యక్తిగత పిల్లల అభివృద్ధి, కుటుంబం నిర్దిష్ట పరిస్థితులను బట్టి సరైన వయస్సు మారుతుందన్నారు. అందుకే ప్లే స్కూల్‌కు పంపే ముందు తల్లిదండ్రులు తమ పిల్లల షెడ్యూల్, వారి పరిస్థితిని పరిగణనలోకి తీసుకోవాలని సూచించారు. ప్రతి తల్లిదండ్రులు తమ పిల్లల సంతోషం కోసమే ఆలోచిస్తారని, తాము ఎంత కష్టపడినా సరే.. తమ పిల్లల భవిష్యత్తు మాత్రం బంగారు మయంగా మారాలని అనుకుంటారు. అందుకోసం పిల్లలను గోల్డెన్ పాత్ ప్లే స్కూల్‌లో చేర్పించాలని కోరారు.

పిల్లలు భాష నేర్చుకున్నప్పుడు..

పిల్లలు ఎక్కువగా 3 సంవత్సరాల వయస్సులో భాషా పరిజ్ఞానాన్ని కలిగి ఉంటారని, ఈ వయసులో పిల్లల్లో ఎప్పుడు మాట్లాడాలి? ఎలా మాట్లాడాలి? ఏం మాట్లాడాలి? వంటి విషయాలు అభివృద్ధి చెందుతాయి. ఇలాంటి పరిస్థితిలో పిల్లల్ని ప్లే స్కూల్స్ పంపడం వల్ల వారి పదజాలం, కమ్యూనికేషన్ సామర్థ్యాలు మరింత పెరుగుతాయన్నారు.

ప్రత్యేక బోధన...

గోల్డెన్ పాత్ ప్లే స్కూల్‌లో అనుభవజ్ఞులైన అధ్యాపకులతో ప్రత్యేక బోధన నిర్వహిస్తున్నామన్నారు. ప్లే వే మేథడ్ ఏసీ డిజిటల్ క్లాస్ రూమ్స్‌తో పాటు, విశాలమైన క్రీడా మైదానం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.

సజనాత్మకతను వెలికి తీసేందుకు ఫీల్ ట్రిప్స్

చిన్నారులకు ఆహ్లాదంగా ఉండేందుకు వారిలో ఉన్న సృజనాత్మకతను వెలికి తీసేందుకు ఫీల్ ట్రిప్స్ కార్యక్రమం చేపడుతున్నట్లు తెలిపారు. ప్రతి నెలలో ఒక శనివారం పార్కులు, సూపర్ మార్కెట్, కూరగాయల మార్కెట్, బస్టాండ్, అనుమతి ఇస్తే పోలీస్ స్టేషన్, కలెక్టర్ కార్యాలయం, ఎస్పీ కార్యాలయం, తీసుకువెళ్లి చూపించి అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. కల్చరల్ ప్రోగ్రామ్స్ నిర్వహించి పాటలు, డాన్స్, నాటికలు నేర్పిస్తూ చిన్నారులను ఇప్పటినుండి భవిష్యత్ తరాలకు ఉపయోగపడేలా తీర్చిదిద్దడం జరుగుతుందన్నారు.

వైద్య పరీక్షలు...

ఎక్కడ లేనివిధంగా పాఠశాలలో చిన్నారులకు వైద్య పరీక్షలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ప్రతి నెలలో ఒకరోజు పాఠశాల ఆవరణలోనే ప్రత్యేక శిబిరం ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఈ శిబిరంలో చిన్నారులకు అవసరమైన వైద్య పరీక్షలు నిర్వహించడం తెలిపారు.

మారుమూల ప్రాంతం నుండి


అంచెలంచెలుగా ఎదిగిన గ్రీన్ వుడ్ పాఠశాల





నవతెలంగాణ-మహదేవపూర్

'మహదేవపూర్ మండల కేంద్రంలో 2006లో ఏర్పాటైన గ్రీన్ వుడ్ పాఠశాల అప్పటి నుండి ఇప్పటివరకు అంచలంచెలుగా ఎదుగుతూ వస్తోంది. సుమారు 90మందితో మొదలై నేడు పాఠశాలలో 900మంది వరకు విద్యార్థుల సంఖ్య పెంచుతూ వచ్చింది. మారుమూల ప్రాంతంలో ఏర్పాటైన ఈ ఈ పాఠశాల ఇప్పటివరకు 30 మంది డాక్టర్లను, ఎంతోమంది ఇంజినీర్లు తయారు చేశాం.' అని కరస్పాండెంట్ వీర్ల శ్రీనివాస్‌రెడ్డి, హెచ్ఎం శీల శ్రీనివాసరెడ్డి నవతెలంగాణకు వివరించారు. వెనుకబడిన విద్యార్థుల కోసం ప్రత్యేకంగా స్పెషల్ క్లాసులు ఏర్పాటు చేసి వారిని ఉత్తమ విద్యార్థులుగా తీర్చిదిద్దినట్టు పేర్కొన్నారు. ఇప్పటివరకు 26మంది విద్యార్థులు 10 బై 10 జీపీఏ సాధించి బాసర ట్రిబుల్ ఐటీలో చేరినట్టు తెలిపారు. అదేవిధంగా నాణ్యమైన విద్యతోపాటు నిరుపేద కుటుంబాలకు చెందిన వారికి ఉచితంగా హాస్టల్ వసతి విద్య అందించినట్టు పేర్కొన్నారు. జర్నలిస్ట్ కుటుంబాల విద్యార్థులకు 50 శాతం రాయితీ ఇస్తున్నట్టు తెలిపారు. ఈ పాఠశాలలో జరిగిన వారికి నాణ్యమైన విద్యుతోపాటు ఆటపాటలతో సాంస్కృతిక కార్యక్రమాల్లో తీర్చిదిద్దినట్టు చెప్పారు. 2024లో 9.8జీపీఏ ఇద్దరు, 9.7 జీపీఏ ఐదుగురు విద్యార్థులు, అదేవిధంగా ప్రతి సంవత్సరం 10వ తరగతిలో వందకు వంద శాతం ఉత్తీర్ణత సాధించి జిల్లాస్థాయి, డివిజన్ స్థాయి, మండల స్థాయి ర్యాంకులు సాధించినట్టు తెలిపారు. గ్రీన్‌వుడ్ పాఠశాలలో ప్రతి ఉపాధ్యాయుడు బీఈడీ చేసిన వారిని మాత్రమే తీసుకుంటున్నామని వారు వివరించారు.



A.MOKSHITHA 9.8 | CH.MANIKUMAR 9.8



I.MANIKANTARAJU 9.7 | M.SINDUJA 9.7 | B.VARSHINI 9.7 | CH.SUMANJALI 9.7 | M.ASHWINI 9.7

చదువుల్లో ఏజెన్సీ ఆణిముత్యాలు...

గేట్ ఫలితాల్లో మెరిసిన పల్లవి
కర్ణాటక సూరత్కల్ ఎన్ఐటీ సీటు సాధించిన శ్రీకాంత్
పలువురి ప్రశంసలు, ఆర్థిక చేయూత

నవతెలంగాణ -తాడ్వాయి

ఏజెన్సీ ప్రాంతం ములుగు జిల్లా తాడ్వాయి మండల పరిధి విద్యార్థులు సత్తాచాటుతున్నారు. జాతీయస్థాయిలో ర్యాంకులు సాధిస్తూ పలువురికి ఆదర్శంగా నిలుస్తున్నారు. నిరుపేద కుటుంబాల్లో పుట్టి సరస్వతీ పుత్రులుగా పేరు గడిస్తున్నారు. తల్లిదండ్రులు, బంధువులు, ఉపాధ్యాయుల సహకారంతో ఇటీవల వెలువడిన పలు పరీక్షా ఫలితాల్లో ప్రతిభను చాటారు. వివరాల్లోకెళ్తే....

మండల పరిధి నార్లాపూర్‌కు చెందిన సంకే పల్లవి ఇటీవల వెలువడిన గేట్ ఫలితాలలో జాతీయ స్థాయిలో 104వ ర్యాంక్ సాధించగా ఐఐటీ బొంబాయిలో సీట్(ఎంటెక్) లభించింది. అలాగే మారుమూల ప్రాంతంలోని ఊరట్టం



గ్రామపంచాయతీ పరిధి కొత్తూరు (జంపంగవాయి) గ్రామానికి చెందిన నిరుపేద విద్యార్థి అనుముల శ్రీకాంత్ కర్ణాటక సూరత్కల్ ఎన్ఐటిలో సీటు సంపాదించాడు. విద్యార్థి లోకం ప్రతిభ చాటిన ఇరువురి విద్యార్థులను ఆదర్శంగా తీసుకోవాలని పలువురు ప్రముఖులు, రాజకీయ నాయకులు, ఫౌండేషన్ సభ్యులు పేర్కొంటున్నారు.

పలువురి సన్మానం...



ఐఐటీలో చేరి ప్రవేశ రుసుము మొత్తం చెల్లించే స్థితిలో సంకె పల్లవి కుటుంబానికి లేదు. ఆమె ఉన్నత చదువుకు సహాయం చేసే దాతల కోసం ఎదురుచూస్తోంది. బాగా కష్టపడి చదివి ఎన్ఐటి సూరత్కల్ సీటు సాధించిన పేద విద్యార్థికి హెల్పింగ్ హ్యాండ్స్ అండగా నిలిచి ఆర్థికసాయం అందజేసి సన్మానించింది. మంత్రి సీతక్క ఆదేశాల మేరకు కాంగ్రెస్ నాయకులు అనుముల శ్రీకాంత్‌ను సత్కరించి ఆర్థిక సాయం అందించారు.

పాఠశాలకు ఉపాధ్యాయులొచ్చారని విద్యార్థుల హర్షం

నవతెలంగాణ-మహదేవపూర్

మహదేవపూర్ మండల కేంద్రంలోని జెడ్పీహెచ్ఎస్ ఉర్దూ మీడియం పాఠశాలలో కొన్ని సంవత్సరాలుగా ఉపాధ్యాయులు లేరు. దీంతో విద్యార్థులు తీవ్రంగా నష్టపోతున్నారు. ఇలాంటి సమయంలో ప్రభుత్వం ఇటీవల పదోన్నతులు చేపట్టింది. దీంతో స్థానిక పాఠశాలకు తెలుగు(స్కూల్ అసిస్టెంట్)



ఉపాధ్యాయులుగా ఎల్కటి శరత్, ఆంగ్లం(స్కూల్ అసిస్టెంట్) ఉపాధ్యాయులు గౌరవేని మల్లేశం వచ్చారు. దీంతోట విద్యార్థులు ఎంతో ఆనందం వ్యక్తం చేస్తున్నారు. మిగితా సబ్జెక్టులకు కూడా ఈ బదిలీల్లో కానీ, డీఎస్సీలో కానీ రావాలని విద్యార్థుల తల్లిదండ్రులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

అంగన్‌వాడీ బఆధ్వర్యంలో బడిబాట


నవతెలంగాణ-మహాదేవపూర్


కాటారం మండలం దామరకుంట గ్రామ అంగన్‌వాడీ కేంద్ర ఆధ్వర్యంలో సీడీపీఓ రాధిక ఆదేశాల మేరకు గురువారం అంగన్‌వాడి బడిబాట నిర్వహించారు. మూడు సంవత్సరాల ఉన్న పిల్లలను అంగన్‌వాడీ కేంద్రంలో చేర్చాలన్నారు. విద్యతో పాటు ఆటపాటలతో పోషక ఆహారం అందుతుందని అంగన్‌వాడీ టీచర్లు అన్నారు. మూడు సంవత్సరాల నుండి ఐదు సంవత్సరాల వరకు ఫ్రీ స్కూల్ కార్యక్రమం నిర్వహిస్తున్నట్టు తెలిపారు. గ్రామాల్లోని విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులకు బడిబాట కార్యక్రమం ద్వారా అవగాహన కల్పించినట్లు తెలిపారు. అనంతరం ర్యాలీ నిర్వహించారు. జాతీయ నులి పురుగు ల నివారణ దినోత్సవ సందర్భంగా



అంగన్వాడి కేంద్రంలోని విద్యార్థులకు మాత్రలు వేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి గంగాధర్, ఏఎన్ఎం పద్మ, అంగన్వాడి టీచర్లు త్రివేణి, కౌసల్య, ఆశాలు సంధ్యారాణి, వసంత, శైలజ, యూత్ నాయకులు ఎనగంటి తిరుపతి రెడ్డి, రమేష్, రవితేజ తదితరులు పాల్గొన్నారు...


























నాణ్యమైన విద్య అందించడమే లక్ష్యం

స్వచ్ఛ విద్యాలయ పురస్కారంలో రాష్ట్రస్థాయి అవార్డు
దేవరుప్పుల, లింగాల ఘనపూర్ మండలాలకు 'పీవీఆర్' గొప్పవరం
పీవీఆర్ పాఠశాల వ్యవస్థాపకులు పప్పు వెంకట్ రెడ్డి

నవతెలంగాణ-లింగాల గణపురం

గ్రామీణ ప్రాంతాల్లోని విద్యార్థిని విద్యా ర్థులకు కార్పొరేట్ స్థాయిలో విద్యను అందించడమే లక్ష్యమని పాఠశాల వ్యవస్థాపకులు లయన్స్ క్లబ్ జనగామ సూర్య అధ్యక్షుడు లయన్స్ పప్పు వెంకట్‌రెడ్డి అన్నారు. మండలంలోని వనపర్తి గ్రామ సమీపంలో జనగామ-సూర్యాపేట జాతీయ రహదారి ప్రక్కనే విశాలమైన ప్రాంగణం ప్రశాంతమైన వాతావరణంలో నర్సరీ నుండి పదో తరగతి వరకు పీవీఆర్ పాఠశాలను ఏర్పాటు చేసి నాణ్యమైన విద్యాబోధన అందిస్తున్నట్టు తెలిపారు. అతి తక్కువ ఫీజులతో నాణ్యమైన విద్యను అందించేందుకు చాలా అనుభవం గల ఉపాధ్యాయులచే విద్యా భ్యాసం చేపడుతున్నామన్నారు. క్రమశిక్షణకు మొదటి ప్రాధాన్యతని సుదూర ప్రాంతాల నుండి వచ్చే వారికి బస్సు సౌకర్యం కల్పించడం జరుగుతుందన్నారు. లయన్స్ క్లబ్ జనగామ సూర్య సహకరంతో విద్యాభ్యాసంతో పాటు పాఠశాల ఆధ్వర్యంలో అనేక సామాజిక సేవా కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు. పివిఆర్ పాఠశాల స్వచ్ఛ విద్యాలయ పురస్కారం రాష్ట్ర స్థాయిలో ఎంపిక అయినట్టు తెలిపారు. విద్యార్థులకు హాస్టల్ వసతి సౌకర్యం ఉందన్నారు. గ్రామీణ ప్రాంతాల నుంచి వచ్చి మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు, మాజీ జడ్పీ చైర్మన్ పాగాల సంపత్‌రెడ్డి, మాజీ జనగామ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి, జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా స్వచ్ఛ విద్యాలయ పురస్కార్ అవార్డు తీసుకున్నట్టు పప్పు వెంకట్‌రెడ్డి వెంకట్‌రెడ్డి తెలిపారు.



ఉత్తమ ఫలితాలను సాధిస్తున్న బాలజ్యోతి




విద్యార్థుల సమగ్ర అభివృద్ధి లక్ష్యంగా ముందుకు
విద్యతోపాటు ఉచిత యోగా, మెడిటేషన్ తరగతులు

నవతెలంగాణ-కాశిబుగ్గ

ప్రస్తుత పోటీ ప్రపంచంలో విద్యకు ఉన్న ప్రాధాన్యత అంతా ఇంత కాదు. ప్రతి సంవత్సరం కొత్త విద్యా సంస్థలు ఎన్నో అందుబాటులోకి వస్తున్నా దేని ప్రాధాన్యత దానిదే. విద్య ఆధారంగానే పిల్లల భవిష్యత్తు నిర్ణయించబడుతుంది. ఉన్నత విద్యా ప్రమాణాలతో నగరంలోని కాశిబుగ్గ వివేకానంద కాలనీలో 1994లో నెలకొల్పబడిన బాలజ్యోతి హైస్కూల్ గత 29 సంవత్సరాలుగా ఉత్తమ ఫలితాలు సాధిస్తూ దినదిన అభివృద్ధి చెందుతుంది. విద్య సంస్థనే జీవన భృతిగా పరమావధిగా భావించి పొన్నోజు చక్రపాణి బాలజ్యోతి (జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత) హైస్కూల్ ను స్థాపించారు. బాల జ్యోతి పాఠశాలలోని విద్యార్థులకు చదువుతోపాటు ఉచిత యోగా, మెడిటేషన్, స్పోర్ట్స్ గేమ్స్ అందిస్తూ ఉత్తమ ఫలితాలను సాధిస్తున్నారు. 2010-2011 అకాడమిక్ ఇయర్ కు చెందిన విద్యార్థులు మార్త అఖిల, పొన్నోజు రాహుల్‌లు పదవ తరగతి ఫలితాలలో ఉమ్మడి వరంగల్ జిల్లాలోనే 1,2వ ర్యాంకులు సాధించి నాటి జిల్లా కలెక్టర్ వాకాటి కరుణ చేతుల మీదుగా అవార్డు అందుకున్నారు. బాల జ్యోతి హైస్కూల్‌లో చదివిన ఎంతో మంది విద్యార్థులు ప్రభుత్వ ఉద్యోగాలతో పాటు ప్రవేట్ రంగాలలో ఉద్యోగాలు సాధించారు. విద్యార్థుల తల్లిదండ్రులకు ఆర్థిక వెసులుబాటు కల్పిస్తూ తక్కువ ఫీజులతో కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా నాణ్యత గల విద్యను అందిస్తున్న పాఠశాల బాలజ్యోతి హైస్కూల్. ఇక్కడ విద్యతో పాటు ఉచిత యోగ, తైక్వాండోలో శిక్షణ పొందిన విద్యార్థులు జాతీయ, అంతర్జాతీయ పోటీలలో ఉత్తమ ఫలితాలు సాధిస్తున్నారు.

విద్యార్థుల సమగ్ర అభివృద్ధే లక్ష్యం

విద్యార్థుల సమగ్ర అభివృద్ధే లక్ష్యంగా ముం దుకు వెళుతున్నాం. తమ పాఠశాలకు వచ్చే విద్యార్థులలో ఎక్కువ మంది పేద, మధ్యతరగతికి చెందిన వారే. అందుకే కేవలం ఫీజులపై విద్యార్థుల తల్లిదండ్రులకు ఆర్థిక వెసులుబాటు కల్పిస్తూ శిక్షణ పొందిన ఉపాధ్యాయులచే నాణ్యమైన విద్యను అందిస్తూ విద్యార్థులను ప్రపంచంతో పోటీపడేలా తీర్చిదిద్దుతున్నాం. తమ పాఠశాలలో విద్యను అభ్యసించిన ఎంతోమంది విద్యార్థులు ప్రభుత్వ ఉద్యోగాలు సాధించడంతో పాటు దేశంలోని వివిధ రాష్ట్రాలతో పాటు యు.ఎస్.ఏ, యూకే, ఆస్ట్రేలియా లాంటి దేశాలలో సాఫ్ట్ వేర్ ఇంజనీర్లు గా స్థిరపడడం తమకెంతో ఆనందంగా ఉంది.



-పొన్నోజు చక్రపాణి, పాఠశాల కరస్పాండెంట్

కార్పొరేట్‌కు దీటుగా ప్రభుత్వ పాఠశాల

డిజిటల్ తరగతులు నిర్వహణ
800మంది విద్యార్థులు
10వ తరగతి ఫలితాల్లో ఉత్తమగ్రేడ్లు
ఎన్ఎంఎస్ స్కాలర్షిప్‌కు 11మంది ఎంపిక

నవతెలంగాణ-వరంగల్

వరంగల్ జిల్లాలో విద్యార్థులకు ఉత్తమ విద్యను అందించి జిల్లాలో నెంబర్ వన్ స్థానంలో నిలిచిన ఏకైక పాఠశాల కాశిబుగ్గ లోని నరేంద్రనగర్ ప్రభుత్వ పాఠశాల ఉండడం అదరి మన్నలను పొందుతున్నది. కొన్ని ప్రభుత్వ పాఠశాలలో అరకొర వసతులతోపాటు నాణ్యమైన విద్యను బోధించే ఉపాధ్యాయులు లేని స్కూలు చాలా ఉన్నప్పటికి వాటికి భిన్నంగా నరేంద్ర నగర్ హై స్కూల్ మాత్రం కార్పొరేటు స్కూలుకు దీటుగా నడుస్తుంది. 6 నుంచి 10వ తరగతి వరకు 410 మంది బాలురు, 390 మంది బాలికలు ఉన్నారు. మొత్తం 800 మంది విద్యార్థులతో కళకళలాడుతుంది. మొదటగా ఈ ప్రభుత్వ పాఠశాల గుడి ఆవరణలో సుమారు 60 ఏళ్ల క్రితం ఏర్పడింది. అంచలంచెలుగా ఎదిగి ప్రస్తుతం ఈ ఉన్నత పాఠశాలలో 15 తరగతి గదులు ఉన్నాయి. అందు లో అరు తరగతి గదుల్లో డిజిటల్ క్లాస్ నిర్వహించి విద్యార్థులను అబ్బురపరుస్తున్నారు. పదిలో ఉత్తమ ఫలితాలు విద్యార్థులు సాధించడమే కాకుండా ఎన్ సీసీ లో శిక్షణ పొంది, ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు సర్టిఫికెట్లు అందుకున్నా డనడంలో అతిశయోక్తి లేదు. ఇప్పటికే ప్రతి విద్యార్థికి పాఠ్యపుస్తకాలు, నోట్ బుక్స్, వర్క్ బుక్స్ ఏకరూప దుస్తులు అందజేసి జిల్లాలోని టాప్ వన్ స్కూల్ గా నిలిచింది. ఇది ఇలా ఉంటే పదవ తరగతి విద్యార్థులు ఉత్తమ గ్రేడ్ లు సాధించడం కోసం ఉదయం సాయంత్రం ప్రత్యేకంగా ఉపాధ్యా యులచే ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నారు.

2023-24 విద్యా సంవత్సరంలో 153 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా ఇద్దరికీ 10/10 గ్రేడ్లు సాధించారు. 24మంది విద్యార్థులు 9.0 కంటేపైగా గ్రేడ్స్ సాధించారు. 2023- 24 విద్యా సంవత్సరానికి 22మంది 22 మంది ఉపాధ్యాయులు అవసరం ఉన్నప్పటికీ



20మంది ఉపాధ్యాయులు ప్రభుత్వం నియమించింది. ఈ ఏడాది టీచర్ల బదిలీల ద్వారా 22 మంది 22మంది ఉపాధ్యాయులకు అవసరం ఉన్నప్పటికీ ప్రస్తుతం 15 మంది ఉపాధ్యాయులు మాత్రమే ప్రభుత్వం నియమించింది.

11 మంది ఎంఎంఎస్‌కు ఎంపిక

వరంగల్ జిల్లాలో కాశిబుగ్గ నరేంద్ర నగర్ ప్రభుత్వ పాఠశాలలో 11 మంది విద్యార్థులు నేషనల్ మీన్స్ మెరిట్ స్కాలర్షిప్ కోసం పరీక్ష రాసి 11 మంది విద్యార్థులు ఎంపికయ్యారు. వారికి రూ. 12 వేలు ప్రతి ఏడాది స్కాలర్షిప్ ప్రభుత్వం అందజేస్తుంది.

విద్యుదీకరణ పనులు పూర్తి

కాశిబుగ్గ నరేంద్ర నగర్ ప్రభుత్వ పాఠశాల ఈ ఏడాదిలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ ద్వారా తాగునీటి వసతి విద్యుదీకరణ పనులు పూర్తి అయ్యాయి. బాలురకు కేటాయించిన మరుగు దొడ్లకు మరమ్మతు పనులు పూర్తి చేశారు. బాలికలకు ప్రత్యేక మరుగుదొడ్ల నిర్మాణ పనులు సాగుతున్నాయి.ఏది ఏమైనా అప్పటికి వరంగల్ జిల్లాలో టాప్ వన్ ప్రభుత్వ పాఠశాల నరేంద్ర నగర్ ప్రభుత్వ పాఠశాలకు దక్కడం పలువురు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

డిజిటల్ విధానంలో విషయ బోధన

మా పాఠశాలలో డిజిటల్ విధానం ద్వారా విద్యాభ్యాసనం జరగడం ద్వారా ప్రతి సబ్జెక్టు మంచిగా అర్థమవుతుంది. నాణ్యమైన విద్యతో పాటు మధ్యాహ్నం భోజనం అందజేస్తున్నారు.



- డి తపన్ దత్త. పదో తరగతి

మానసికల్లాసానికి క్రీడల్లో శిక్షణ

నరేంద్రనగర్ ప్రభుత్వ పాఠశాలలో మంచి చదువు నేర్పడంతో పాటు మానసిక ఉల్లాసానికి ఆటల్లో మంచి శిక్షణ నేర్పిస్తారు. అదేవిధంగా ఎన్ సీసీ లో శిక్షణ ఇప్పించి భవిష్యత్ తరాలకు ఉపయోగపడ డానికి సర్టిఫికెట్లు అందజేస్తున్నారు. ఉదయం సాయంత్రం 10వ తరగతి విద్యార్థుల కోసం ప్రత్యేక తరగతులు నిర్వహించడం ద్వారా ఏ రోజు చెప్పిన పాఠాలు అదే రోజు నేర్చుకోవడం సులభం అవుతుంది.



-పి విష్ణు తేజ పదవ తరగతి

ప్రతి విద్యార్థి పై ప్రత్యేక దృష్టి

వరంగల్ జిల్లాలో కాశిబుగ్గ నరేంద్రనగర్ ప్రభుత్వ పాఠశాల డిజిటల్ తరగతులు నిర్వహించి విద్యార్థుల పైన ప్రత్యేక దష్టి కేంద్రీకరిస్తున్నాము. అందువల్లనే పది ఫలితాల్లో ఎన్.ఎం.ఎం ఎస్ వంటి స్కాలర్షిప్ టెస్టుల్లో విద్యార్థులు ఉత్తమ ర్యాంకులు సాధిస్తున్నారు. జిల్లా లోనే నెంబర్ వన్ పాఠశాల గా నిలిచింది. ప్రతి ఏడాది పదవ తరగతి ఫలితాల్లో ఉత్తమ గ్రేడ్స్ సాధిస్తారు. ఈ ఏడాది ఇద్దరు 10/10 గ్రేడ్లు సాధించారు. 11 మంది విద్యార్థులు ఎన్ఎంఎంఎస్ లో మంచి ర్యాంక్ సాధించి స్కాలర్షిప్ కు ఎన్నికయ్యారు. నాణ్యత మైన విద్యతోపాటు పాటలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నాం. విద్యార్థులకు ఎన్ సీసీ శిక్షణ ఇచ్చి సర్టిఫికెట్లు అందజేస్తున్నాం.



-సధం వెంకటేశ్వరరావు హెడ్మాస్టర్)

ప్రభుత్వ పాఠశాలలకు మహర్ధశ..

మౌలిక వసతుల కల్పనలో ప్రత్యేక దృష్టి
కొనసాగుతున్న నిర్వహణ పనులు
విద్యార్థులను పెంచేందుకు పటిష్ఠ చర్యలు

నవతెలంగాణ-వరంగల్

వరంగల్ జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలలో నెలకొని ఉన్న సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం ప్రత్యేక దష్టి పెట్టడంతో ఈ ఏడాది ప్రభుత్వ పాఠశాలలో ప్రైవేటు పాఠశాలలకు దీటుగా నడుస్తాయని కొంతమంది ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. ప్రతి ప్రభుత్వ పాఠశాలలో విద్యుత్ కనెక్షన్, తాగునీటి సరఫరా, మరుగు దొడ్ల ఏర్పాటు చేయుటకు నిర్వహణ పనులు జరుగుతున్నాయి.గతంలో ప్రభుత్వ బడులలో విద్యుత్ సౌకర్యం లేక, తాగునీటి వసతి లేక, మరుగుదొడ్ల లేక విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్న పరిస్థితులు లేకపోలేదు.ఈ ఏడాది ప్రభుత్వం అమ్మ ఒడి ప్రభుత్వ బడి అనే కార్యక్రమ ద్వారా ప్రభుత్వ పాఠశాలలకు పునర్ వైభవం తీసుకువచ్చేందుకు ప్రభుత్వ పాఠశాలల్లో అభివద్ధి పనులు కొంతమేరకు జరుగుతున్నాయి. ప్రతి ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సంఖ్యను పెంచేందుకు అమ్మ ఆదర్శ కమిటీలు, ప్రధానోపా ధ్యాయులు, ఉపాధ్యాయులు కృషి చేస్తున్నారు. మూతపడిన పాఠశాలలను పునః ప్రారంభించుటకు ప్రయత్నాలు చేస్తున్నారు.ఇప్పటికే చాలా వరకు ప్రభుత్వ పాఠశాలలో దుస్తులు, పాఠ్యపు స్తకాలు, నోట్ బుక్స్, వర్క్ బుక్స్ పాఠశాలల్లో అందుబాటులో ఉన్నట్లు తెలుస్తున్నది.

ప్రభుత్వ ప్రభుత్వ బడుల్లో మౌలిక వసతులు కల్పించేందుకు వరంగల్ జిల్లాలో 13 మండలాల్లో ఉన్న ప్రభుత్వ పాఠశాలలో క్రమంగా చూసినట్లయితే చెన్నారావుపేట మండలంలో 52 పాఠశాలల్లో 42 ప్రభుత్వ పాఠశాలలను విద్యుత్ కనెక్షన్ ఇవ్వాలని ఎంపిక అధికారులు ఎంపిక చేశారు.అరు ప్రభుత్వ పాఠశాలల్లో కంప్యూ టర్ లాబ్స్ ఏర్పాటు చేయుటకు, 48 పాఠశాలలో మరుగుదొడ్లు , ప్రత్యేకంగా బాలికల కోసం 26 మూత్రశాలలు నిర్మాణ పనులు జరుగుతున్నాయి. దుగ్గొండి మండలంలోని 45 ప్రభుత్వ పాఠశాలలో 40 పాఠశాలలో విద్యుత్ కనెక్షన్లను ఏర్పాటు చేయు టకు, ఆరు పాఠశాలల్లో కంప్యూటర్ల ల్యాబ్స్, 42 టాయిలెట్స్, బాలికల కోసం 27 మూత్రశాలలు, గీసుకొండ మండలంలో ప్రభుత్వ పాఠశాలలో 39 ఉండగా అందులో37 ఎలక్ట్రిసిటీ కనెక్షన్ ఇచ్చేందుకు ఎంపిక చేసుకొని పనులు సాగుతున్నాయి. అదేవిధంగా తొమ్మిది పాఠ శాలలో కంప్యూటర్ ల్యాబ్స్, 36పాఠ శాలలో మరుగుదొడ్ల,33 పాఠ శాలలో బాలికలకు ప్రత్యేక మూత్రశాలలు, ఖానాపూర్ లో 34 ప్రభుత్వ పాఠశాలలో 31 పాఠశాలలకు ఎలక్ట్రిసిటీ కనెక్షన్ లు, ఆరు పాఠశాలలకు కంప్యూటర్ ల్యాబ్లు, 34 పాఠశాలలకు మరుగుదొడ్ల, 29 పాఠశాలలకు మూత్రశాలలు, కిల వరంగల్ మండలంలో ప్రభుత్వ పాఠశాలలు 62 పాఠశాలలు ఉండగా 54 పాఠశాలల్లో ఎలక్ట్రిసిటీ కనెక్షన్లు, 11 పాఠశాలలో కంప్యూటర్ ల్యాబ్స్ , 55 పాఠశాలల్లో మరు గుదొడ్ల,37 పాఠశాలలో బాలికల కోసం ప్రత్యేక మూత్రశాలల నిర్మాణ పనులు సాగుతున్నాయి . నల్లబెల్లి మండలంలో 45 పాఠశాలల్లో 41 పాఠశాలల్లో ఎలక్ట్రిసిటీ, నాలుగు పాఠశాలల్లో కంప్యూటర్ ల్యాబ్ లు, 41 పాఠశాలల్లో మరుగు దొడ్లు, 28 పాఠశాలల్లో బాలికలకు మూత్రశాలల ఏర్పాటుకు పనులు జరుగుతున్నాయి. నర్సంపేట్‌లో 59 ప్రభుత్వ పాఠశాలలో 57 పాఠశాలల్లో ఎలక్ట్రిసిటీ కనెక్షన్లు, 9 పాఠశాలల్లో కంప్యూటర్ ల్యాబ్లు, 58 పాఠశాలల్లో మరుగుదొడ్లు, 45 పాఠ శాలల్లో బాలికల కోసం మూత్రశాలలు, నిర్మిస్తున్నారు. నెక్కొండ ప్రభుత్వ పాఠశాలల్లో 75 లలో 70 పాఠశాలల్లో ఎలక్ట్రిసిటీ కనెక్షన్లు, 7 పాఠశా లల్లో కంప్యూటర్ ల్యాబ్, 65 పాఠశాలల్లో మరుగు దొడ్లు, 35 పాఠశాలల్లో బాలికల కోసం మూత్రశాల లు, పర్వతగిరి మండలంలో 51 ప్రభుత్వ పాఠశా లలో 44 పాఠశాలలకు ఎలక్ట్రిసిటీ కనెక్షన్లు,ఏడు పాఠశాలలకు కంప్యూటర్ ల్యాబ్లు, 46 పాఠశాలల్లో మరుగుదొడ్లు, 31 పాఠశాలలో బాలికల కోసం మూత్రశాలలు, రాయపర్తి మండలంలో 63 ప్రభు త్వ పాఠశాలలో 49 ఎలక్ట్రిసిటీ కనెక్షన్లు, ఐదు పాఠశాలల్లో కంప్యూటర్ ల్యాబ్లు, 58 పాఠశాలల్లో మరుగుదొడ్లు, 52 పాఠశాలల్లో బాలికల కోసం మూత్రశాలలు, సంగెం మం డలంలోని 51 ప్రభుత్వ పాఠశాలలో 43 పాఠశాలలో ఎలక్ట్రి సిటీ, ఆరు పాఠశాలల్లో కంప్యూటర్ ల్యాబ్లు, 51 పాఠశాలల్లో మరుగుదొడ్ల, 31 పాఠశాలలో బాలికల కోసం మూత్రశా లలు, వరంగల్ మండలంలో 51 ప్రభుత్వ పల పాఠశాలలో 48 పాఠశాలల్లో ఎలక్ట్రిసిటీ కనె క్షన్లు, 9 ప్రభుత్వ పాఠశాలల్లో కంప్యూటర్ ల్యాబ్‌లు, 47 ప్రభుత్వ పాఠశాలల్లో మరుగు దొడ్ల, 30 పాఠశాలల్లో మూత్రశాలలు, వర్ధన్నపేట మండలం లో 36 ప్రభుత్వ పాఠశాలల్లో 36 పాఠశాలలో ఎల క్ట్రిసిటీ, 5 పాఠశాలల్లో కంప్యూటర్ ల్యాబ్లు, 36 పాఠశాలల్లో మరుగు దొడ్ల, 29 పాఠశాలల్లో బాలి కల కోసం మూత్రశా లలు ఏర్పాటు చేయుటకు నిర్మాణ పనులు జరు గుతున్నాయి. వరంగల్ జిల్లాలో మొత్తం ప్రభుత్వ పాఠశాలలు 663 ఉండ గా అందులో 492 పాఠశా లలకు ఎలక్ట్రిసిటీ కనెక్షన్లు, 90 పాఠశాలలకు కంప్యూటర్ ల్యాబ్లు, 617 పాఠశాలల్లో మరుగు దొడ్ల, 433 ప్రభుత్వ పాఠశాలల్లో బాలికల కోసం మూత్ర శాల ఏర్పాటు కు నిర్మాణ పనులు కొనసా గుతున్నాయి మౌలి క వసతులు ప్రభుత్వ పాఠశ లలో ఏర్పాటు చేయ డంతో గతంలో కంటే ఈ ఏడాది ప్రభుత్వ పాఠ శాలలు, ప్రవేట్ పాఠశాలలకు దీటుగా పురోగమిస్తా యని పలువురు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు

మా బడిని అందంగా తీర్చిదిద్దారు



వరంగల్ జిల్లాలో గీసుగొండ మండలంలోని వంచనగిరి ప్రభుత్వ పాఠశాలలో ఏడవ తరగతి చదువుతున్నాను. తాగునీరు సౌకరం కల్పించారు. ఎలక్ట్రిసిటీ, మరుగు దొడ్లు, వంటి మౌలిక వసతు లను కల్పిస్తున్నారు. మా బడిని అందంగా తీర్చి దిద్దారు. మా పాఠశాల విశాలమైన తరగతి గదులు, క్రీడా మైదానం ఉన్నది. నాణ్యత మైన విద్య అందుతుంది.

-పసుల కౌశిక్‌రాజ్, 7వ తరగతి మోడల్ స్కూల్, వంచనగిరి

ప్రైవేట్ బడికి ధీటుగా మా ప్రభుత్వ బడి

వరంగల్ మండలంలో ఏనుమాముల, ఎన్టీఆర్ నగర్ ప్రభుత్వ పాఠశాలలో నాలుగవ తరగతి చదువుతున్నాను. ఏకరూప దుస్తులు,పాఠ్య పుస్తకాలు, అందజేశారు. మౌలిక వసతులు కల్పించారు.ప్రైవేట్ పాఠశాలకు దీటుగా మా ప్రభుత్వ బడి ఉన్నది. మౌలిక వసతులు మెరు గవుతున్న క్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు బడి ఈడు పిల్లలను స్థానికంగా ఉన్న మా సర్కార్ బడి లోనే చదివించుటకు ఇష్టపడుతున్నారు. అమ్మ ఆదర్శ బడి కమిటీలు విద్యార్థులకు ప్రత్యేక మైనటువంటి సదుపాయాలతో పాటుగా సర్కార్ బడుల విద్యాభివద్ధి పై దృష్టి సారిస్తున్నారు.



-బి అక్షర, నాలుగవ తరగతి

అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు

వరంగల్ జిల్లాలో 663 పాఠశాలలు ఉండగా అందులో 492 పాఠశాలలకు ఎలక్ట్రిసిటీ కనెక్షన్లు, 90 పాఠశాలలకు కంప్యూటర్ ల్యాబ్లు, 617 పాఠ శాలల్లో మరుగుదొడ్లు, 633 ప్రభుత్వ పాఠశాలలో బాలికల కోసం మూత్రశాల ఏర్పాటుకు నిర్మాణ పనులు చివరి దశలోకి కొన్ని ఉన్నాయి.కొన్ని పూర్తి అయ్యాయి. అదేవిధంగా తాగునీటి వసతి ఏర్పా టు చేస్తున్నాం. పాఠశాల తరగతి గదులు పరిస రాలను పరిశుభ్రం చేసే విధులను పారిశుధ్య కార్మికులు నిర్వహిస్తున్నారు.



- వాసంతి, వరంగల్ జిల్లా డిఇఓ

'ఒయాసిస్' విద్యార్థుల విజయకేతనం

పాఠశాల ప్రిన్సిపాల్ పి సతీష్‌రెడ్డి



నవతెలంగాణ-స్టేషన్ ఘనపూర్

డివిజన్ కేంద్రంలోని ఒయాసిస్ పాఠశాలలో పదో తరగతి విద్యార్థులు అత్యుత్తమ ఫలితాలతో వి జయ దుందుభి సాధించడంపై 'నవతెలంగాణ దిన పత్రిక' నిర్వహించిన ప్రత్యేక ఇంటర్వ్యూలో ఒయాసిస్ పాఠశాల ప్రిన్సిపాల్ పి సతీష్‌రెడ్డి మాట్లాడారు. ఏటా తమ పాఠశాల విద్యార్థులు అత్యుత్తమ ఫలితాలు సాధిస్తున్నట్లు ప్రిన్సిపాల్ పి. సతీష్‌రెడ్డి తెలిపారు. తమ పాఠశాల పదో తరగతి విద్యార్థులు వంద శాతం ఫలితాలు సాధిస్తున్నట్లు తెలిపారు. పాఠశాలలో కేజీ నుంచి ఎస్ఎస్‌సీ వరకు విద్యార్థులకు అత్యుత్తమ నాణ్యమైన బోధనను ఆంగ్ల మాధ్యమంలో అందిస్తున్నట్లు పేర్కొన్నారరు. విద్యా ర్థులకు విద్యతో పాటు వినయవిధే యతలు, క్రమశిక్షణ, సామాజిక బాధ్యత, విజ్ఞానం అందిసు_్తన్నట్లు తెలిపారు. ఉత్తమ విద్యతో పాటు విద్యార్థుల మానసిక ఉల్లాసం కోసం క్రీడలు, సాంస్కృతిక, కార్యక్రమాలు సంస్కృతి, సాంప్రదాయాలు తెలంగాణ విశిష్టత, భారతదేశ ఔన్నత్యాన్ని బోధిస్తున్నట్లు తెలిపారు. ప్రతి విద్యార్థిపై ప్రత్యేక శ్రద్ధ చూపించి వారిని సమాజంలో ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దడానికి తాను, తమ పాఠశాల ఉపాధ్యాయులు కృషి చేస్తున్నట్లు తెలిపారు. నర్సరీ, ఎల్‌కేజీ, యూకేజీ విద్యార్థులకు ప్రత్యేక శ్రద్ధతో విద్యను అందిస్తున్నట్లు చెప్పారు. విద్యారంగంలో అపార అనుభవం కలిగిన శిక్షణ పొందిన విద్యావంతులైన ఉపాధ్యాయ బందంతో విద్యార్థులకు పాఠ్యాంశాలు బోధిస్తున్నామన్నారు. తమ పాఠశాలలో విద్యాభ్యాసం చేసిన విద్యార్థులు అన్ని రంగాలలో విజయం సాధించి అగ్రస్థానంలో నిలిచినట్లు పేర్కొన్నారు. ఒయాసిస్ పాఠశాలలో ఎస్ఎస్సిలో పరీక్ష రాసిన విద్యార్థులందరూ విజయం సాధించారని, పాఠశాలలో ప్రత్యేకంగా విద్యార్థులకు విశాలమైన వాతావరణంలో బోధన అందిస్తున్నామని తెలిపారు. విద్యార్థి ఏ స్థాయిలో ఉన్నప్పటికీ వారిని ఉన్నత స్థాయిగా తీర్చిదిద్ది విశిష్ట ఫలితాలతో విజయం సాధించేలా శిక్షణ ఇవ్వడమే తమ పాఠశాల ప్రత్యేకత అన్నారు. నర్సరీ నుంచి పదో తరగతి వరకు ఆంగ్ల మాధ్యమంలో విద్యార్థులకు అన్ని రంగాల్లో విశిష్టమైన బోధన చేస్తున్నట్లు తెలిపారు. విద్యారంగంలో మహోన్నతమైన అనుభవం, అంకితభావం కలిగిన అధ్యాపక బందంతో బోధన చేస్తున్నట్లు చెప్పారు. విద్యార్థులకు విద్యతో పాటు క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాలు చారిత్రక అంశాలు కంప్యూటర్ పరిజ్ఞానం సామాజిక అంశాలు దేశ ప్రపంచ రాజకీయాలు చరిత్రత్మక అంశాలు సునిచితంగా అర్థమయ్యే రీతిలో బోధి స్తున్నామని ప్రిన్సిపాల్ సతీష్‌రెడ్డి తెలిపారు. ప్రతీ విద్యార్థి వారికిష్టమైన రంగంలో రాణిం చేలా వారిని తీర్చిదిద్దడానికి ఉపాధ్యాయులు కషి చేస్తున్నారని అన్నారు. గత దశాబ్దాల కాలంగా విద్యారంగంలో సంచలనాలను సష్టిస్తూ ప్రతీ సంవత్సరం స్టేషన్‌ఘన్‌పూర్ మండలంలో ప్రతీ విద్యా సంవత్సరపు పదో తరగతి ఫలితాలల్లో 'నెంబర్1' స్థానాన్ని సాధిస్తూ, ఈ సంవత్సరం పదవ తరగతి ఫలితాలలో కూడా అత్యుత్తమ ర్యాంకులు 10/10 సాధించి మరొకసారి 'నెంబర్‌వన్' అని నిరూపించుకున్న విద్యాసంస్థ 'ఒయాసిస్ ఉన్నత పాఠశాల' అని విద్యారంగంలో మరిన్ని విజయాలు సాధించేందుకు విద్యార్థులు, తల్లిదండ్రులు తమకు సంపూర్ణ సహయ, సహకారాలు మద్దతు అందించాలని ప్రిన్సిపాల్ సతీష్‌రెడ్డి విజ్ఞప్తి చేశారు.

ఉత్తమ ఫలితాలకు కేరాఫ్ 'సిద్ధార్థ'

రాష్ట్రస్థాయిలో ప్రత్యేక గుర్తింపు
మెడల్స్ సాధించడంలో ముందంజ
పాఠశాల ప్రిన్సిపాల్ జక్కుల రవీందర్



నవతెలంగాణ-పాలకుర్తి

గ్రామీణ ప్రాంత విద్యార్థిని, విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించడంలో సిద్ధార్థ విద్యాలయం ఆదర్శంగా నిలిచింది. గత 25ఏండ్లుగా గ్రామీణ ప్రాంత పేద విద్యార్థిని విద్యార్థులకు నాణ్యమైన విద్య అందిస్తూ అత్యుత్తమ ఫలితాలను సాధిస్తున్నామని పాఠశాల ప్రిన్సిపాల్ జక్కుల రవీందర్ తెలిపారు. అత్యుత్తమ ఫలితాలు సాధించడంతో పాటు మెడల్స్ సాధించడంలో పాఠశాలకు రాష్ట్ర స్థాయిలోనే ప్రత్యేక గుర్తింపు దక్కిందని తెలిపారు. పదో తరగతి ఫలితాల్లో మండల, జిల్లా స్థాయిలలో ర్యాంకులు సాధించిన ఘనత సిద్ధార్థ విద్యాలయానికి దక్కిందన్నారు. గ్రామీణ ప్రాంత విద్యార్థిని, విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందిస్తూ పేద విద్యార్థులకు భరోసానిస్తూ సిద్ధార్థ విద్యాలయం ముందుకు సాగుతుందని తెలిపారు. 1999 నుండి 2007 వరకు ఏడోతరగతి వార్షిక బోర్డు పరీక్షల్లో 100శాతం ఉత్తీర్ణత సాధించడంతో పాటు మండల ర్యాంకులు సాధించామన్నారు. జవహర్ నవోదయలో విద్యార్థిని విద్యార్థులు ప్రతిభను కనబరిచారని తెలిపారు. 2004పదో తరగతి మొదటి బ్యాచ్‌లోనే మండల ప్రథమ ర్యాంకు, ఉమ్మడి జిల్లాలో ఏడవ ర్యాంకు సాధించామని చెప్పారు.

అప్పటి ముఖ్యమంత్రి చేతులమీదుగా ప్రతిభా పురస్కారాలు అందుకున్న ఘనత తమ పాఠశాలకే దక్కిందన్నారు. ప్రముఖ విద్యావేత్త ఐఐటి పితామహుడు డాక్టర్ చుక్కారామయ్య చేతుల మీదుగా గోల్డ్ మెడల్ అందుకున్నామని తెలిపారు. పాఠశాల ప్రారంభం నుండి 2024 నాటికి అత్యుత్తమ ఫలితాలు సాధించడంలో సిద్ధార్థ విద్యాలయానికి సాటి లేదన్నారు. కలెక్టర్లు, ఎస్పీలు, వైస్ ఛాన్సర్‌లు, మంత్రుల చేతులమీదుగా అత్యుత్తమ ఫలితాలు సాధించినందుకు అవార్డులు అందుకోవడం గర్వంగా ఉందన్నారు. తమ పాఠశాలలో అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులచే విద్య బోధన చేస్తున్నట్టు చెప్పారు. పాఠశాలలో 4వ తరగతి నుండి కంప్యూటర్ శిక్షణ అందిస్తున్నామని, ఆరో తరగతి నుంచి ఐఐటి ఫౌండేషన్‌కు విద్యార్థిని విద్యార్థులను చైతన్య పరుస్తున్నామని తెలిపారు.

విద్యార్థుల మేధో సంపత్తే 'సుధా' లక్ష్యం

పదో తరగతి ఫలితాల్లో సుధా టెక్నో స్కూల్ జయకేతనం
నవోదయ, సైనిక్ స్కూల్ ఎంపికలో అత్యుత్తమ ప్రతిభ
నవతెలంగాణ ప్రత్యేక ఇంటర్వ్యూలో ప్రిన్సిపాల్ రాపాక విజయ్



నవతెలంగాణ-పాలకుర్తి

విద్యార్థిని, విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీసి అత్యుత్తమ ఫలితాలు సాధించడమే సుధా టెక్నో హైస్కూల్ లక్ష్యమని పాఠశాల ప్రిన్సిపాల్ రాపాక విజయ్ అన్నారు. 'నవతెలంగాణ' నిర్వహించిన ప్రత్యేక ఇంటర్వ్యూలో ఆయన మాటాడారు. గ్రామీణ ప్రాంత విద్యార్థిని విద్యార్థులకు కార్పొరేట్ తరహాలో నాణ్యమైన విద్య అందించాలనే లక్ష్యంతో 2014 సుధా టెక్నో స్కూల్‌ను ప్రారంభించినట్టు చెప్పారు. విద్యలో పెను మార్పులు రావడంతో గ్రామీణ ప్రాంత విద్యలో విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చి నూతన విద్యా విధానానికి శ్రీకారం చుట్టినట్టు పేర్కొన్నారు. తమ పాఠశాలలో ఇంగ్లీష్ మీడియం విద్యకు పునాది వేసి పాలకుర్తి పరిసర ప్రాంత విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందిస్తున్నామన్నారు. దీంతో విద్యార్థుల తల్లిదండ్రులు సంతృప్తి చెందుతూ తమ పాఠశాలపై ఆధారాభిమానాలు చూపిస్తున్నారని, వారి ప్రోత్సాహంతో విద్యార్థులను మరింత నైపుణ్యులుగా తీర్చిదిద్దేందుకు తాము, తమ పాఠశాల ఉపాధ్యాయులు అకింతభావంతో పని చేస్తున్నారని చెప్పారు.

2017 నుంచి 2023 వరకు ప్రతి విద్యా సంవత్సరం వెలువడే ఫలితాల్లో సుధా హైస్కూల్ విద్యార్థులు అత్యుత్తమ ఫలితాలు సాధిస్తున్నారని ప్రిన్సిపాల్ రాపాక విజయ్ తెలిపారు. తమ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు నవోదయ, సైనిక్ స్కూళ్లకు ఎంపిక కావడం సుధా టెక్నో స్కూల్ ప్రత్యేకత అన్నారు. 2024 పదో తరగతి పరీక్ష ఫలితాల్లో ఇద్దరు విద్యార్థులు 10కి 10జీపీఏ సాధించి విజయ దుందుభి మోగించినట్టు చెప్పారు. చదువుతో పాటు సాంస్కృతిక కార్యక్రమాల్లో, సైన్స్ ఫెయిర్‌లలో విద్యార్థిని, విద్యార్థులు ప్రతిభను కనబరుస్తున్నారని తెలిపారు. అనతి కాలంలోనే అత్యుత్తమ ఫలితాలు సాధించడం సుధా టెక్నో స్కూల్‌కే సాధ్యమైందన్నారు.

విద్యార్థుల 'ప్రగతి' లక్ష్యం



కలెక్టర్‌గా సేవలందిస్తున్న
'ప్రగతి పాఠశాల' పూర్వ విద్యార్థి సంతోష్
కొలువుల జాతరలో 'ప్రగతి' విద్యార్థుల ప్రత్యేక
ప్రభుత్వ ఉద్యోగాల్లో అనేక మంది విద్యార్థులు
ప్రిన్సిపాల్ వీరమనేని వెంకటేశ్వరరావు



నవతెలంగాణ-పాలకుర్తి

విద్యార్థుల ప్రగతే తమ పాఠశాల లక్ష్యమని 'ప్రగతి పాఠశాల ప్రిన్సిపాల్ వీరమనేని వెంకటేశ్వర్‌రావు 'నవతెలంగాణ' ప్రత్యేక ఇంటర్వ్యూలో పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంత విద్యార్థిని విద్యార్థులకు అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులచే నాణ్యమైన విద్య అందించాలనే లక్ష్యంతో 1992-93 సంవత్సరంలో పాలకుర్తిలో పాఠశాలను ప్రారంభించి అనేకమంది విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దిన ఘతన తమ పాఠశాల ప్రత్యేకత అని ఆయన అన్నారు. 1992- 93విద్యా సంవత్సరంలో ఒకటి నుంచి ఏడో తరగతి వరకు తెలుగు మీడియం, 2000సంవత్సరం నుంచి ఇంగ్లీష్ మీడియంకు శ్రీకారం చుట్టామని తెలిపారు. అప్పటి నుంచి ప్రతి ఏడాది పదో తరగతి ఫలితాల్లో విద్యార్థిని విద్యార్థులు ఉత్తమ ప్రతిభను కనబరిచి నాలుగు పర్యాయాలు మండల టాపర్లుగా నిలిచారని తెలిపారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన జిపిఏ విధానంలో ఐదు పర్యాయాలు పదికి పది ఫలితాలు సాధించి 'ప్రగతి' విద్యాలయానికి ప్రత్యేక గుర్తింపును తీసుకువచ్చారని తెలిపారు. జఫర్గడ్ మండలం సూరారం గ్రామ శివారులో గల తండాకు చెందిన బాదావత్ సంతోష్ ప్రగతి విద్యాలయంలో పదో తరగతి వరకు చదివారని, ఉన్నత చదువులు చదివిన సంతోష్ పోటీ పరీక్షల్లో ఐఏఎస్‌గా ఎంపికై నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్‌గా పని చేస్తున్నారని గుర్తు చేశారు. తమ పాఠశాలలో పదో తరగతి వరకు విద్యనభ్యసించిన విద్యార్థిని, విద్యార్థులు నలుగురు ఎస్సైలుగా, పదిమంది డాక్టర్లుగా, పదుల సంఖ్యలో పోలీస్ కానిస్టేబుల్‌గా, ప్రభుత్వ ఉద్యోగులుగా ప్రజలకు సేవలు అందిస్తూ ప్రగతి విద్యాలయానికి ప్రత్యేక గుర్తింపును తీసుకువచ్చారని తెలిపారు.

పాఠశాలలో చదివిన విద్యార్థిని విద్యార్థులు వ్యవసాయ శాఖలో ఉద్యోగాలు చేస్తున్నారని, పదవ తరగతిలో వచ్చిన మార్కుల ఆధారంగా ఇటీవలే కాలంలో నలుగురు విద్యార్థులు పోస్టల్ ఉద్యోగాలు చేస్తున్నారని తెలిపారు. అత్యుత్తమ ఫలితాలు సాధించడంతో పాటు నవోదయ ఎంపికలో విద్యార్థులు ప్రతిభను కనబరుస్తున్నారని అన్నారు. పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో ప్రతి ఏడాది వందశాతం ఉత్తీర్ణతను సాధిస్తున్న ఘనత ప్రగతి విద్యాలయానికి దక్కుతుందని పిన్సిపాల్ ప్రిన్సిపాల్ వీరమనేని వెంకటేశ్వరరావు తెలిపారు.





అంగన్‌వాడీ టీచర్లకు శిక్షణ కార్యక్రమం

నవతెలంగాణ -తాడ్వాయి

నూతన జాతీయ విద్యావిధానంలో భాగంగా అంగన్‌వాడీ కేంద్రాలను ప్రీ ప్రైమరీ స్కూల్‌లుగా తీర్చిదిద్దటానికి అంగన్‌వాడీ టీచర్స్‌కు శిక్షణ ఇవ్వటం జరుగుతున్నది. గురువారం ములుగు జిల్లా తాడ్వాయి ప్రాజెక్ట్‌లో సిడిపిఓ గొర్ల మల్లీశ్వరి ఆధ్వర్యంలో శిక్షణ కార్యక్రమం ప్రారంభించారు. జిల్లా సంక్షేమ అధికారి స్వర్ణలత లెనిన్ హాజరై మాట్లాడారు. తాడ్వాయి ప్రాజెక్ట్ పరిధి తాడ్వాయి, గోవిందరావుపేట మండలాల అంగన్వాడీ టీచర్లను 3 బ్యాచ్‌లుగా చేసి 3 రోజులు శిక్షణ ఇస్తున్నామన్నారు. ప్రీస్కూల్ పిల్లలకు యూనిఫామ్ కూడా అందజేస్తామని తెలిపారు. ఎలాంటి ఖర్చు లేకుండా అమ్మఒడిలాంటి అంగన్వాడీ కేంద్రంలో 3 నుండి 5 సంవత్సరాల పిల్లలను చేర్పించాలన్నారు. అనంతరం ప్రియదర్శిని పూర్వ ప్రాథమిక వాచకం -1, పూర్వ ప్రాథమిక విద్యా కరదీపికలను అందజేశారు. సూపర్ వైజర్ ఆర్ శారద, అంగన్వాడి టీచర్ టీ పద్మారాణి శిక్షణ ఇచ్చారు. మెదడు అభివృద్ధి ప్రక్రియ, పూర్వ బాల్య ఆరంభం, పిల్లల సమగ్ర అభివృద్ధిలో పూర్వ ప్రాథమిక విద్య ప్రాముఖ్యత అభ్యసలు అభ్యసన మూలాలు తరగతి నిర్వహణ పిల్లల అభివృద్ధి పరిశీలన జూన్ జూలై నెలలకు సంబంధించిన సిలబస్ మొదలైన అంశాలపై అంగన్వాడి టీచర్లకు శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో అంగన్వాడి సూపర్వైజర్లు, పోషణ అభియాన్ బ్లాక్ కోఆర్డినేటర్లు, అంగన్వాడి టీచర్లు తదితరులు పాల్గొన్నారు.



మెరుగైన వసతులు చేపట్టాలి

ఏటూరునాగారం ఐటిడిఏ :

గిరిజన ఆశ్రమ పాఠ శాలలు, వసతి గృహాలలో సంబంధిత వార్డెన్లు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు వి ద్యార్థులకు మెరుగైన వసతు లు చేపట్టాలని ఐటీడీఏపీఓ చిత్రమిశ్రా హెచ్చరించారు. గురువారం పీఓతో పాటు పంచాయతీ స్పెషల్ అధికారి దామోదర్ స్వామీ మండల కేంద్రంలోని ఆకుల వారి గణపురం బాలికల ఆశ్రమ ఉ న్నత పాఠశాల మరొక ఏ యూపీఎస్ పాఠశాలను సం దర్శించారు. చిన్న బోయిన పెల్లి బాలల ఆశ్రమ ఉన్నత పాఠశాల, మల్యాల లోని ఏయుపిఎస్ పాఠశాలలను తనిఖీ చేశారు. పాఠశాలల వసతులను మరుగుదొడ్ల పనితీరును పరిశీలించారు. పూర్తి అసౌకర్యంగా ఉండడంతో ఉపాధ్యాయులను, సిబ్బందిని మందలించారు. విద్యార్థులు వాడకపు నీరు ప్రత్యేక కాలువలు ఏర్పాటు చేసుకోవాలన్నారు. విద్యార్థులు భోజనశాలను పరిశీలించి విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలన్నారు. ఎప్పటికప్పుడు విద్యార్థుల ఆరోగ్య పరిస్థితిని వార్డెన్ లు గమనించాలన్నారు. పాఠశాలలు ,వసతి గృహాల్లో ఏమైనా సమస్యలు ఉంటే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకురావాలన్నారు. నిర్లక్ష్యం వహించే వారిపై చర్యలు తీసుకుంటామని పీఓ హెచ్చరించారు.









నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
వరంగల్
శుక్రవారం | జూన్ 21, 2024 | www.navatelangana.com

నీట్ పరీక్షలు రద్దు చేసి మళ్లీ నిర్వహించాలి : డీవైఎఫ్ఐ

నవతెలంగాణ-కాశిబుగ్గ

భారత ప్రజాతంత్ర యువజన సమైక్య (డివైఎఫ్ఐ) వరంగల్ జిల్లా విస్తృతస్థాయి సమావేశం గురువారం నగరంలోని రామ సురేందర్ భవన్లో రాము అధ్యక్షతన నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన డివైఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షుడు కోట రమేష్ మాట్లాడుతూ దేశంలో ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహించే నీట్ పరీక్ష పత్రం లీకేజీ కావడంపై బాధ్యులను కఠినంగా శిక్షించాలన్నారు. నీట్ పరీక్షలు రద్దు చేసి మళ్లీ నిర్వహించాలన్నారు. దేశంలో ఎన్‌టిఏ గతంలోనిర్వహించిన అనేక పరీక్షల పైన అనుమానాలు ఉన్నాయని ఎన్ టి ఏపేపర్ లీకేజీ వల్ల పేద విద్యార్థులకు విద్యను దూరం చేసే వ్యవహారం కనబడుతుందని, ఎన్‌టిఏను ప్రక్షాళన లేదా రద్దు చేయాలని డిమాండ్ చేశారు. బీజేపీ పాలిత ప్రాంతాలలో లీకేజీలు జరుగుతున్న ఈ దేశ ప్రధాని నరేంద్ర మోడీ లీకేజీపై నోరు విప్పడం లేదని, కాదు నీట్ పరీక్షలు నిర్వహణ రాష్ట్ర ప్రభుత్వాలకు అప్పగించాలని తద్వారా విద్యార్థులకు న్యాయం జరుగుతుందని లేని పక్షంలో విద్యార్థులను



యువకులను విద్యార్థుల తల్లిదండ్రులను సమీకరించి రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లా కేంద్రాలలో పెద్ద ఎత్తున ఉద్యమాలను ఉదతం చేస్తామని డిమాండ్ చేశారు. సమావేశంలో జిల్లా కమిటీ సభ్యులు తాత స్వాతి, మమనూరి అనూష, ఎండి రజియా, బొక్క చిరంజీవి, తదితరులు పాల్గొన్నారు.



జిల్లాలోని పెండింగ్ సమస్యలను పరిష్కరించాలి

ప్రభుత్వ పథకాలను అర్హులకు అందజేయాలి

నవతెలంగాణ-నెక్కొండ

జిల్లాలో ఏళ్ల కాలంగా పెండింగ్లో ఉన్న సమస్యలను పరిష్కరించడంతో పాటు ఎస్సీ, ఎస్టీ లబ్ధిదారుల పథకాలను అర్హులందరికీ అందేలా చొరవ తీసుకోవాలని జిల్లా కలెక్టర్ సత్య శారద దేవిని అంబేద్కర్ సంఘం, ఎస్సీ ,ఎస్టీ సంఘాల నాయకులు కోరారు. గురువారం ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయ సంఘం వ్యవస్థాపక జాతీయ అధ్యక్షులు కొమ్ముల బాబు, వరంగల్ జిల్లా అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు , ఎస్సీ ఎస్టీ మానిటరింగ్, విజిలెన్స్ కమిటీ సభ్యులు మాంకాల యాదగిరి మర్యాద పూర్వకంగా కలెక్టర్‌ను కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. అనంతరం జిల్లా పరిధిలో ఉన్న సమస్యలపై వినతిపత్రం ఇచ్చి పరిష్కరించాలని కోరారు. ప్రభుత్వం ద్వారా సంక్షేమ పథకాలను నిరుపేదలకు సక్రమంగా అందేలా కృషి చేయాలన్నారు. కలెక్టర్ సానుకూలంగా స్పందించినట్లు యాదగిరి చెప్పారు.



నీట్ పరీక్ష పేపర్ లీకేజీపై విచారణ జరపాలి

సీపీఐ జిల్లా కార్యదర్శి మేకల రవి

నవతెలంగాణ-కాశిబుగ్గ

నీట్ పరీక్ష పేపర్ లీకేజీపై సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని సిపిఐ వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి మేకల రవి డిమాండ్ చేశారు. గురువారం శివనగర్ అండర్ బ్రిడ్జి వద్ద సిపిఐ ఆధ్వర్యంలో నీట్ పరీక్ష పేపర్ లీకేజీపై సమగ్ర విచారణ జరిపించాలని డిమాండ్ చేస్తూ సిపిఐ ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి మేకల రవి మాట్లాడుతూ దేశవ్యాప్తంగా ప్రభుత్వ మెడికల్ కళాశాలలో ప్రవేశానికి నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ నిర్వహించిన నీటి పరీక్ష ఫలితాలపై అనేక అనుమానాలు వినబడుతున్న తరుణంలో పరీక్ష నిర్వహించిన తీరుపై కేంద్ర ప్రభుత్వం సమగ్ర విచారణ జరిపించాలన్నారు. నీట్ పరీక్షకు దేశవ్యాప్తంగా దాదాపు 24లక్షల మంది విద్యార్థులు హాజరయ్యారని అన్నారు. నీట్ ఫలితాలలో అనేక అవకతవకాలు జరిగాయని విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారని వారి అనుమానాలకు ప్రత్యక్ష సాక్ష్యంగా ఒకటే పరీక్ష కేంద్రంలోని ఆరుగురు విద్యార్థులకు 720 మార్కులకు గాను 720 మార్కులు రావడం వారి అనుమానాలను బలపరుస్తున్నందున కేంద్ర ప్రభుత్వం స్పందించి మెడికల్ విద్యార్థులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రాల స్వయం ప్రతిపత్తిని దెబ్బతీసే విధంగా నీట్ పరీక్షను రద్దు చేయాలని దక్షిణాది రాష్ట్రాల ముఖ్యమంత్రులు కేంద్ర ప్రభుత్వానికి చెప్పిన వారి మాటలను పెడచెవిన పెట్టి నిర్లక్ష్యం చేయడం ద్వారా వేలాదిమంది ప్రతిభగల విద్యార్థులు మెడికల్ విద్యకు దూరమవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో సిపిఐ వరంగల్ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు గన్నారపు రమేష్, ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ల్యాదల శరత్, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు సంఘీ ఏలేందర్, ఎండి యాకూబ్, రాజేందర్, వెంకటాద్రి, ఎంఏ పాషా, తోట సారయ్య, నరసింహా రావు, మరియా, సోమక్క, యాదగిరి, అశోక్, సోమయ్య, బాబు, శేఖర్ పాల్గొన్నారు.

వరంగల్ : నీట్ పరీక్ష లీకేజీకి కేంద్ర ప్రభుత్వమే బాధ్యత వహించాలని సీపీఐ వరంగల్ మండల కార్యదర్శి బుస్సా రవీందర్ డిమాండ్ చేశారు. నీట్ పరీక్ష లీకేజీకి నిరసనగా వరంగల్ పోచమ్మ మైదాన్ సెంటర్ లో గురువారం సీపీఐ ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా బుస్సా రవీందర్ మాట్లాడుతూ నీట్ పరీక్ష లీకేజీ కారణంగా లక్షలమంది విద్యార్థులు ఆందోళనకు గురవుతున్నారని అన్నారు. నీట్ పరీక్ష లీకేజీకి కారణమైన వారిపై కఠిన చర్యలు తీసుకో వాలని, నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నాయకులు సంద్ర కుమార్, ఎండి కాశీంపాల్గొన్నార, పరికరాల రమేష్, ఐలయ్య, కొయ్యడ మనోహర్, బుల్లె సామిల్, ఎండి సాదిక్, శ్రీలక్ష్మి అనూష, వసంత, భాగ్యశ్రీ, సరస్వతి పాల్గొన్నారు.



వాటర్ లీకేజీకి మరమ్మతులు

డయల్ యువర్ ఎమ్మెల్యే ప్రోగ్రాంకు అనూహ్య స్పందన

నవతెలంగాణ-పర్వతగిరి

మండలంలోని ఏనుగల్లులో నల్లాల బావి నుండి గ్రామానికి సప్లయ్ చేసే వాటర్ పైపులు లీకేజీ మరియు పెద్ద వాటర్ ట్యాంక్ లీకేజీ కావడంతో స్థానిక కాంగ్రెస్ నాయకురాలు తొర్రి పద్మ వెంటనే డయల్ యువర్ ఎమ్మెల్యే ప్రోగ్రాం నెంబర్‌కు ఫోన్ చేసి విషయం తెలుపగా స్పందించిన ఎమ్మెల్యే వెంటనే సమస్య పరిష్కారానికిగాను సంబంధిత అధికారులను పంపించి లీకేజీ మరమ్మతులు చేయించారు. అనంతరం కొత్త పైపు లైన్ కోసం ఎస్టిమేషన్ వేసి తదుపరి చర్యలు తీసుకోనున్నట్లు అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్‌డబ్ల్యూ ఎస్ఏఈ ఫనిధర్, డిఈ పోశాల వేణు, పంచాయతీ కార్యదర్శి యాకూబ్, బూత్ కన్వీనర్ మాసాని భాస్కర్, భూపెల్లి వీరస్వామి,మరియు గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

శ్రీనివాస్ నాయక్‌కు పరామర్శ

నవతెలంగాణ-పర్వతగిరి

కాంగ్రెస్ మండల అధ్యక్షులు జాటోతు శ్రీనివాస్ నాయక్ తండ్రి అమ నాయక్ ఇటీవల అనారోగ్యంతో మరణించగా గురువారం కాంగ్రెస్ నాయకులు చీదురు మల్లేశం, నాగుల కుమారస్వామి, చిన్నపెల్లి దేవేందర్, చీదురు ఏకాంతం, చీదురు కష్ణమూర్తి తదితరులు పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతి తెలిపారు.

రూ.650.12 కోట్ల అంచనాలతో..

బల్దియా బడ్జెట్ ఆమోదం



నవతెలంగాణ-వరంగల్

వరంగల్ మహా నగర పాలక సంస్థకు సంబంధించిన 2024-2025 సంవత్సరానికిగాను ముసాయిదా బడ్జెట్ అంచనాలను మేయర్ గుండు సుధారాణి అధ్యక్షతన గురువారం పాలకవర్గం ఆమోదించింది. ఈ సమావేశంలో 1/3 కోరం హాజరైన తదుపరి బడ్జెట్ సమావేశం ప్రారంభించగా బల్దియా అకౌంట్స్ అధికారి సరిత బడ్జెట్ అంచనాలను వెల్లడించారు. రూ.650.12కోట్ల అంచనాలతో రూపొందించిన బడ్జెట్‌కు మెజారిటీ సభ్యులు చేతులెత్తి అంగీకారం తెలపడంతో పాలక వర్గం బడ్జెట్‌ను ఆమోదించింది. ఇందులో రూ.237.2కోట్లు సాధారణ పన్నుల ద్వారా, రూ.410.10కోట్లు వివిధ గ్రాంట్ల ద్వారా సమకూరుతుందని అంచనా వేశారు. ఈ సందర్భంగా మేయర్ సుధారాణి మాట్లాడుతూ ముఖ్యమంత్రి, మున్సిపల్, పట్టణ అభివద్ధి శాఖ మంత్రి రేవంత్‌రెడ్డి దిశా నిర్దేశంలో మంత్రి కొండా సురేఖ, ఎమ్మెల్యేలు, కార్పొరేటర్ల సహకారంతో గ్రేటర్ వరంగల్ నగరాన్ని అభివద్ధి పరిచేందుకు నిరంతరం శ్రమిస్తున్నామని, అందరి సహకారంతో రానున్న రోజుల్లో వరంగల్ నగరాన్ని రాష్ట్రంలోనే ఉత్తమ నగరంగా అభివద్ధి చేస్తామన్నారు. వరంగల్ నగర అభివద్ధికి బడ్జెట్ దిక్సూచి అని, ప్రజలపై భారం లేకుండా పాలకవర్గ బడ్జెట్‌ను ప్రవేశపెట్టామన్నారు. వరంగల్ మహానగర పాలకవర్గం కొలువుదీరిన తర్వాత మూడోసారి బడ్జెట్ ప్రవేశపెడుతున్నామని, నగర ప్రజలకు ఎలాంటి పన్నుల భారం లేకుండా ఈ ఏడాది 2024-25 ఆర్థిక సంవత్సరం అంచనాలు-వ్యయాలు సిద్ధం చేశారు. బల్దియా బడ్జెట్‌లో వాస్తవాలకు దగ్గరగా ఉండేందుకు కొన్ని సవరణలు చేశారు. ఈ బడ్జెట్ డివిజన్ల అభివద్ధికి ఎంతో దోహదం చేస్తుందని అన్నారు. ముఖ్య మంత్రి, మున్సిపల్, పట్టణ అభివద్ధి శాఖ మంత్రి ఏ. రేవంత్‌రెడ్డి సారథ్యంలో వరంగల్ నగర అభివద్ధికి దీర్ఘకాలికమైన ప్రణాళికలు రచించడం జరుగుతోందని అన్నారు. బల్దియా స్వంత ఆదాయం ద్వారా వచ్చే రూ. 237.2 కోట్లలో రూ.80కోట్ల సిబ్బంది జీత భత్యాలు, రూ. 25.80 పారిశుధ్య నిర్వహణకు, రూ. 18.45 కోట్లు విద్యుత్ చెల్లింపులకు, రూ. 23.70 కోట్లు గ్రీన్ బడ్జెట్ కు, రూ. 25.75 కోట్లు ఇంజనీరింగ్ విభాగానికి, రూ. 18.50 కోట్లు సాధారణ నిర్వహణకు, 1.20 కోట్లు టౌన్ ప్లానింగ్ కోసం, కోటి 50 లక్షల రూపాయలు డిజాస్టర్ రెస్పాన్స్ కొరకు కేటాయించడం జరిగిందని అన్నారు.విలీన గ్రామాలలో బలహీనవర్గాలు నివసించే ప్రాంతాలలోని మురికివాడల అభివ ద్ధికి, మౌలిక సదుపాయాల కల్పనకు రూ. 14.4 కోట్లు , అలాగే ప్రజా సౌకర్యాల కల్పన, పార్కు ల అభివద్ధి, జంతువధ శాలలు, వీధి వ్యాపారులు వెండింగ్ జోన్లు, ఓపెన్ జిమ్‌ల ఏర్పాటుకు రూ.5.20 కోట్లు, వార్డుల వారిగా అత్యవసర అభివద్ధి పనులు చేపట్టేందుకుగాను రూ.22.88 కోట్లు కేటాయించినట్టు తెలిపారు. వరంగల్ నగరం ముంపుకు నివారణ చర్యల్లో భాగంగా కాలువలు నిర్మాణం చేపట్టుటకు సీఎం రేవంత్‌రెడ్డి టీయూఎఫ్ఐడిసి కింద నగరానికి రూ.250 కోట్ల ను మంజూరు చేయడం పట్ల వరంగల్ నగర ప్రజల పక్షాన మన పాలకవర్గం తరఫున సీఎం రేవంత్‌రెడ్డికు ప్రత్యేక ధన్యవాదాలు, కతజ్ఞతలు తెలిపారు. ఇందుకు సహకరించిన జిల్లాకు చెందిన రాష్ట్ర అటవీశాఖ పర్యావరణ దేవాదాయ శాఖ మంత్రి వరంగల్ తూర్పు ఎమ్మెల్యేకొండ సురేఖ, వరంగల్ ఎంపీ డాక్టర్ కావ్య, వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి, వర్ధన్నపేట ఎమ్మెల్యే కే.ఆర్. నాగరాజు, పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్‌రెడ్డి, స్టేషన్ ఘన్పూర్ ఎమ్మెల్యే సభ్యులు కడియం శ్రీహరిలకు ఈ కౌన్సిల్ సమావేశం ద్వారా ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. వరంగల్ మహా నగర పాలక సమగ్ర అభివద్ధికి 2024-25 బడ్జెట్ ఎంతో దోహదం చేస్తుంది. ఈ సందర్భంగా ప్రవేశ పెట్టిన బడ్జెట్ అన్ని వర్గాల ప్రజలకు ఆమోదయోగ్యంగా ఉందని, బడ్జెట్ కేటాయింపులపై ఎమ్మెల్యేలు, పలువురు కార్పొరేటర్లు హర్షం వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో ఎమ్మెల్సీలు బస్వరాజు సారయ్య, పోచంపల్లి శ్రీనివాస్‌రెడ్డి, పరకాల, వర్ధన్నపేట, వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యేలు రేవూరి ప్రకాశ్‌రెడ్డి, నాయిని రాజేందర్‌రెడ్డి, కెఆర్ నాగరాజు, హన్మకొండ కలెక్టర్ పి ప్రావీణ్య, జిడబ్ల్యు ఎంసీ కమిషనర్ అశ్విని తానాజీ వాఖేడే, హన్మకొండ అదనపు కలెక్టర్ రాధిక గుప్తా, డిప్యూటీ మేయర్ రిజ్వానా షమీంమసూద్ తదితరులు పాల్గొన్నారు.



బల్దియాలో బీఆర్ఎస్ కార్పొరేటర్ల నిరసన

వరంగల్ మహా నగర పాలక సంస్థకు సంబం ధించిన 2024-2025 సంవత్సరానికి గాను ముసాయిదా బడ్జెట్ అంచనాలను మేయర్ గుండు సుధారాణి అధ్యక్షతన గురువారం పాలక వర్గం ఆమోదించింది.1/3 కోరం ఉన్న తర్వాత బడ్జెట్ ప్రారంభించడం జరిగింది. బల్దియా అకౌంట్స్ అధికారి బడ్జెట్ అంచనాలను వెల్లడించగా మెజారిటీ సభ్యులు అంగీకారం తెలపడంతో పాలకవర్గం బడ్జెట్ ను ఆమోదించింది. రూ.650 కోట్ల 12 లక్షల అంచనాలతో బడ్జెట్ రూపొందించారు.

బీఆర్ ఎస్,బీజేపీ కార్పొరేటర్ల నిరసన

బల్దియా సమావేశ మందిరంలో బల్దియా ముసాయిదాబడ్జెట్ అంచనాలను స్వాపక్షాలు ఆమోదిం చినప్పటికీ విపక్షాలైన బీఆర్ఎస్,బీజేపీ కార్పో రేటర్లు మాత్రం బడ్జెట్ ను ప్రతిపాదిస్తున్న క్రమంలో రాష్ట్ర చిహ్నంలో కాకతీయ కళాతోరణమును తీసివేయకుండా ఏకగ్రీవంగా తీర్మానం చేస్తేనే బడ్జెట్‌ను ఆమోదిస్తామని ప్లే కార్డులతో భారీగా నినాదాలు చేసి బల్దియా కౌన్సిల్ సమావేశ మంది రం నుండి బై కార్ట్ చేసి బల్దియా ఆవరణం లో నిరసన వ్యక్తం చేశారు. టిఆర్ఎస్ కార్పొరేటర్లు చేస్తున్న నిరసనను విరమించుటకు పోలీసులు తీవ్ర ప్రయ త్నం చేసినప్పటికీ బీఆర్ఎస్ కార్పొరేటర్లకు పోలీస్‌లకు మధ్య కొంత వాగ్వాదం చోటు చేసుకుంది. గంట పాటు నినాదాలు చేస్తూ నిరసన వ్యక్తం చేసి బీఆర్ఎస్ కార్పొరేటర్లు నిరసనను విరమించారు.



అధిక రాబడి పొందే పంటలను ప్రోత్సహించాలి

జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదాదేవి

నవతెలంగాణ-వరంగల్

రైతులు అధిక రాబడి పొందే పంటలను ప్రోత్సహించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదాదేవి పేర్కొన్నారు.గురువారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో వ్యవసాయ, ఉద్యానవనాల శాఖల అధికారులతో జిల్లాలో వివిధ ప్రభుత్వ పథకాల అమలు, కార్యాచరణ, పురోగతిపై అధికారులతో కులంకషంగా సమీక్షించారు.వ్యవసాయ శాఖకు సంబంధించి రైతుబంధు పంట భీమా, పంట నమోదు, విత్తనం, ఎరువులు, పురుగు మందుల అందుబాటు, వాటి తనిఖీలు, నమూనా సేకరణ, పంట దిగుబడి, లక్ష్యం, సాధింపు, వర్షాకాలం నేప థ్యంలో ప్రత్యామ్నాయ పంటలు తదితర అంశాల పై వ్యవసాయ అధికారులతో కలెక్టర్ సమీక్షించి సమర్థ నిర్వహణకు తగు సూచనలు చేశారు.ఈ సందర్భంగా ఉద్యానవన శాఖ జిల్లాలో ఉద్యాన వన శాఖ ఆధ్వర్యంలో అమలు చేయబడుతున్న ఆయిల్ పామ్ లక్ష్యం, సాధించిన పురోగతి, క్షేత్రస్థాయిలో రైతులు ఎదుర్కొంటున్న సమస్యలపై, అంతర్ పంటలు, యాజమాన్య పద్ధతులకు సంబంధించిన సబ్సిడీ, ఈ సంవత్సరం అమలు చేయు కార్యాచరణ ప్రణాళిక పై కలెక్టర్ సమీ క్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వ్యవసాయాన్ని లాభసాటిగా చేస్తూ రైతుల జీవన ప్రమాణాలను



మెరుగుపరచాలన్నదే లక్ష్యంగా రైతుల్లో అవగాహన కల్పించాలన్నారు. ఎక్కువ గిరాకీ ఉన్న సేవలను రైతులకు అందించి, ప్రకతికి నష్టం వాటిల్లకుండా వ్యవసాయాన్ని జీవనోపాధి నుంచి వ్యాపారాత్మకంగా చేసుకునేందుకు చేయూతనిచ్చి తద్వారా గ్రామీణ ఆర్థిక వ్యవస్థను పటిష్టం చేసేందుకు చర్యలు తీసుకొని అన్నారు. ఉత్పత్తి ఖర్చు తగ్గించి రైతుల వ్యవసాయ రాబడిని పెంచేలా రైతులలో చైతన్యం కల్పించాలన్నారు. ఈ సమీక్షలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ఉషాదయాల్, జిల్లా ఉద్యానవన శాఖ అధికారి శ్రీనివాసరావు, ఏడిఏలు సురేష్ , నగేష్, ఉద్యానవన తది తరులు పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరూ వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలి

నవతెలంగాణ-చెన్నారావుపేట

వ్యక్తి గత పరిశుభ్రత పాటించడం వలన అనారోగ్యాల బారిన పడకుండా కాపాడుకోవచ్చు అని ఎఎఎంఎస్ యు హెచ్ ఎం ప్రాజెక్టు అధికారి డాక్టర్ విజయ్ కుమార్ అన్నారు. గురువారం జాతీయ నులి పురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా మండల కేంద్రంలోని తెలంగాణ సోషల్ వెల్ఫేర్ పాఠశాలలో పిల్లలకు అల్బెండజోల్ గోళీలను పిల్లలకు వేయించిన సందర్భంగా మాట్లాడుతూ నులి పురుగుల వలన పిల్లలకు రక్తలేమి, ఆకలి లేకపోవటం, బరువు తగ్గడంతో పాటు ఎదుగుదల లోపిస్తుందని అన్నారు. పిల్లలకు ఈ గోళీలు మింగించడం వలన ఇలాంటి సమస్యలను అధిగమించవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ గోవింద్, వైద్యాధికారి సరోజ, వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు, పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు, అంగన్వాడి పాఠశాలల్లోని పిల్లలు అందరికి నట్టల నివారణ మాత్రలు తప్పనిసరిగా ఇప్పించాలని వైద్యాధికారి సరోజ అన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆశా కార్యకర్తలకు, వైద్య సిబ్బందికి జాతీయ నట్టల నివారణ దినోత్సవం సందర్భంగా శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యాధికారి సరోజ మాట్లాడుతూ 1నుండి 19ఏండ్ల పిల్లలకు నట్టలు ఉండటం వలన ఆకలి మందగించడం, బరువు తగ్గటం, రక్తలేమితో బాధ పడుతారని అన్నారు.



రాయపర్తి : కడుపులో నులి పురుగులతో పిల్లలు అనేక అనారోగ్య సమస్యలతో బాధపడుతుంటారు శారీరక, మానసిక ఎదుగులపై నులి పురుగులు తీవ్ర ప్రభావాన్ని చూపుతాయని సంపూర్ణ ఆరోగ్యానికి ఆల్బెండజోల్ మాత్ర సరిపోతుంది అని ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులు మచ్చ సురేష్ అభివర్ణించారు. గురువారం జాతీయ నులి నిర్మూలన దినోత్సవాన్ని పురస్కరించుకొని మండల వ్యాప్తంగా పాఠశాలల్లో, అంగన్వాడీ కేంద్రంలో విద్యార్థులకు ఆల్బెండజోల్ పంపిణీ చేశారు. కార్యక్రమంలో ప్రధానో పాధ్యాయులు గారె కష్ణమూర్తి, ఉపాధ్యాయులు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

ఎమ్మెల్యేకు కాంగ్రెస్ నాయకుల ఘనస్వాగతం

నవతెలంగాణ-చెన్నారావుపేట

పది రోజులుగా అమెరికాలో ఆటసభ ఉత్సవాలకు ముఖ్య అతిథులుగా పాల్గొని కెనడాలోని పండించే పలు రకాల పంటలను పరిశీలించి వివిధ కార్యక్రమాలకు హాజరై తెలంగాణ డెవలప్మెంట్ పోరం మీటింగులలో నర్సంపేట నియోజకవర్గ శాసనసభ్యుడు దొంతి మాధవరెడ్డి పాల్గొని నియోజకవర్గ ప్రజల పక్షాన మాట్లాడి గురువారం విదేశీ పర్యటనను విజయవంతంగా పూర్తి చేసుకొని స్వదేశానికి చేరుకున్న సందర్భంగా శంషాబాద్‌లోని రాజీవ్‌గాంధీ ఇంటర్నేషనల్ ఎయిర్ పోర్టులో ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డికి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం మండల అధ్యక్షులు భూక్య గోపాల్‌నాయక్ ఆధ్వర్యంలో పుష్పగుచ్ఛం అందించి శాలువతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి మొగిలి వెంకట్ రెడ్డి,బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మంద యాకయ్యగౌడ్, కిసాన్‌సెల్ జిల్లా ఉపాధ్యక్షులు మధు సూధన్‌రెడ్డి, మాజీ ఎంపీపీ కేతిడి వీరారెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి మంచాల సదయ్య,వర్కింగ్ ప్రెసిడెంట్లు సిద్దేన రమేష్, తప్పెట రమేష్, కిసాన్ సెల్ మండల అధ్యక్షులు సంపత్‌రెడ్డి, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు బండి హరీష్, నాయకులు బొంత శ్రీను, కుండే కుమారస్వామి, జోరు వీరయ్య, తోట రాము, జితేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



నులిపురుగుల నివారణ మందుల పంపిణీ

నవతెలంగాణ-పర్వతగిరి

ప్రతీ ఒక్కరూ వ్యక్తిగత పరిశుభ్రతను పాటించాలని మండల వైద్యాధికారి ప్రశాంతి తెలిపారు. మండల కేంద్రంలోని జెడ్పీ హెచ్ ఎస్ పాఠశాలలో గురువారం జాతీయ నులి పురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు అల్బెండజోల్ మాత్రలను వేయించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చేతులను సబ్బుతో ప్రతిసారి శుభ్రంగా కడుక్కోవడం వల్ల కడుపులో నట్టలు రాకుండా నివారించుకోవచ్చని చెప్పారు.అలాగే వ్యక్తిగతపరిశుభ్రతను పాటించాలి అని విద్యార్థులు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు పాక రమేష్ బాబు, పంచాయతీ కార్యదర్శి రఘు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.



అమ్మ ఆదర్శ పాఠశాల పనులు పూర్తి చేయాలి

నవతెలంగాణ-చెన్నారావుపేట

పాఠశాల నిర్మాణ పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ అమ్మ ఆదర్శ పాఠశాల పనులను సకాలంలో పూర్తి చేయాలని మండల స్పెషల్ ఆఫీసర్ డాక్టర్ ఎం బాలకష్ణ అధికారులకు ఆదేశించారు. గురువారం మండలంలో ఎంపీడీవో ఆఫీస్ కార్యాలయంలో అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో అమ్మ ఆదర్శ పాఠశాలలు కమిటీల ద్వారా చేపట్టిన పనులను నాణ్యత ప్రమాణాలు పాటించి పాఠశాలలో విద్యుత్, తాగునీరు, మరుగుదొడ్లు, నీటి సరఫరా, స్లాబ్ ప్రహరీ గోడల నిర్మాణం, మరమ్మతులు చేపట్టాలని అన్నారు. మహిళా సంఘాలు విద్యాశాఖ అధికారులు పనులను నిరంతరం పర్యవేక్షించాలని ఆదేశించారు. అనంతరం గురుకుల పాఠశాలలో ఏర్పాటు చేసిన ఏక రూప దుస్తుల పంపిణీ విద్యార్థులందరికీ అందేలా చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో బి గోవిందరావు, మండల నోడల్ ఆఫీసర్ బి. సరళ, ఈవోపిఆర్‌డి సూపరిండెంట్ దయాకర్, ప్రధానోపాధ్యాయురాలు పాపమ్మ, ఏ ఈ నరేష్, ఐసిడిఎఫ్ అధికారులు రాధా, మంజుల, సిఆర్‌సి సంపత్, మెసెంజర్ యాదగిరి పాల్గొన్నారు.

యోగాతోనే సంపూర్ణ ఆరోగ్యం

నవతెలంగాణ-పర్వతగిరి



సేవే పరమావధిక భావించి గత 25 సంవత్సరాలుగా ప్రజలందరూ ఆరోగ్య వంతులుగా ఉండాలనే సదుద్దేశంతో యోగా శిక్షణా తరగ తులను నిర్వహిస్తున్న వరంగల్ జిల్లా వర్ధన్నపేట నియోజకవర్గం ఇల్లంద గ్రామానికి చెందిన ప్రముఖ యోగా గురువు పోశాల శ్రీనివాస్ 'నవతెలంగాణ' నిర్వహించిన ఇంటర్వ్యూలో మాట్లాడారు. తిరు పతిలోని సాంస్క్రిట్ విద్యా పీట్‌లో యోగా డిప్లమా పూర్తి చేసి సుమారు 160 గ్రామాలలో ఇప్పటి వరకు 2 లక్షల 50 వేల మందికి యోగాపై అవగాహన కల్పిస్తూ యోగ శిక్షణా తరగతులను నిర్వహించినట్టు తెలిపారు. పరకాల, రేగొండ, చిట్యాల, భూపాల్ పల్లి, ములుగు గణపురం, కమలాపూర్, హుజురాబాద్ ,జమ్మికుంట, గోదావరిఖని, హైదరాబాద్, జనగాం, వరంగల్ మహానగరం లాంటి నగరాలతో పాటు 160 గ్రామాలలో యోగా శిక్షణ తరగతులను నిర్వహించినట్టు పేర్కొన్నారు. ఈ క్రమంలో ప్రభుత్వ, ప్రైవేటు కళాశాలల, పాఠశాలల విద్యార్థిని విద్యార్థులకు, ఎన్ఎస్ఎస్, ఎన్సిసి క్యాండెట్లకు యోగ నేర్పిస్తూ, తన దగ్గర యోగా నేర్చుకున్న విద్యార్థులు జాతీయ, అంతర్జాతీయ యోగా పోటీలలో పాల్గొని చక్కటి ప్రదర్శన ఇవ్వటంతో పాటు అనేక బహుమతులను సాధించారు. యోగా గురువు శ్రీనివాస్ ప్రభుత్వ రంగ సంస్థలలో కూడా యోగా శిక్షణ తరగతులను నిర్వహించారు. యోగా గురువు శ్రీనివాస్ చేసిన సేవలను గుర్తించి ఆగస్టు 15 స్వాతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా అనేక అవార్డులను అందజేశారు. స్వచ్ఛంద సంస్థలైన లయన్స్ క్లబ్, రోటరీ క్లబ్ వారు కూడా అనేక అవార్డులను అందజేశారు. 2016లో ప్రముఖ చారిత్రాత్మకమైన వెయ్యి స్తంభాల దేవాలయంలో వెయ్యి మంది విద్యార్థులతో అంతర్జాతీయ వేడుకలను నిర్వహించినందుకు గాను తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్, తెలంగాణ బుక్ ఆఫ్ రికార్డులను అందుకున్నట్టు తెలిపారు. వరంగల్ మహానగరంలో శ్రీ భద్రకాళి అమ్మవారి దేవాలయంలో, పద్మాక్షి అమ్మవారి దేవాలయంలో, చారిత్రాత్మకమైన వేయి స్తంభాల దేవాలయంలో, ఖిలా వరంగల్ కోటలో, ప్రపంచ ప్రసిద్ధిగాంచిన రామప్ప దేవాలయంలో, పాండవుల గుట్టలో, కోటగుళ్ల ప్రాంతంలో, లక్నవరంలో, కొత్తకొండలో ఇలా అనేక ఆధ్యాత్మిక కేంద్రాల్లో కూడా యోగ చేపిస్తూ యోగ పై అవగాహనను కల్పించడం కూడా జరుగుతుంది. ప్రముఖ యోగ గురువు రాందేవ్ బాబాను 2011 మార్చి 14వ తేదీన కరీంనగర్లోని హుజురాబాద్ ప్రాంతానికి పిలిపించి వారితో పదివేల మంది విద్యార్థులకు యోగా నేర్పించినట్టు ఆయన తెలిపారు. చారు. ప్రస్తుతం హనుమకొండలోని ఏషియన్ మాల్ లో ఉదయం 6 గంటల నుండి 7 గంటల వరకు యోగా శిక్షణ తరగతులను నిర్వహిస్తున్నట్లు తెలియజేశారు. ఏమైనా సందేహాలు ఉంటే 9394766001 లో సంప్రదించాలని కోరారు.

శారీరక ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో యోగ ముఖ్యపాత్ర

- కూరపాటి హాస్పిటల్ చైర్మన్ డాక్టర్ కూరపాటి రమేష్

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

ఇంటర్నేషనల్ యోగ డే సందర్భంగా వివిధ వైద్యరంగాల నిపుణులు కలిసి యోగాకు సంబంధించిన లాభాలను ప్రజలకు తెలియజేయాలనే లక్ష్యంతో ప్రజల ముందుకు వస్తున్నట్లు కూరపాటి హాస్పిటల్ చైర్మన్ డాక్టర్ కూరపాటి రమేష్ పేర్కొన్నారు. గురువారం ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ వైద్య నిపుణులుగా శారీరక మానసిక భావోద్వేగ ఆరోగ్యాన్ని పెంపొందించడంలో యోగాను ఉపయోగించుకోవడం చాలా విలువైనదిగా వివరించారు. శారీరక ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో యోగ ముఖ్యపాత్ర పోషిస్తుందిఅన్నారు. శస్త్ర చికిత్సల నుండి కోలుకునే రోగులకోసం సున్నితమైన యోగ పద్ధతులను అనుసరించడం ద్వారా రక్తప్రసరణ మెరుగుపడి ఒత్తిడితగ్గుతుందని ప్రతి



ఒక్కరూ సాంప్రదాయ వైద్య చికిత్సాల తో పాటు యోగాను కూడా ఆచరించాలని ఆయన కోరారు. కార్డియాలిస్ట్ డాక్టర్ భగీరథ మాట్లాడుతూ కార్డియో వాస్కులర్ ఆరోగ్య జీవనశైలి ఎంపిక ద్వారా ప్రభావితమవుతుంది. యోగ ఒత్తిడిని తగ్గిస్తుంది రక్త పోటును తగ్గిస్తుంది గుండెదడ పట్టుత్వాన్ని మెరుగుపరుస్తుంది ఈ లాభాలు మొత్తం కలిపి గుండె ఆరోగ్యానికి తోడ్పడుతాయి. యోగాను క్రమం తప్పకుండా ఆచరించడం ద్వారా గుండె వ్యాధులు నివారించడానికి సహాయపడుతుందని ఇది ప్రతి ఒక్కరికి గుండెకు మిత్రమైన పద్ధతి అన్నారు. ఎండో క్రినాలజిస్ట్ డాక్టర్ శ్రావణ్ , గైనకాలజిస్ట్ డాక్టర్ కూరపాటి రాధికలు మాట్లాడుతూ మన సమాజం యోగాను కేవలం శారీరక వ్యాయామం మాత్రమే కాకుండా సమగ్ర ఆరోగ్యాన్ని పెంపొందించడంలో ఒక పద్ధతిగా స్వీకరించవలసిన సమయం వచ్చింది.

ఈ యోగా దినోత్సవం లో మన ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో యోగాను మనం రోజువారి జీవితంలో అనుసరించడానికి కట్టుబడదాం అన్నారు.

కలెక్టర్‌ను కలిసిన ట్రెంగ అధ్యక్షుడు రవి



నవతెలంగాణ-సుబేదారి

వరంగల్ జిల్లా కలెక్టర్ సత్య శారదాదేవిని తెలంగాణ రెవెన్యూ ఎంప్లాయిస్ నాన్‌గెజిటెడ్ అసోసియేషన్ (ట్రెంగ) సంఘం రాష్ట్ర అధ్యక్షులు కొండమల్ల రవి ఆధ్వర్యంలో గురువారం మర్యాద పూర్వకంగా కలిసి పూల బొకె అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రచార కార్యదర్శి పెండ్లిరంజిత్, బంటు చిన్నమల్లయ్య, మహ్మద్‌అమ్జాద్‌ఖాన్, హనుమకొండ జిల్లాఅధ్యక్షులు భూక్య నరసింహ, ప్రధాన కార్యదర్శి పొట్లపల్లి రవీందర్‌రావు, కలెక్టరేట్ సిబ్బంది, మేకల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

కేంద్ర ప్రభుత్వం దిష్టిబొమ్మ దగ్ధం

నవతెలంగాణ-ఎల్కతుర్తి



నీట్ పేపర్ లీకేజీపై జ్యూడిషియల్ విచారణ జరిపించాలని డిమాండ్ చేస్తూ సీపీఐ మండల కమిటీ ఆధ్వర్యంలో కరీంనగర్-వరంగల్ జాతీయ రహదారిపై బస్టాండ్ కూడలి వద్ద గురువారం కేంద్ర ప్రభుత్వం దిష్టిబొమ్మ దగ్ధం చేశారు. ఈ సందర్భంగా సీపీఐ మండల కార్యదర్శి ఊట్కూరి రాములు మాట్లాడుతూ నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ రద్దు చేయాలని డిమాండ్ చేశారు. వైద్యవిద్య ప్రవేశ పరీక్షలను రాష్ట్రాలకు అప్పగించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు లక్ష్మణ్, మండల కార్యవర్గ సభ్యులు తండ ముండయ్య, గడ్డం రాజనర్సు, మర్రి విజయ్, ఇంజాల పోశయ్య, పిన్‌రెడ్డి మోహన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రజాపాలన దరఖాస్తుల సవరణకు కౌంటర్లు

నవతెలంగాణ-శాయంపేట



కాంగ్రెస్ ప్రభుత్వం నిరుపేదలకు అందించనున్న గ్యారెంటీ పథకాలపై ప్రజాపాలనలో గ్రామస్తులు చేసుకున్న దరఖాస్తుల సవరణకు కౌంటర్లు ఏర్పాట్లు చేసినట్లు ఎంపీడీవో ఫణిచంద్ర తెలిపారు.మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో నాలుగు కౌంటర్లను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రజాపాలనలో దరఖాస్తు చేసుకున్న వారికి గ్యాస్ సబ్సిడీ అందకున్న, 200లోపు యూనిట్ల ఉచిత విద్యుత్ సబ్సిడీ రానివారు ఎంపీడీవో కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రజా పాలన దరఖాస్తు సవరణల కేంద్రంలో సంప్రదించాలని తెలిపారు. దరఖాస్తు సవరణకు వచ్చే ప్రజలు ఆధార్ కార్డు, రేషన్ కార్డు, గ్యాస్ బిల్లు, ఒరిజినల్ గ్యాస్ బుక్, కరెంటు బిల్లు, ప్రజా పాలన దరఖాస్తులు ఇచ్చిన మొబైల్ నెంబర్, జిరాక్స్ కాపీలను తీసుకొని రావాలని సూచించారు. మండల పరిధిలోని 24 గ్రామాలకు చెందిన ప్రజలు గ్యాస్, ఉచిత విద్యుత్ సబ్సిడీ అందనివారు ప్రజా పాలన కౌంటర్లలో మార్పులు చేర్పులు చేసుకోవాలని ఎంపీడీవో తెలిపారు.

విద్యార్థులకు అల్బెండజోల్ మాత్రల పంపిణీ

నవతెలంగాణ-శాయంపేట

మండలంలోని పెద్దకోడపాక గ్రామంలోని శ్రీ వేద పాఠశాలలో నేషనల్ డి వార్మింగ్ డేను పురస్కరించుకొని గురువారం ప్రభుత్వ వైద్యాధికారి డాక్టర్ అభినందన్‌రెడ్డి పర్యవేక్షణలో ఆల్బెండజోల్ మాత్రలను విద్యార్థులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ అభినందన్ రెడ్డి మాట్లాడుతూ చిన్న పిల్లలు నట్టల వలన ఇబ్బందులకు గురవుతుంటారని అన్నారు. ప్రభుత్వం పిల్లల ఆరోగ్య దృష్ట్యా అల్బెండజోల్ మాత్రలను ఉచితంగా పంపిణీ చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎం విజయ్, ఉపాధ్యాయులు వేద, ప్రియాంక, శ్రీవాణి, సల్మా మౌనిక, ఏఎన్‌ఎం సరళ తదితరులు పాల్గొన్నారు.

శ్రీనివాస్‌రెడ్డికి కేయూ డాక్టరేట్

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా



కాకతీయ విశ్వవిద్యాలయ జంతు శాస్త్ర విభాగ పరిశోధకుడు జి.శ్రీనివాసరెడ్డికి విశ్వవిద్యాలయ పరిక్షల నియంత్రణ అధికారి ఆచార్య ఎస్.నరసింహ చారి డాక్టరేట్ ప్రకటించారు. డాక్టర్ శ్రీనివాస రెడ్డి 'లింనోలాజికల్ స్టడీస్ అఫ్‌నిజాంసాగర్ రిజర్వాయర్ కామారెడ్డి డిస్ట్రిక్ట్ తెలంగాణస్టేట్' అనే అంశంపై విభాగ విశ్రాంత ఆచార్యులు ఆచార్య టి.రవీందర్‌రెడ్డి పర్యవేక్షణలో పూర్తి చేశారు. శ్రీనివాసరెడ్డిని బోధనా, బోధనేతర సిబ్బంది, పరిశోధకులు అభినందించారు.

'పింగళి' పీజీ మొదటి సెమిస్టర్ పరీక్ష ఫలితాలు విడుదల



నవతెలంగాణ-నయీంనగర్

హనుమకొండ వడ్డేపల్లిలోని పింగిలి మహిళా ప్రభుత్వ కళాశాల పీజీ మొదటి సంవత్సరం మొదటి సెమిస్టర్ పరీక్షల ఫలితాలను కేయూ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ మల్లారెడ్డి, కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్ ప్రొఫెసర్ నరసింహచారిలు గురువారం కళాశాలలో విడుదల చేశారు. ఈ సందర్భంగా ప్రొఫెసర్ మల్లారెడ్డి మాట్లాడుతూ కేయూ పరిధిలో గల ఏకైక మహిళ స్వయంప్రతిపత్తి కళాశాల అయినా పింగళి కళాశాల ఉన్నతస్థాయికి చేరుకోవాలని దానికి అవసరమైన సహకారం అందిస్తానన్నారు. పేద, మధ్యతరగతి ఆడపిల్లల అభివృద్ధిలోకి రావడానికి పింగిలి కళాశాల ప్రిన్సిపాల్ చంద్రమౌళి, అధ్యాపకులు చేస్తున్న కృషిని అభినందించారు. కేయూ పరీక్షల నియంత్రణ అధికారి నరసింహచారి మాట్లాడుతూ పింగళి మహిళా కళాశాల ఉన్నత ఉద్దేశంతో స్థాపించబడి నేటికాలానికి అనుగుణంగా విద్యనందిస్తుందని మహిళలందరూ ఉపయోగించుకోవాలని కోరారు. ప్రిన్సిపల్ ప్రొఫెసర్ చంద్రమౌళి మాట్లాడుతూ 85.47శాతం ఉత్తీర్ణులైనట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సుహాసిని, డాక్టర్ పార్వతి, డాక్టర్ కల్పన, డాక్టర్ రజిత, కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

నీట్ పరీక్ష లీకేజీ దోషులను కఠినంగా శిక్షించాలి



- సుప్రీంకోర్టు జడ్జితో విచారణ జరిపించాలి
- ప్రధాని మోడీ బహిరంగ క్షమాపణ చెప్పాలి
- సీపీఎం జిల్లా కార్యదర్శి బొట్ల చక్రపాణి

నవతెలంగాణ-నయీంనగర్

నీట్‌పరీక్ష లీకేజీపై సుప్రీంకోర్టు సిట్టింగ్‌జడ్జితో విచారణ జరిపించి దోషులను శిక్షించాలని సీపీఎం జిల్లా కార్యదర్శి బొట్ల చక్రపాణి ప్రభుత్వాని డిమాండ్ చేశారు. అంబేద్కర్ సెంటర్‌లో సీపీఎం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నీట్ పరీక్షలు లీకేజీకి వ్యతిరేకంగా నిరసన కార్యక్రమం గురువారం చేపట్టారు. ముందుగా సీపీఎం జిల్లా కార్యాలయం సుందరయ్యభవన్ నుండి నిరసన ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా చక్రపాణి మాట్లాడుతూ దేశవ్యాప్తంగా ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన నీట్ పరీక్ష లీకేజీపై తక్షణమే నరేంద్ర మోడీ ప్రభుత్వం స్పందించి నిందితులపై కఠినమైన చర్యలు తీసుకోవాలన్నారు. నీట్ పరీక్ష రద్దుచేసి మళ్లీ నిర్వహించాలని డిమాండ్ చేశారు.

దేశ భవిష్యత్తుతో ప్రధాని మోడీ చలగాటమాడడం సరికాదన్నారు. బీజేపీ అధికారంలో ఉన్న రాష్ట్రాల్లోనే ఎందుకు పేపర్ లీకేజీలు జరుగుతున్నాయని చక్రపాణి ఈ సందర్భంగా ప్రశ్నించారు. కేంద్ర ప్రభుత్వం కుట్రపూరితంగా పరీక్ష కన్నా ముందే పేపర్లు లీక్ అవుతుంటే ఆట బొమ్మలాడుతున్నట్లుగా వ్యవహరించే తీరు సరైన పద్ధతికాదని ఆయన హెచ్చరించారు. దేశంలో మోడీ ప్రభుత్వం విద్యారంగాన్ని గాలికివదిలేసి మాయలఫకీరు మాటలు చెప్పుతూ పూట గడపాలని చూస్తూ ఉండడం సరికాదన్నారు. ఇప్పటికైనా నీట్ పరీక్షను రద్దుచేసి బాధ్యులను కఠినంగా శిక్షించాలని ఆయన డిమాండ్ చేశారు. పరీక్ష నిర్వహణ రాష్ట్రాలకు అప్పగించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో పార్టీ ఆధ్వర్యంలో దేశ వ్యాప్తంగా ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో సీపీఎం పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు సారంపెల్లి వాసుదేవరెడ్డి, జిల్లా కమిటీ సభ్యులు వాంకుడోతు వీరన్న, గొడుగు వెంకట్, జి.రాములు, తిరుపతి, ఓరుగంటి సాంబయ్య, నోముల కిషోర్, వల్లెపు రాజు, కొమురెల్లి, రమదేవి, ప్.శ్రీకాంత్, సంపత్, మల్లయ్య, జగన్ తదితర నాయకులు పాల్గొన్నారు.

మున్సిపల్ కార్మికుల జీవితాలకు భరోసా కల్పించాలి

- సీఐటీయూ జిల్లా అధ్యక్షులు ఉప్పలయ్య

నవతెలంగాణ-పరకాల

మున్సిపల్ కార్మికుల జీవితాలకు భరోసా కల్పించేలా ప్రభుత్వం ప్రత్యేక చొరవ చూపాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షులు ఉప్పలయ్య అన్నారు. గురువారం పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సీఐటీయూ, మున్సిపల్‌వర్కింగ్ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మున్సిపాలిటీలో పనిచేసే కార్మికుల కనీస వేతనం ప్రభుత్వం రూ. 26 వేలకు పెంచాలన్నారు. విధి నిర్వహణలో భాగంగా మున్సిపల్ కార్మికులు ప్రమాదవశాత్తు మృతి చెందితే రూ.5లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని కోరగా ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి మాట్లాడుతూ మున్సిపల్ సమావేశంలో మున్సిపల్ కార్మికులకు నష్టం ఏర్పడినట్లయితే నష్టపరిహారం చెల్లించేలా తీర్మానం చేయిస్తానని, మృతి చెందిన కార్మికులకు రూ.5 లక్షల నష్టపరిహారం చెల్లించేలా తీర్మానంలో ప్రవేశపెట్టేటట్లు చేస్తానని హామీ ఇచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం మున్సిపాలిటీ కార్మికుల జీవితాల భద్రత, వారి ఆర్థికాభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు.



ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు బొట్ల చక్రపాణి, నాయకులు మహేష్, వ్యాస్ బాబు, కృష్ణంరాజు, ప్రమోద్‌కుమార్, పరకాల మున్సిపాలిటీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ షోరూంలో 'మైన్ డైమండ్స్'షో ప్రారంభం



- గోల్డ్ అండ్ డైమండ్స్ హన్మకొండ షోరూం హెడ్ అజీశ్ అహ్మద్

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

ప్రపంచంలో అతి పెద్ద జ్యూవెలరీ సంస్థ ఒకటైన మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ తమ వరంగల్ షోరూంలో 'మైన్ డైమండ్స్' షోని ప్రత్యేక అతిథి వాసవి హాస్పిటల్స్ వైద్యులు డాక్టర్ వాసవిరెడ్డి సంస్థ ప్రతినిధుల సమక్షంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా షోరూం హెడ్ అజీశ్ అహ్మద్ మాట్లాడుతూ మలబార్‌గోల్డ్ అండ్ డైమండ్స్ అతివేగంగా పెరుగుతున్న నమ్మకమైన జ్యూవెలరీ బ్రాండ్ మలబార్ గ్రూప్ సంబంధించిన మూలమైన సంస్థ. ఈ సంస్థ తమ వరంగల్ షోరూంలో ప్రత్యేక వజ్రాభరణాల ప్రదర్శనను ప్రారంభించారన్నారు. ఈ డైమండ్ షోకు ముఖ్య అతిథులు మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ ప్రతినిధుల సమక్షంలో ప్రారంభించారు. ఈ డైమండ్‌షోలో రోజూ ధరించే నగలు, వివాహ ఆభరణాలు, లైట్‌వెయిట్ ఆభరణాలు, పురుషుల ఆభరణాలు, ప్లాటినం ఆభరణాల సముదాయాన్ని అందిస్తున్నామన్నారు. విని యోగదారులు తమకు నచ్చి సొంతం చేసుకొనే విధంగా కేవలం మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ వరంగల్ షోరూంలో ఈనెల 20 నుండి 25 వరకు ఈ డైమండ్ షో కొనసాగుతుందన్నారు. వినియోగదారులు కొనుగోలు చేయాలనుకున్న బంగారం విలువలో 5 శాతం ముందుగా చెల్లించి అడ్వాన్స్ బుకింగ్ సదుపాయాన్ని పొందవచ్చున్నారు. తద్వారా భవిష్యత్తులో పెరిగే బంగారం ధరల నుండి లబ్ది పొందవచ్చు. ఈ ఆఫరు ద్వారా నగలు కొనుగోలు చేసిన వారు బుక్‌చేసిన రోజు ధర లేదా కొనుగోలు చేసిన రోజు ధరలో ఏ ధర తక్కువ ఉంటే ఆ ధర చెల్లించే సదవకాశం ఉందన్నారు. మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ నిబద్ధతలో భాగంగా తమ వినియోగదారులకు 10 న్యాయమైన వాగ్దానాలను అందిస్తుంది. ఖచ్చితమైన తయారీ ధర, రాళ్లబరువు, నికర బరువు, ఆభరణాల రాళ్ల విలువతో కూడిన పారదర్శక ధరల పట్టి, ఆభరణాలకు జీవితకాల ఉచిత నిర్వహణ, పాత బంగారు ఆభరణాలను తిరిగి విక్రయించేటప్పుడు బంగారానికి 100శాతం విలువ, బంగారం మార్పిడిపై శూన్యతగ్గింపు, నూరుశాతం బిఐఎస్‌హాల్ మార్కుతో ధృవీకరించబడిన స్వచ్ఛమైన హెచ్‌యూఐడి బంగారం, అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా 28 పాయింట్ల నాణ్యత పరీక్షలు నిర్వహించిన ఐజిఐ, జిఐఏ ధ్రువీకరించిన వజ్రాభరణాలు, బైబ్యాక్ గ్యారెంటీ, నాణ్యతను తనిఖీ చేయడానికి క్యారెట్ ఎనలైజర్, జీవితకాల నిర్వహణ, బాధ్యతాయుత మైన మూలాల నుండి బంగారం సేకరణ వంటి వాగ్దానాలను అందిస్తుంది అన్నారు. మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ విభిన్న వ్యాపార సమ్మేళనాలతో స్థాపించబడినళనాలతో స్థాపించబడిన ప్రముఖ భారతీయ వ్యాపార సంస్థ మలబార్ గ్రూపు యొక్క ఫ్లాగ్‌షిప్ కంపెనీ మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ అన్నారు.

భారతదేశంలోని కేరళ రాష్ట్రంలో 1993 సంవత్సరంలో స్థాపించబడిన మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ నేడు 350కి పైగా షోరూములు, 14 హోల్ సేల్ యూనిట్లు, కార్యాలయాలు, డిజైన్ కేంద్రాలు, ఫ్యాక్టరీలతో భారతదేశం, ఆస్ట్రేలియా, కెనడా, యూకే, యూఎస్‌ఏ, మిడిల్ ఈస్ట్, ఫార్ ఈస్ట్ వంటి 13 దేశాల్లో బలమైన రిటైల్ నెట్‌వర్క్ కలిగి ఉన్నది. ప్రస్తుతం ప్రపంచ వ్యాప్తంగా అతిపెద్ద జ్యువెలరీ రిటైలర్లలో 6వ స్థానంలో నిలిచింది, డెలాయిట్ గ్లోబల్ పవర్స్ ఆఫ్ లగ్జరీ గూడ్స్ 2023 ర్యాంకింగ్లో 19వ స్థానం కైవసం చేసుకుంది అని తెలిపారు.

ఈ కార్యక్రమంలో మార్కెటింగ్ మేనేజర్ వంశీ, వినియోగదారులు, మలబార్ ఉద్యోగులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

అత్యాచార నిందితునికి జైలు శిక్ష

నవతెలంగాణ-ఎల్కతుర్తి

మైనర్ బాలికపై అఘాయిత్యానికి పాల్పడిన నిందితునికి జైలు శిక్ష విధించినట్లు ఎస్సై గోదరి రాజకుమార్ తెలిపారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఆయన తెలిపిన వివరాల మేరకు మండలంలోని గోపాల్‌పూర్‌కు చెందిన మైనర్ బాలికపై 2019లో అదే గ్రామానికి చెందిన మారేపల్లి అనిరుద్ అఘాత్యానికి పాల్పడడంతో నాటి ఎస్సై సజ్జనపు శ్రీధర్ కేసు నమోదు చేశారు. పబ్లిక్ ప్రాసిక్యుటర్ రాజా మల్లారెడ్డి తెలిపిన వివరాలను పరిశీలించి న్యాయమూర్తి అపర్ణాదేవి నిందితునికి రెండేళ్ల జైలుశిక్ష, రూ.4వేల జరిమానాతోపాటు రూ.50వేలు ముద్దాయి బాధితురాలికి ఇచ్చే విధంగా తీర్పు చెప్పారు. ఈ ముద్దాయి మీద ఇంకో కేసులో మైనర్ అమ్మాయి తండ్రీ వెంకటేశ్వర్లు కేసు పెట్టగా, ముద్దాయికి రెండు సంవత్సరాల జైలు శిక్ష, రూ.2వేల జరిమాన, రూ.50వేలు బాధితురాలికి ఇచ్చే విధంగా తీర్పు చెప్పారు. 2019లో నమోదైన కేసును ప్రస్తుత ఎస్సై గోదరి రాజకుమార్, కోర్టు కానిస్టేబుల్ రవి, విచారణ చేపట్టి సాక్షులను, విచారించి సాక్షాలతో సహా నిరూపించడంతో ముద్దాయికి శిక్ష పడిందని ఎస్సై తెలిపారు.

30న విశ్వ సమాజం ఆవిర్భావ సభ

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

ఈనెల 30న హనుమకొండలోని జయకృష్ణ హాస్పిటల్ కాన్ఫరెన్స్ హాల్లో 'విశ్వసమాజం' ఆవిర్భావ సభ నిర్వహిస్తున్నట్లు తెలంగాణ విద్యావంతుల వేదిక రాష్ట్ర ఉపాధ్యక్షులు, విశ్వ సమాజం వ్యవస్థాపకులు విశ్వ జంపాల తెలిపారు. గురువారం వరంగల్ ప్రెస్‌క్లబ్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో విశ్వ సమాజం ఆవిర్భావసభ పోస్టర్ ఆవిష్కరించారు. ఈ సమావేశంలో నాగవెల్లి జితేందర్, సామ్రాట్ బాజెసైదులు, కొమిరె సాకీ, దురుసోజు రమేష్, అంకేశ్వరపు ఐలయ్య, సత్యనారాయణ, నరేందర్, వెంకటరాజు పాల్గొన్నారు.

విధుల పట్ల అలసత్వం వహిస్తే ఉపేక్షించేది లేదు

- పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి

నవతెలంగాణ-పరకాల



స్థానిక ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులు, సిబ్బంది విధుల పట్ల అలసత్వం వహిస్తే ఉపేక్షించేది లేదని ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్‌రెడ్డి అన్నారు. గురువారం పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రి తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు .అనంతరం వారు మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రులను అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని అందుకు వైద్యులు, సిబ్బంది విధులను బాధ్యతతో నిర్వర్తించాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రధానఉద్దేశం నిరుపేదలకు నాణ్యమైన వైద్య సేవలు అందించడమే ఏకైక లక్ష్యంతో ముందుకు వెళ్ తుందని అందుకు వైద్యాధికారులు సహకరించాన్నారు. వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు ఎక్కువ వచ్చే ప్రమాదం ఉన్న దృష్ట్యా ముందస్తుగానే వైద్య పరికరాలతో పాటు మందులను అందుబాటులో ఉండేలా చూడాలని అదేవిధంగా ప్రతిదీ రికార్డులో నమోదు చేయాల్సిన బాధ్యత ఉందన్నారు. సమయపాలన పాటిస్తూ వచ్చే అనారోగ్య బాధితులకు వైద్య సేవలను సకాలంలో అందించి సేవచేసేలా ముందుండాలన్నారు. గత పాలకుల నిర్లక్ష్యం వల్లే ఆసుపత్రి అభివృద్ధికి నోచుకోకపోవడం బాధాకరమని అన్నారు .రాబోయే రోజుల్లో 100 పడకల ఆసుపత్రిని పూర్తిస్థాయిలో నిర్మితమయ్యేలా ప్రభుత్వ దష్టికి తీసుకువెళ్లి త్వరలోనే పూర్తిగా అయ్యేలా చూస్తానని అన్నారు. విధిగా ప్రతి డాక్టరు సరైన సమయానికి వచ్చి వైద్యం అందించాలని, తూతూ మంత్రంగా వైద్య సేవలు అందించే వారిపట్ల కఠినంగా వ్యవహరించే చట్టపరమైన చర్యలు తీసుకోక తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ వైద్యులు గౌతమ్ చౌహాన్, బాలకృష్ణ, సంజీవయ్య, ప్రజాప్రతినిధులు కోయడ శ్రీనివాస్, దేవేందర్ రెడ్డి, సోదరామకష్ణ ,రాజేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

కులవృత్తులను పట్టించుకోని ప్రభుత్వం

- ఎమ్మెల్సీ సిరికొండ మధుసూదనచారి

నవతెలంగాణ-శాయంపేట



కాంగ్రెస్ ప్రభుత్వం కులవృత్తులను పట్టించుకోవడం లేదని ఎమ్మెల్సీ సిరికొండ మధుసూదనాచారి ప్రభుత్వాన్ని విమర్శించారు. శాయంపేటలోని పరికిరాల స్వామి కులవృత్తిలో భాగంగా ఇస్త్రీషాపు పెట్టుకొని జీవనం సాగిస్తుండగా గురువారం ఎమ్మెల్సీ మధుసూదనాచారి సందర్శించి పరిశీలించారు. మాజీ సీఎం కేసీఆర్ హయాంలోనే కులవృత్తులకు పెద్దపీట వేసి బీసీ కార్పొరేషన్ రుణాలను, దళితులకు దళిత బంధు పథకం అందించి ఆర్థికంగా ఎదగడానికి దోహదపడ్డారన్నారు. సీఎం రేవంత్ రెడ్డి కులవృత్తులను పట్టించుకున్న పాపాన పోలేదని ఎద్దేవ చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్‌వీ రాష్ట్ర నాయకులు కొమ్ముల శివ, పరికరాల స్వామి, బండి రంజిత్, అశోక్, పోశాలు తదితరులు పాల్గొన్నారు.

రైతులందరు భూసార పరీక్షలు చేసుకోవాలి

నవతెలంగాణ-దామెర



మండలంలోని ఊరుగొండ రెవెన్యూ శివారు గ్రామమైన సీతారాంపురంలో వ్యవసాయశాఖ వారు భూసార పరీక్షల నిమిత్తం మట్టిని సేకరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా వ్యవసాయ అధికారి రవీందర్‌సింగ్ మట్టి నమూనా కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వ్యవసాయశాఖ వారు ఉచితంగా మట్టి నమూనాలు సేకరించి పరీక్షించడం జరుగుతుందని ఐదెకరాలకు ఒక పరీక్ష చొప్పున మండలంలో మొత్తం 3487 నమూనాలను సేకరించ డం జరుగుతుందని తెలిపారు. మట్టి నమూనాలను పరీక్షించిన తర్వాత ఎరువులు ఎంత మోతాదులో వేసుకోవాలో తెలుస్తుందని వివరించారు. దీనిని మండలంలోని రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏవో శ్రీనివాస్, ఏఈఓలు ఉష, పవన్, నాగరాణి తదితరులు రైతులు పాల్గొన్నారు.

పూర్వ ప్రాథమిక విద్యపై ప్రత్యేక శిక్షణ

నవతెలంగాణ-శాయంపేట

ఐసిడిఎస్ పరకాల ప్రాజెక్టు పరిధిలోని అంగన్వాడీ టీచర్లకు పూర్వ ప్రాథమిక విద్యపై ప్రత్యేక శిక్షణ ఇస్తున్నట్లు జిల్లా సంక్షేమ అధికారి మధురిమ, సిడిపిఓ భాగ్యలక్ష్మి తెలిపారు. పరకాల పట్టణంలోని గణపతి బీఈడీ కళాశాలలో అంగన్వాడీ టీచర్లకు మూడురోజుల శిక్షణ కార్యక్రమంలో భాగంగా గురు వారం ప్రత్యేక శిక్షణ కార్యక్రమాన్ని వారు పాల్గొని ప్రారంభించారు. పరకాల ప్రాజెక్ట్ పరిధిలోని ప్రతీ మండలం నుండి ఏడుగురిని మొదటి విడతలో, 5 మండలాలకు 35 మందికి శిక్షణ ఇస్తున్నట్లు సిడిపిఓ భాగ్యలక్ష్మి తెలిపారు. మిగిలిన అంగన్వాడీ టీచర్లకు విడతల వారిగా శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్ సునీతరెడ్డి, అంగన్వాడీ టీచర్లు పాల్గొన్నారు.

ఆరోగ్య సమాజ నిర్మాణమే ప్రభుత్వ ధ్యేయం

నవతెలంగాణ-పరకాల

ఆరోగ్య సమాజ నిర్మాణమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని వార్డు కౌన్సిలర్ మడికొండ సంపత్ అన్నారు. గురువారం పట్టణంలోని స్థానిక మున్సిపాలిటీ పరిధిలోని 1వ వార్డులోని 2వ అంగన్వాడి సెంటర్లో కౌన్సిలర్ సంపత్ మాత్రలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్ మడికొండ భాగ్య, ఆశ వర్కర్లు కవిత, సుధా, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

యోగతో మానసిక ఒత్తిడి దూరం

నవతెలంగాణ-సుబేదారి



యోగాతోమానసిక ఒత్తిడి దూరమవుతుందని ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ సుంకరి జ్యోతి అన్నారు. జూన్ 21న జాతీయ యోగా దినోత్సవం పురస్కరించుకొని గురువారం కళాశాలలో విద్యార్థులు అధ్యాపకులకు యోగఅభ్యసన కార్యక్రమాన్ని ఎన్‌ఎస్‌ఎస్ విభాగం ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ నిత్యం యోగ చేయడం వల్ల మానసిక, శారీరక రోగాలను తగ్గించుకోవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో యోగ గురువు శ్రీనివాస్,సహాయక రిజిస్టర్ అశోక్‌బాబు, అధ్యాపకులు డాక్టర్ శ్రీదేవి, డాక్టర్ కనకయ్య, డాక్టర్ చందులాల్, డాక్టర్ శ్రీనివాస్, డాక్టర్ భాస్కర్, డాక్టర్ ఫిరోజ్, డాక్టర్ చిర్రరాజు, డాక్టర్ గిరిప్రసాద్, నరసయ్య, డాక్టర్ కర్నాకర్, డాక్టర్ శ్రీలత, డాక్టర్ రమేష్, పిఆర్‌ఓ డాక్టర్ ఆదిరెడ్డి, డాక్టర్ ప్రవీణ్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

అధిక ఫీజులను నియంత్రించాలి : డీఎస్‌పీ

నవతెలంగాణ-ఆత్మకూర్



మండలంలోని ప్రైవేట్ పాఠశాలల్లో ప్రభుత్వం నిర్ణయించిన ఫీజుల కంటే అధిక ఫీజులు వసూలు చేస్తున్నారని వాటిని వెంటనే అరికట్టాలని డీఎస్పీ మండల కమిటీ ఆధ్వర్యంలో ఎంఇఓ కార్యాలయంలో గురువారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా డీఎస్‌పీ మండల అధ్యక్షుడు మైదం రవి మాట్లాడుతూ మండలంలోని చాలామంది విద్యార్థుల తల్లిదండ్రులు కూలీ పని చేసి జీవించి కుటుంబాలు జీవనాన్ని గడుపుటకు ఇబ్బందులు పడుతున్నారు. అలాంటి పరిస్థితుల్లో ఉన్నా తల్లిదండ్రులు ప్రైవేట్ పాఠశాలల్లో అధిక ఫీజులకు వసూలు వల్ల పిల్లల చదువులకై అప్పులు తెచ్చి తీవ్రనష్టాలు పడుతున్నారని అధికారులు తనిఖీ చేసి దోపిడీని అరికట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు షేక్ సలీంపాషా, తరుణ్, శ్రీకాంత్, నవీన్, అనిల్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

దూరవిద్య పరీక్షలను పరిశీలించిన రిజిస్ట్రార్

నవతెలంగాణ-సుబేదారి

కాకతీయ విశ్వవిద్యాలయం దూరవిద్య కేంద్రం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న డిగ్రీ పరీక్షలను గురువారం ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల పరీక్ష కేంద్రంలో కాకతీయ విశ్వవిద్యాలయం రిజిస్టర్ ఆచార్య మల్లారెడ్డి, కేయూ పరీక్షల నియంత్రణ అధికారి ఆచార్య నరసింహచారి, ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య సుంకరి జ్యోతి పరిశీలించారు. ఈ సందర్భంగా రిజిస్టర్ మల్లారెడ్డి మాట్లాడుతూ పరీక్షల నిర్వహణలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పకడ్బందీ ఏర్పాట్లు చేసినట్లు ఆయన తెలిపారు.

ఎమ్మెల్సీ సిరికొండ పరామర్శ

నవతెలంగాణ-శాయంపేట

శాయంపేటకు చెందిన పొడిశెట్టి రాజేశ్వరి అనారోగ్యంతో మృతిచెందగా గురువారం మాజీ స్పీకర్, ఎమ్మెల్సీ సిరికొండ మధుసూదనాచారి సందర్శించి ఆమె చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఆయన వెంట మాజీ మండల పార్టీ అధ్యక్షుడు గుర్రం రవీందర్, పిఎసిఎస్ మాజీ డైరెక్టర్ బగ్గి రమేష్, మాజీ కో-ఆప్షన్ సభ్యులు ఎస్కెగౌస్, దుంపల మహేందర్‌రెడ్డి, బలిజే నరసింహ రాములు, బెరుగు రాకేష్, కొత్తగట్టు సాయి, అశోక్, గణేష్, సారయ్య పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
11
జనగామ
శుక్రవారం | జూన్ 21, 2024 | www.navatelangana.com

గృహజ్యోతి పథకము అమలు కాని వారు మండల పరిషత్ లో దరఖాస్తు చేయాలి: ఎంపీడీవో



నవతెలంగాణ-పాలకుర్తి రూరల్

తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత డిసెంబర్ 28 నుండి జనవరి 6 వరకు గ్రామాలలో ప్రజాపాలన సదస్సులు నిర్వహించారు. ఇట్టి సదస్సులలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల హామీలో ఇచ్చిన ఆరు గ్యారెంటీల అమలు గురించి దరఖాస్తులను స్వీకరించారు. ఆరు గ్యారెంటీలలో భాగమైన గృహజ్యోతి ఒకటి. గ్రామీణ ప్రాంతంలో 200 యూనిట్లకు లోబడి గృహములో విద్యుత్ వినియోగించుకున్న వారికి ప్రభుత్వం జీరో బిల్లుగా మంజూరు చేసింది. కొన్ని సాంకేతిక కారణాల వల్ల ఇప్పటికీ ఇంటి మీటర్ బిల్లు జీరో బిల్లు మంజూరి కాకుండా ఉన్నవారు ఎవరైనా ప్రజా పాలనలో ఇచ్చిన దరఖాస్తు రశీదు, కరంటూ బిల్లు, ఆధార్ కార్డు, సంబంధిత ఫోన్ నెంబర్‌తో మండల పరిషత్ కార్యాలయంలో సంప్రదించాలని ఎంపీడీవో ఆవుల రాములు తెలిపారు.

కస్తూరిబాగాంధి పాఠశాల ఎస్ఓపై చర్యలు తీసుకోవాలి: ఎస్ఎఫ్ఐ



నవతెలంగాణ-జనగామ

హాస్టల్ బిల్లుల విషయంలో అవకతకలకు పాల్పడిన జాఫర్‌ఘడ్ కస్తూరిబాగాంధీ పాఠశాల ఎస్ఓపై కఠిన చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ధర్మం భిక్షం డిమాండ్ చేశారు. ఈమేరకు గురువారం ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో స్థానిక కలెక్టరేట్ డీఈవో కార్యాలయంలో ఏడికి పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. ఈసందర్భంగా ధర్మబిక్షం మాట్లాడుతూ జఫర్‌డ్ మండలం కస్తూర్బా గాంధీ ఏవో కు స్టేషన్ఘన్పూర్ మోడల్ స్కూల్ హాస్టల్ ఇన్చార్జిగా నియమించారన్నారు. ఈమోడల్ స్కూల్ లోని బిల్లుల విషయంలో పలు అవక తవకలు జరిగాయని ఆరోపించారు. మోడల్ స్కూల్ హాస్టల్‌కు చెందిన సరుకులను నిబంధనలకు విరుద్ధంగా తమ కస్తూర్బా గాంధీ హాస్టల్ లో వాడుకొని సంబంధిత సరుకుల బిల్లులను కాజేసారని ఆరోపించారు. ఇందుకు కారణమైన ఏవో పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు యాకన్న, రాథోడ్, సుమ, అర్జున్, లవకుమార్, విఘ్నేష్ తదితరులు పాల్గొన్నారు.



ప్రభుత్వం ప్రజల పక్షమా కబ్జాకోర్‌ల పక్షమా తేల్చాలి

సీపీఎం జిల్లా కార్యదర్శి మోకు కనకా రెడ్డి

నవతెలంగాణ-బచ్చన్నపేట

బచ్చన్నపేట మండలం చిన్నరాంచర్ల గ్రామ శివారులో గల 174 సర్వే నెంబర్‌లో గల ప్రభుత్వ అసైన్డ్ భూమిని ఒక కబ్జా కోర్ ఆక్రమించుకుంటే ప్రభుత్వం అతనిపై ఏ ఒక్క కేసు నమోదు చేయలేదన్నారు. సీపీఎం ఆధ్వర్యంలో 174 సర్వే నెంబర్ గల ప్రభుత్వ భూమిని ప్రభుత్వం వెంటనే స్వాధీనం చేసుకోవాలని దశలవారీగా చేసిన పోరాటాల ఫలితంగా పేద ప్రజలపై సీపీఎం నాయకులపై 73 మందిపై పోలీసులు కేసులు నమోదు చేసి జైలుకు పంపారని ఈప్రభుత్వం ప్రజల పక్షమా భూ కబ్జాకోర్ల పక్షమా తేల్చుకోవాలని సీపీఎం జనగామ జిల్లా కార్యదర్శి మోకు కనకా రెడ్డి అన్నారు.గురువారం గుడిసె వాసుల జనరల్ బాడి సమావేశం పర్వతం నర్సింహులు అధ్యక్షతన జరుగగా ముఖ్యఅతిథిగా కనకా రెడ్డి హాజరై మాట్లాడుతూ జిల్లాలో ఉన్న ప్రభుత్వ భూములను రక్షించాలని, ఇండ్లు లేని నిరుపేదలకు పంచాలని సీపీఎం ఆధ్వర్యంలో అనేక ఉద్యమాలు పోరాటాలు చేసిన చరిత్ర సీపీఎం పార్టీదన్నారు. 174 సర్వే నెంబర్లు గుడిసెలు వేసుకున్న పేదలందరికీ ఇండ్ల స్థలాలు పంపిణీ చేసి పట్టాలు ఇవ్వాల కోరారు. అట్టి స్థలంలో గుడిసెలు వేసుకున్న గుడిసవాసులను భయభ్రాంతులకు గురి చేయకుండా పేదల పక్షాన ప్రభుత్వం నిలబడాలని వారు కోరారు. ఈ సమావేశంలో సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు బూడిద గోపీ సుంచు, విజేందర్ మండల కార్యదర్శి బెల్లంకొండ బాలరాజు వెంకటేష్, కరుణాకర్ యాదగిరి, రాములు రాజవ్వ, కావ్య మమత, సౌందర్య కవిత తదితరులు పాల్గొన్నారు.

సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన



నవతెలంగాణ-లింగాలఘనపురం

మండలంలో శాసన సభ్యులు కడియం శ్రీహరీ , నియోజక వర్గ ఇన్చార్జి సింగ పురం ఇందిరా సహకారంతో రూ.70 లక్షల నిధులతో పనులు మంజూరు కాగా కుందారం సమీపంలోని రెడ్డి పురంలో స్థానిక జెడ్పీటీసీ గుడి వంశీధర్ రెడ్డి గురువారం స్థానిక మండల కాంగ్రెస్ పార్టీ నేతలతో కలిసి సీసీ రోడ్డు పనులను కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. వారితో పాటుగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కొల్లూరి నరసింహులు (శివ), కాంగ్రెస్ పార్టీ యూత్ రాష్ట్ర నాయకులు కీసర దిలీప్‌రెడ్డి, ఎంపీటీసీ రజిత ఉపేందర్, మాజీ సర్పంచ్ సుగుణ, దుసరి గణపతి, జిల్లా టీసీ సెల్ ఛైర్మన్ లొక్కుట్ల ప్రవీణ్, వంగ నాగరాజు, బిట్ల బాబు, నియోజకవర్గ యూత్ అధ్యక్షులు బస్వగని అనిల్, ధారం అశోక్ , పాక్స్ డైరెక్టర్ గుర్రం బాలరాజు, మార్కెట్ డైరెక్టర్ బుషీగంపల ఆంజనేయులు, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు నర్సింగ రమేష్, మండల యూత్ ప్రెసిడెంట్ సిహెచ్ సంపత్ తదితరులు ఉన్నారు .

నులి పురుగుల నివారణ మందుల పంపిణీ

నవతెలంగాణ-తరిగొప్పుల:



జాతీయ నూలి పురుగుల నివారణ దినోత్సవాన్ని పురస్కరించుకొని మండల కేంద్రంతో పాటు పలు గ్రామాలలో గల పాఠశాలలో విద్యార్థులకు నులిపురుగుల పంపిణీ కార్యక్రమన్నీ వైద్య శాఖ ఆధ్వర్యంలో గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మూడేళ్ల చిన్నారుల నుంచి ఇంటర్మీడియట్ విద్యార్థుల వరకు నులిపురుగుల మాత్రలు పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. ఈ మాత్రల వల్ల అనేమియా (కడుపునొప్పి), రక్తహీనత, బుద్ధిమాంద్యం, సోమరితనం, తదితర వ్యాధుల నివారణ అరికడుతుందని తెలిపారు. కాగా మండలంలోని ప్రభుత్వ పాఠశాలలను బుధవారం ఎంఈవో సన్నపురెడ్డి వేణుగోపాల్రెడ్డి సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన నులిపురుగుల వల్ల ప్రబలే వ్యాధుల గురించి విద్యార్థులకు వివరించారు. నులిపురుగుల మాత్రలు మింగి ఆరోగ్యాలను కాపాడుకోవాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో వైద్య శాఖ సిబ్బంది,అంగన్వాడి, ఆశ వర్కర్స్ పాల్గొన్నారు.

కొడకండ్ల:



నులి పురుగుల నివారణ దినోత్సవ వారోత్సవాల్లో భాగంగా గురువారం డాక్టర్ హరికృష్ణ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలతో పాటు అంగన్వాడి సెంటర్లలో నట్టల నివారణ సంబంధించిన మందులను పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఈజీఎస్ డైరెక్టర్ యాకయ్య మాట్లాడుతూ ప్రభుత్వం 0 నుండి 19 సంవత్సరాల విద్యార్థులను దష్టిలో పెట్టుకొని వారు ఆరోగ్యవంతంగా ఉండేందుకు కడుపులో ఉండే నటలను నివారించేందుకు విద్యార్థినీ విద్యార్థులకు నట్టల నివారణ మందులను పంపిణీ చేయడం జరిగింది. ప్రతి విద్యార్థిని విద్యార్థులు తప్పకుండా మందులు వేసుకోవడం వల్ల నటల నివారణ చేసుకోవచ్చన్నారు. ఈకార్యక్రమంలో ఎంపీటీసీ విజయలక్ష్మి అమరేందర్ రెడ్డి తాసిల్దార్ అంజయ్య అంగన్వాడి సూపర్వైజర్ ఏఎన్ఎంలు ఆశా వర్కర్లు అంగన్వాడీ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

శ్రీపతిపల్లి పేద రైతులకు న్యాయం జరిగేలా హామీ

'నవతెలంగాణ' కథనానికి స్పందన

స్పందించిన ఎమ్మెల్యే కడియం, ఎంపీ కడియం కావ్య

రెవెన్యూ అధికారులకు ఆదేశాలు

నవతెలంగాణ-స్టేషన్‌ఘనపూర్



"అక్రమ భూ పట్టాలను రద్దు చేయాలి" అనే శీర్షికన నవతెలంగాణ లో బుధవారం వెలువడింది. ఈ విషయమై స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి, ఎంపీ కడియం కావ్యలు స్పందించారు. గురువారం జిల్లా నాయకులు మాలోతు రాజు, గ్రామ శాఖ అధ్యక్షుడు పోశబోయిన నరేశ్, నియోజకవర్గ సోషల్ మీడియా నాయకులు రంగు రమేష్ గౌడ్ ఆధ్వర్యంలో చిల్పూర్ మండలం శ్రీపతిపల్లి గ్రామంలో పేద రైతులను పిలిపించుకుని బాధిత రైతులకు జరిగిన అన్యాయంపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. 1990-91లో భూమిలేని నిరుపేదలకు నాటి కాంగ్రెస్ ప్రభుత్వం ఆదరించి భూములు ఇచ్చిందని, 69-ఏ సర్వే నంబర్ లోని సీలింగ్ భూమిని తమకు ఒక్కో ఎకరం చొప్పున 35మంది కుటుంబాలకు ఇచ్చారని తెలిపారు. గతంలో ఈభూమిలో తమ కుటుంబీకులు వ్యవసాయం చేసి అపరాలు కూడా పండించారని, వర్షాభావ పరిస్థితుల వల్ల పంటలు పండక, పూట గడవకపోవడంతో బ్రతుకుతెరువు కోసం వలసలు వెళితే ఇంతటి అన్యాయం జరిగిందని, తమకు ఎలాంటి సమాచారం ఇవ్వకుండానే కొందరు వ్యక్తులు అక్రమంగా పట్టా చేసుకున్నారని బాధిత రైతులు చేర్యాల పోషయ్య, నీల చిన్న వెంకటయ్య, పెద్ద వెంకటయ్య, సాయమ్మ, కనకమ్మలు వాపోయారు. తక్షణమే స్పందించి ఎమ్మెల్యే కడియం శ్రీహరి, స్టేషన్ ఘనపూర్ రెవెన్యూ డివిజనల్ అధికారి డీఎస్ వెంకన్నకు, తహశీల్దార్ సరస్వతి ఫోన్ లో మాట్లాడి సంబంధిత బాధితులకు 15రోజుల్లోగా న్యాయం జరిగేలా చూడాలని ఆదేశించారు. సంతకాలు ఫోర్జరీ చేసి అక్రమంగా పట్టాలు చేసుకున్న వారు, బాధ్యులపై తక్షణమే చర్యలు తీసుకోవాలని తెలిపారు. రైతులకు తప్పక న్యాయం చేస్తానని హామీ ఇచ్చారు. ఈకార్యక్రమంలో నీల కరుణాకర్, మోతె మహేష్, మోతె ఉపేందర్, పల్లపు కనుకయ్య, పిట్టల రాజుకుమార్, పిట్టల వెంకన్న, మాలోతు జంపరాజు, తుపాకుల శంకర్, సురేష్, రవి, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

నీట్ పరీక్షలో అవకతవకలకు పాల్పడిన నిందితులను కఠినంగా శిక్షించాలి



సీపీఎం ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఎదుట ధర్నా

నవతెలంగాణ-జనగామ

నీటి పరీక్షలో అవకతవకలకు పాల్పడిన వారిని గుర్తించి వారిని కఠినంగా శిక్షించాలని సీపీఎం జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి డిమాండ్ చేశారు. నీట్ పేపర్ లీకేజ్ కి కారణం అయిన వారిని గుర్తించి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని నీట్ విద్యార్థులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ గురువారం సిపిఎం ఆధ్వర్యంలో స్థానిక కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఎం జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి పాల్గొని మాట్లాడుతూ దేశంలో అతి ప్రాముఖ్యమైన నీట్ పరీక్షల నిర్వహణపై కేంద్ర ప్రభుత్వం చిన్నచూపు చూడడమంటే విద్యార్థుల జీవితాలతో చెలగాటమడడమని విమర్శించారు. పరీక్షలు నిర్వహించలేని ఎన్‌టిఏ సంస్థను తక్షణమే రద్దు చేయాలని ఆ బాధ్యతను కేంద్ర ప్రభుత్వం తీసుకొని మళ్లీ విద్యార్థులకు పరీక్షలు నిర్వహించి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. దాదాపు దేశవ్యాప్తంగా 24 లక్షల మంది విద్యార్థులు పరీక్ష రాస్తే అందులో ఎన్నడూ లేని విధంగా 65మంది విద్యార్థులకు 720/720 మార్కులు రావడం విచిత్రమన్నారు. ఇన్ని సంవత్సరాలలో ఎప్పుడు లేని విధంగా పరీక్ష ఫలితాలు విడుదల అవడం అంటే బిజెపి చేతకానితనమే అన్నారు. ఈ అవకాతవకలను గుర్తించిన విద్యార్థులు తక్షణమే కోర్టును ఆశ్రయించారన్నారు. ఈ విషయంపై సుప్రీంకోర్టు కూడా మందలించిందని, అయినా కేంద్ర ప్రభుత్వం నిమ్మకు నేరెత్తినట్లుగా వ్యవహరిస్తుందన్నారు . విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటమాడే బిజెపి ప్రభుత్వానికి చేతకాకపోతే గద్దె దిగాలని డిమాండ్ చేశారు. తక్షణమే ఏదైతే అవుకుతవకలకు పాల్పడిన ఎన్‌టీఏ సంస్థను రద్దుచేసి పరీక్షలను మళ్లీ నిర్వహించాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో దేశవ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు ఉధృతంచేస్తామని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రాపర్తి రాజు, ఇర్రి అహల్య, పార్టీ జిల్లా కమిటీ సభ్యులు బూడిది గోపి, పొత్కనూరీ ఉపేందర్, జోగు ప్రకాష్, బొట్ల శేఖర్, బోడ నరేందర్, భూక్య చందు నాయక్, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు దడిగే సందీప్, బి ధర్మబిక్షం, నాయకులు పందిళ్ళ కళ్యాణి పల్లెర్ల లలిత, కళ్యాణం లింగం బాల్న వెంకట మల్లయ్య బూడిది అంజమ్మ కొండ,వర లక్ష్మి, మల్లేష్ రాజ్, యాకన్న, ఉపేందర్, విగ్నేష్, సుమ, లవ్ కుమార్, ఆర్య తదితరులు పాల్గొన్నారు.



పార్టీ బలోపేతానికి సన్నద్ధం కావాలి: టీడీపీ

నవతెలంగాణ-స్టేషన్‌ఘనపూర్

తెలంగాణలో తెలుగుదేశం పార్టీ బలోపేతానికి కార్యకర్తలు, నాయకులు సన్నద్ధం కావాలని జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు మోటం శ్రీనివాస్ పిలుపునిచ్చారు. గురువారం నియోజక వర్గ కేంద్రంలో తెలుగు దేశం పార్టీ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో ప్రభుత్వంలోకి రావడం అక్కడి ప్రజలకు శుభసూచకమన్నారు. ప్రస్తుత సీఎం నారా చంద్రబాబు నాయుడుపై, గతంలో మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి చేసిన అనేక అవమానాలను తట్టుకుని ప్రజల పక్షాన నిలిచి, రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపేందుకు తెలుగుదేశం పార్టీని ఆదరించి గెలిపించాలని కోరిన తరుణంలో ప్రజలు చంద్రబాబు పాలనపై విశ్వాసంతో అధికారం కట్టబెట్టారన్నారు. తెలంగాణలో తెలుగుదేశం పార్టీని బలోపేతం చేసేందుకు కార్యకర్తలు, నాయకులు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఈ ప్రాంతంలో కూడా త్వరలోనే తెలుగుదేశం పార్టీ పుంజుకుంటుందని, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో జడ్పీటీసీ, ఎంపిటిసి, సర్పంచ్ పదవులకు పార్టీ తరపున పోటీకి నిలబడతామన్నారు. 2029నాటికి టీడీపీ ప్రభుత్వంలోకి రావడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ఈకార్యక్రమంలో ఎస్టీ సెల్ నాయకులు మోహన్ నాయక్, మాదిరెడ్డి మాధవరెడ్డి, జింక కుమార్, కలకోట రమేష్, రవి, రాజు, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

నులి పురుగుల నిర్మూలన మాత్రలతో చిన్నారుల్లో రక్తహీనత నియంత్రణ

జాతీయ నులి పురుగుల నిర్మూలన కార్యక్రమాన్ని ప్రారంభించిన కలెక్టర్

నవతెలంగాణ-జనగామ



నులి పురుగుల నిర్మూలన మాత్రలు చిన్నారుల్లో రక్తహీనతను నియంత్రిస్తుందని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు.గురువారం జిల్లా కేంద్రంలోని హనుమకొండ రోడ్డులో గల సాంఘీక సంక్షేమ రెసిడెన్షియల్ పాఠశాల, కళాశాలలో జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ జాతీయ నులి పురుగుల నిర్మూలన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. 1-19 సంవత్సరాల వయసు గల పిల్లలందరూ నులి పురుగుల నిర్మూలనకు అల్బెండజోల్ మాత్రలను తప్పనిసరిగా వేసుకోవాలని సూచించారు. నులి పురుగుల సంక్రమణకు అల్బెండజోల్ మాత్రలతో అడ్డుకట్ట వేస్తుందన్నారు. పిల్లల్లో నులి పురుగులు ఆరుబయట వట్టి కాళ్ళతో ఆడుకోవడం, చేతులు శుభ్రపరచకుండా ఆహారం తీసుకోవటం, బహిరంగ ప్రదేశాల్లో మలమూత్రవిసర్జన చేయటం ద్వారా వ్యాపిస్తుందని పేర్కొన్నారు. నులి పురుగుల సంక్రమణ వల్ల చిన్నారుల్లో రక్తహీనత, పోషకాల లోపం, ఆకలి లేకపోవటం, కడుపు నొప్పి, వికారం, విరేచనాలు, బరువు తగ్గడం వంటివి ఈ వ్యాధి లక్షణాలని వివరించారు. దీంతో పిల్లల్లో ఏకాగ్రత, నేర్చుకోగల సామర్థ్యం తగ్గుతుందన్నారు. విద్యార్థులు చేతులను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవాలని, డాక్టర్ చే చేతుల పరిశుభ్రతా విధానం పట్ల విద్యార్థులకు అవగాహన కల్పించారు. అనంతరం విద్యార్థులకు నులి పురుగుల నిర్మూలన మాత్రల (అల్బెండజోల్)ను వేశారు. ఈ కార్యక్రమంలో డీఎంహెచ్ఓ డాక్టర్ హరీష్ రాజ్, డీడబ్ల్యూఓ జయంతి, ఇమ్యూనైజేషన్ అధికారి డాక్టర్ మహేందర్, డాక్టర్ రవీందర్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, వైద్యులు భాస్కర్, శ్రీతేజ, రెహ్మాన్, జయపాల్ రెడ్డి, రఫీక్, ఆర్బీఎస్కే సిబ్బంది, పాఠశాల సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

నెల్లుట్లను సందర్శించిన కేంద్ర బృందం



నవతెలంగాణ-లింగాలఘనపురం

మండలంలోని నెల్లుట్ల గ్రామంలో నీటి సమృద్ధి లో నెల్లుట్ల గ్రామానికి జాతీయ స్థాయిలో అవార్డు దక్కింది. కేంద్రం నుండి కోటి రూపాయలతో జరిగిన పలు అభివృద్ధి కార్యక్రమాలు గురువారం ఢిల్లీ కేంద్ర బృందం చంద్రయాణి సందర్శించి పరిశీలించారు.పల్లె ప్రకృతి వనం, నర్సరీ, ఇంకుడు గుంతలు, అండర్ డ్రైనేజీ పనులు, సెగ్రిగేషన్ షెడ్ లను సందర్శించారు. వీరి వెంట మాజీ సర్పంచ్ దంపతులు చిట్ల స్వరూపరాణి, భూపాల్ రెడ్డి, సిఈఓ అనిల్ కుమార్, ఎంపిడివో జలేందర్ రెడ్డి, ఎంపిఓ మల్లికార్జున్, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

నేడు జరిగే అందోళనను జయప్రదం చేయాలి: జడ్పీటీసీ



నవతెలంగాణ-గార్ల

నీట్ పరీక్షలలో జరిగిన అవకతవకలపై కాంగ్రెస్ అధిష్టానం పిలుపు మేరకు దేశ వ్యాప్తంగా నేడు(శుక్రవారం) జరగనున్న అందోళన లో ప్రజలు భాగస్వాములు కావాలని జడ్పీటీసి జాటోత్ ఝాన్సీలక్ష్మి, ఎంపిటీసి మాళోత్ వెంకట్ లాల్, కాంగ్రెస్ నాయకులు టి.కష్ణ గౌడ్‌లు పిలుపునిచ్చారు. స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో గురువారం జరిగిన కాంగ్రెస్ ముఖ్య కార్యకర్తల సమావేశంలో వారు మాట్లాడుతూ పరీక్షల విశ్వసనీయతను దెబ్బ తీసే విధంగా నీట్ పరీక్షలలో అవినీతి, అక్రమాలు చోటు చేసుకుని విద్యార్థుల జీవితాలు నాశనం అవుతున్న ఎన్‌డిఏ ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తుందని మండి పడ్డారు. నష్టపోయిన విద్యార్థులకు న్యాయం చేయాలని, దేశ వ్యాప్తంగా మెడికల్ కోర్సులకు నీట్ పరీక్షలను నిర్వహించే బాధ్యత కలిగిన ఏన్‌టిఏన్ ను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ నేడు జరగనున్న అందోళనలో ప్రజలు, విద్యార్థులు, పార్టీ శ్రేణులు హాజరు కావాలని కోరారు. ఈసమావేశం లో నాయకులు షంషాద్ బేగం,షేక్ యాకూబ్ పాష, బి.బాబు లాల్, భాస్కర్, నర్సయ్య, పృథ్వీరాజ్ తదితరులు ఉన్నారు.

ఎమ్మెల్యే డాక్టర్ రామచంద్రునాయక్‌కు మంత్రి పదివీ ఇవ్వాలి

నవతెలంగాణ-చిన్నగూడూరు

రాష్ట్రం లో జరగబోయే మంత్రి వర్గ విస్తరణలో ఎస్టీ రిజర్వుడు నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ జటోత్ రామచంద్రు నాయక్‌కు మంత్రి పదవీ ఇవ్వాలని చిన్న గూడూరు కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ మండల అధ్యక్షులు జహంగీర్‌పాషా గురువారం రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. డోర్నకల్ నియోజకవర్గం అభివృద్ధి లో పూర్తిగా వెనుకబడి ఉందని ఈప్రాంతం అభివృద్ధి చెందాలంటే డోర్నకల్ నియోజకవర్గానికి మంత్రి పదవి ఇవ్వాలని, మైనారిటీలమంతా రాష్ట్ర ప్రభుత్వానికి కోరుతున్నట్లు ఆయన పేర్కొన్నారు. మైనార్టీల విజ్ఞప్తిని దృష్టిలో పెట్టుకొని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ హై కమాండ్ డోర్నకల్ నియోజకవర్గానికి డాక్టర్ రామచంద్రు నాయక్‌కు మంత్రి పదవీ కట్టపెట్టాలని కోరారు.

నేడు డయల్ యువర్ డీఎం

నవతెలంగాణ-తొర్రూరు

తొర్రూరు ఆర్టీసీ డిపోలో శుక్రవారం డయల్ యువర్ డిఎం కార్యక్రమం నిర్వహించబడుతుందని డిపో మేనేజర్ పద్మావతి గురువారం తెలిపారు. ఉదయం 11 గంటల నుండి 12 గంటల వరకు డయల్ యువర్ డిఎం కార్యక్రమం నిర్వహించబడుతుందని, ప్రజలు, ప్రయాణికులు తమ సమస్యలను 9959226053 నెంబర్ కు ఫోన్ చేసి తెలుపవచ్చు అన్నారు. డిపో అభివృద్ధికి, ట్రాఫిక్ సంబంధించిన సమస్యలపై, మాట్లాడవచ్చు అన్నారు. మెరుగైన సేవలు అందించేందుకు అందరూ సహకరించాలని కోరారు.

సీఈవో ఉద్యోగానికి దరఖాస్తుల స్వీకరణ

నవతెలంగాణ-చిన్నగూడూరు

దాశరధి మహిళా రైతు ఉత్పత్తుదారుల సమస్త తాత్కాలిక సీఈవో ఉద్యోగానికి అర్హుల నుంచి దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు సంస్థ చైర్మన్ కొప్పుల కళావతి, వైస్ చైర్మన్ విజయలు తెలిపారు. ఈఉద్యోగానికి అగ్రికల్చర్ డిప్లమా, అగ్రికల్చర్ మార్కెటింగ్, అగ్రికల్చర్ బిజినెస్, అగ్రికల్చర్ డిప్లమా అర్హత కలిగిన అభ్యర్థులు ఈనెల 26 వరకు చిన్న గూడూరు, మరిపెడ, డోర్నకల్ మండల సమాఖ్య కార్యాలయాల్లో దరఖాస్తు చేసుకోవాలన్నారు.

విద్యార్థులకు నులి పురుగుల నివారణ మందులు పంపిణీ

నవతెలంగాణ-తొర్రూర్ రూరల్



మండలం లోని హరిపిరాల హైస్కూల్ లో గురువారం వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో విద్యార్థులకు నులిపురుగుల నివారణ (ఆల్బెండజోల్) మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాల హెచ్ఎం బీ.వెంకటేశ్వర రావు మాట్లాడుతూ విద్యార్థులు ఆహారం, ఇతర పదార్థాలు తినే ముందు చేతులను శుభ్రంగా కడుకోవాలని తెలిపారు. విద్యార్థులు ప్రతిరోజు వ్యక్తిగత పరిశుభ్రతను పాటించాలని, స్వచ్ఛమైన నీరు, వేడి ఆహార పదార్థాలను తీసుకుంటే ఆరోగ్యంగా ఉంటారని సూచించారు. పరిసరాలలో పరిశుభ్రముగా ఉంచాలని తెలిపారు. ఈతతతకార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు ఎం రవి, సుధాకరా చారి, చంద్ర ప్రకాష్, మధుకర్, రాజేశ్వర్, కుమార్, శంకర్, సంపత్, నారాయణ, సంపత్ కుమార్, మహేందర్, రవీందర్, శ్రీనివాసులు, రాజు, రవి, సతీష్, ఆశా కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఎంపీటీసీ మసూద్ జన్మదిన వేడుకలు



నవతెలంగాణ-బచ్చన్నపేట

బచ్చన్నపేట టౌన్ ప్రధాన కార్యదర్శి కర్రె నరేష్ ఆధ్వర్యంలో అలింపూర్ ఎంపీటీసీ మహమ్మద్ మసూద్ గారి పుట్టినరోజు వేడుకలు మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా టిపిసిసి కిసాన్ కోఆర్డినేటర్ నిడిగొండ శ్రీనివాస్ గారు మరియు మండల నాయకులు కార్యకర్తలు అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

ఘనంగా సురేష్‌నాయక్ జన్మదిన వేడుకలు

నవతెలంగాణ-కొడకండ్ల



కొడకండ్ల మండల పార్టీ అధ్యక్షుడు ధారవ సురేష్‌నాయక్ పుట్టినరోజు వేడుకలను పురస్కరించుకొని గురువారం కేక్ కట్ చేసి ఆయన జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాలకుర్తి తొర్రూర్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రాపాక సత్యనారాయణ, హమ్యా నాయక్ పెద్దవంగర దేవరుప్పుల, రాయపర్తి, తొర్రూర్ మండల పార్టీ అధ్యక్షులు మండల ఇన్చార్జి ప్రసాద్ రెడ్డి తోపాటు వివిధ గ్రామాలకు చెందిన గ్రామ పార్టీ అధ్యక్షులు, యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

కేవీపీఎస్ జిల్లా సహాయ కార్యదర్శి ఉప్పలయ్యకు పరామర్శ

నవతెలంగాణ-లింగాలఘనపురం



మండలం లోని కళ్లెం గ్రామానికి చెందిన కేవీపీఎస్ జిల్లా సహాయ కార్యదర్శి మబ్బు ఉప్పలయ్య కిడ్నీ స్టోన్స్‌ఆపరేషన్ అయ్యింది, గురువారం రాత్రి జిల్లా ఉపాధ్యక్షురాలు పల్లెర్ల లలిత, గడ్డం యాదగిరి వారి నివాసంలో పరామర్శించి తన ఆరోగ్యం పరిస్థితులు అడిగి తెలుసుకున్నారు. వీరితోపాటు కేవీపీఎస్ జిల్లా కమిటీ యాదమ్మ, శోభ, హతీయవేగం, కమిటీ సభ్యులు ఉన్నారు.

రైతులకు ఎరువులను అధిక ధరలకు అమ్మితే చర్యలు

నవతెలంగాణ-నెల్లికుదురు

రైతులకు ఎరువులను ఎమ్మార్పీ ధరలకే కాకుండా అధిక ధరలకు అమ్మినట్లయితే ఎరువుల చట్టం ప్రకారం అతనిపై చర్యలు తీసుకుంటామని జిల్లా వ్యవసాయ అధికారి అభిమాన్యుడు తెలిపాడు మండలంలోని ఎరువుల షాపులను ఎరువుల తనిఖీలో భాగంగా మండలంలోని మన గ్రోమోర్, లక్ష్మీ ఫర్టిలైజర్స్, శ్రీరామ ఫర్టిలైజర్స్, ధనలక్ష్మి ఫర్టిలైజర్స్ మరియు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం మేచరాజుపల్లి షాపులలో యూరియా మరియు డి ఎ పి నిలువల తనిఖీని గురువారం చేసే కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈపాస్ నిలువలు మరియు గోదాము నిలువలు సరిపోలి ఉన్నాయా లేవా అని పరిశీలించినట్లు తెలిపారు డీలర్లు అందరూ కూడా ఎరువులను ఎమ్మార్పీ ధరలకు మాత్రమే రైతులకు అమ్మాలి అధిక రేటులకు అమ్మిన వారిపై చట్టమైన చర్యలు ఉంటాయని అన్నారు రైతులను మోసం చేస్తే ఊరుకునేది లేదని హెచ్చరించినట్లు తెలిపారు ఏ ఒక్కరు కూడా రైతులను మోసం చేసి సొమ్ము చేసుకోవాలని చూసిన వారిపై ఎరువుల చట్టము ప్రకారము చర్యలు తీసుకోబడతాయని అన్నారు ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి నెలకుర్తి రవీందర్ రెడ్డి వ్యవసాయ విస్తరణ అధికారులు డీలర్లు పాల్గొన్నారు.

యూనియన్ బ్యాంక్ మేనేజర్ అవినీతిపై విచారణ జరిపించాలి

నవతెలంగాణ-గూడూరు

గూడూరు యూనియన్ బ్యాంక్ మేనేజర్ బన్సిలాల్ పై అవినీతిపై విచారణ జరపాలని నవతెలంగాణ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షులు బానోతు రామన్న నాయక్ డిమాండ్ చేశారు గురువారం గూడూరు మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడుతూ నవతెలంగాణ విద్యార్థి సంఘం కమిటీ ఆధ్వర్యంలో ఫిర్యాదు పై స్పందించిన యూనియన్ బ్యాంక్ జనరల్ మేనేజర్ బదిలీ వేటు వేయడంపై హర్షం వ్యక్తం చేశారు గూడూరు మండల కేంద్రంలోని యూనియన్ బ్యాంక్ మేనేజర్ బన్సీలాల్ నిబంధనలు విరుద్ధంగా ప్రజా డబ్బును తన ఇష్టానుసారంగా కొంతమంది బినామీలను లోన్ ల రూపంలో లక్షలలో బ్యాంకు నిబంధనలకు విరుద్ధంగా రుణాలు మంజూరు చేశారని ఆరోపించారు మేనేజర్ గా బాధ్యతలు పట్టినకాలం నుండి రుణాలు తీసుకున్నటువంటి లబ్ధిదారుల జాబితాను పరిశీలించి బినామీ లబ్ధిదారులపై చట్టపరమైన చర్యలు తీసుకొని ,ప్రజా డబ్బును ఆక్రమ పద్ధతిలో ఉపయోగించిన బ్యాంకు మేనేజర్ తప్పుడు ధవపత్రాలు పెట్టి లోన్లు తీసుకున్న లబ్ధిదారులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు . లేనిపక్షంలో ఎన్టివిఎస్ ఆధ్వర్యంలో యూనియన్ బ్యాంక్ ఆందోళన చేసి ముట్టడిస్తామని హెచ్చరించారు.



నెక్కొండ వ్యవసాయ మార్కెట్ చైర్మన్ వైస్ చైర్మన్‌లకు సన్మానం

నవతెలంగాణ-గూడూరు

నెక్కొండ వ్యవసాయ మార్కెట్ పాలకవర్గం చైర్మన్‌గా రావుల హరిష్ రెడ్డి , వైస్ చైర్మన్ గా మండలంలోని సీతానగరం గ్రామానికి చెందిన ఎడ్ల నరేష్‌రెడ్డి, పాలకవర్గ డైరెక్టర్ గా గురువారం బాధ్యతలను స్వీకరించారు ఈ సందర్భంగా నరేష్ రెడ్డి మాట్లాడుతూ నాపై నమ్మకంతో నాకు నెక్కొండ మార్కెట్ వైస్ చైర్మన్ గా బాధ్యతలు ఇచ్చినందుకు సమన్వయంతో పనిచేసి అభివృద్ధికి కృషి చేస్తానన్నారు ఈ అవకాశం కల్పించిన ఎమ్మెల్యే డాక్టర్ మురళి నాయక్ , నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి , జిల్లా పార్టీ అధ్యక్షులు జన్నారెడ్డి భరత్‌చంద్ర రెడ్డి , పార్లమెంట్ సభ్యులు పోరిక బలరాం నాయక్ , జిల్లా నాయకులు మాధవ పెద్ది రమేష్ రెడ్డి, మాధవ్ పెద్ది ప్రదీప్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు చిట్ల వెంకన్నకి కృతజ్ఞతలు తెలిపారు. బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా గూడూరు మండల పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా పాలకవర్గాన్ని సన్మానించారు. గూడూరు మండలంలోని బ్రాహ్మణపల్లి గ్రామానికి చెందిన సమ్మెట శ్రీనివాస్‌ను డైరెక్టర్ గా నియమించడం పట్ల సన్మానించారు. ఈకార్యక్రమంలో జిల్లా నాయకులు మాధవరెడ్డి ప్రదీప్ రెడ్డి, జిల్లా కార్యదర్శి వాంకుడు కొమ్మాలు, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ బీరం శ్రీపాల్ రెడ్డి, నాయకులు కోమండ్ల రమణారెడ్డి లు పాల్గొన్నారు.

నులి పురుగుల నివారణకు ఆల్బెండజోల్: డీఎంహెచ్‌వో

నవతెలంగాణ-మహబూబాబాద్

నులిపురుగుల నివారణకు ఆల్బెండజోల్ మాత్రలు పంపిణీ చేస్తున్నట్లు కళావతి బై తెలిపారు గురువారం జాతీయ నులిపురుగుల దినోత్సవాన్ని డాక్టర్ బి కళావతి భాయి, మానుకోటలోని జిల్లా పరిషత్ బాలికల పాఠశాల ప్రారంభిస్తూ, మాట్లాడారు, ఏడాది నుండి 19 ఏళ్ల వయసు లోపు పిల్లలందరికీ ఈ మాత్రలు ఇవ్వడం జరిగిందని, ఇది పిల్లలకు ఎదుగుదలకు ఈ మాత్ర దోహదం చేయుచున్నాయని,జిల్లాలో దాదాపు 1,74,240 మంది పిల్లలకి ఇవ్వడం జరుగుతుందని వేసుకొని పిల్లలకు 27 వ తేదీన వేసేందుకు ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు ఈ కార్యక్రమంలో డిప్యూటీ డీఎంహెచ్వో డాక్టర్ అంబరీష్, జిల్లా విద్యాశాఖ అధికారి రామారావు, వరలక్ష్మి డిస్ట్రిక్ట్ వెల్ఫేర్ ఆఫీసర్, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ క్రిష్టార్జునరావు, డిపిహెచ్ఎన్ఓ మంగమ్మ, కె.వి.రాజు,పురుషోత్తం హెల్త్ ఎడ్యుకేటర్స్, సబ్ యూనిట్ ఆఫీసర్ వడ్డెబోయిన శ్రీనివాస్, హెచ్ ఈ ఓ రామకష్ణ, ఎం.ఎల్. హెచ్. పి.దీపిక, స్కూల్ హెచ్ఎం వెంకటేశ్వర్లు,ఆరోగ్య కార్యకర్త అరుణ,రాజేందర్, రేణుక పద్మ ఆశా కార్యకర్తలు, స్కూల్ టీచర్లు, వైద్య సిబ్బంది పాల్గొనడం జరిగింది.

లేబర్ కోడ్లకు వ్యతిరేకంగా తీర్మానం చేయాలి: ఐఎఫ్‌టీయూ

నవతెలంగాణ-మహబూబాబాద్

నాలుగు కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్లను అమలు చేయబోమని అసెంబ్లీ తీర్మానం చేయాలని, ఐఎఫ్టియు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు పర్వత కోటేష్ హలవత లింగన్న డిమాండ్ చేశారు శుక్రవారం కలెక్టరేట్ ముందు ధర్నా చేసి వినతిపత్రం ఇచ్చి మాట్లాడారు 73 షెడ్యూల్డ్ ఎంప్లాయిమెంట్ కార్మికులకు పెరుగుతున్న ధరలకు అనుగుణంగా కనీస వేతనం 27 నిర్ణయించి అమలు చేయాలని, అన్నారు%తీ% బొగ్గు గనులలో పనిచేస్తున్న కాంట్రాక్టు ఔట్సోర్సింగ్ ఉద్యోగులను పర్మినెంట్ చేయాలని కాంట్రాక్టు పరుగు సేవలు విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు గ్రామపంచాయతీ మున్సిపల్ కార్మికులను క్రమబద్ధీకరణ చేయాలని 27, కనీస వేతనం ఇవ్వాలని కేజీబీవీ నాన్ టీచింగ్ వర్కర్స్ ఆశా అంగన్వాడి మిడ్ డే మీల్స్ యూనివర్సిటీ డిగ్రీ జూనియర్ కళాశాలలో పనిచేస్తున్న కాంట్రాక్టు అండ్ ఔట్ సోర్సింగ్ వర్కర్స్ కు కనీస వేతనం 27,000 నిర్ణయించి రెగ్యులరైజేషన్ చేయాలని అన్నారు హమాలి ఆటో అండ్ మోటార్ రంగ కార్మికులకు బదులతో కూడిన సంక్షేమం బోర్డును ఏర్పాటు చేయాలని గుర్తింపు కార్డు ఇవ్వాలని అన్నారు భావన ఇతర నిర్మాణ కార్మిక రంగాలకు కార్మికులకు ప్రమాదవశాత్తు చనిపోతే 20 లక్షల ఎక్స్ గ్రేషియా చెల్లించి చెల్లించాలి సహజ మరణానికి 10 లక్షలు రూపాయలు ఇవ్వా డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్టియు జిల్లా ఉపాధ్యక్షులు ఎండి జబ్బర్ జిల్లా నాయకులు తెలబోయిన లక్ష్మయ్య తెలబోయిన కష్ణ అల్లి ఏకాంబరం వేణు రాము సైదులు పట్టాభి మల్లేశం పాల్గొన్నారు..

ప్రత్యక్ష పద్ధతిన పదోన్నతుల కౌన్సిలింగ్ నిర్వహించాలి: టీపీటీఎఫ్

నవతెలంగాణ-నెల్లికుదురు

ప్రత్యక్ష పద్ధతిన పదోన్నతలు కౌన్సిలింగ్ నిర్వహించాలని టిపిటిఎఫ రాష్ట్ర కార్యదర్శి ఎస్ కవిత డిమాండ్ చేశారు గురువారం న టిపిటిఎఫ నెల్లికుదురు మండల శాఖ ఆధ్వర్యంలో ప్రధాన కార్యదర్శి సంగ శ్రీనివాస్ అధ్యక్షతన జెడ్పిహెచ్ఎస్ ఆలేరులో సంఘ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా టి పి టి ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఎస్. కవిత హాజరై. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆన్లైన్ ద్వారా నిర్వహించిన ఉపాధ్యాయుల పదోన్నతుల ప్రక్రియ వల్ల ఉపాధ్యాయులకు నష్టమే కలిగిందని ఆరోపించారు. ఏ సబ్జెక్టులో పదోన్నతికి సిద్ధంగా ఉన్నారో ఉపాధ్యాయుల నుండి సంసిద్ధత తీసుకోకుండా అర్హత ఉన్న అన్ని సబ్జెక్టులలో కొంతమంది ఉపాధ్యాయులకు పదోన్నతులు కల్పించారని ,అందువల్ల పలువురు ఉపాధ్యాయులకు మూడేసి సబ్జెక్టులలో పదోన్నతి ఉత్తర్వులు పొందగా వారు ఒకే సబ్జెక్టులో పదోన్నతి తీసుకోవడం వల్ల మిగిలిన సబ్జెక్టులు మళ్ళీ ఖాళీగా మారుతున్న పరిస్థితి నెలకొన్నదని అన్నారు. దీంతో వివిధ పాఠశాలల్లో సబ్జెక్టు ఉపాధ్యాయుల కొరతతో పాటుగా పదోన్నతికి అర్హత ఉన్న పలువురు ఉపాధ్యాయులు ఈ అవకాశాన్ని కోల్పోయారని, అందువల్ల ఈ పదోన్నతుల ప్రక్రియను ఆన్లైన్ ద్వారా కాకుండా ప్రత్యక్ష పద్ధతిలో కౌన్సిలింగ్ ద్వారా నిర్వహించాలని ఉపాధ్యాయులు డిమాండ్ చేసిన వారి అభిప్రాయాల్ని పరిగణలోకి తీసుకోకుండా, ఉపాధ్యాయ సంఘాల తో చర్చించకుండా ప్రభుత్వం ఏకపక్షంగా ముందుకు వెళ్లడం సరికాదని అన్నారు. ఈ సమావేశంలో కే. బిక్షపతి, బిక్షపతి, జయప్రకాష్, అనిత, స్రవంతి, హరీష్, ఇమామ్, ఉదయ్ కిరణ్, ప్రవీణ్ కుమార్ నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థులు ప్రాథమిక విద్య నుంచే ఉన్నత లక్ష్యాలను ఎంచుకోవాలి



విద్యార్థులకు క్రమశిక్షణతో కూడిన విద్యనందించాలి
ఆల్బండజోల్ మాత్రలతో సంపూర్ణ ఆరోగ్యం
ప్రభుత్వ విప్, డోర్నకల్ ఎమ్మెల్యే డా. రాంచంద్రునాయక్

నవతెలంగాణ-మరిపెడ

విద్యార్థులు ప్రాథమిక విద్య నుంచే ఉన్నత లక్ష్యాలను ఎంచుకుని క్రమశిక్షణతో కూడిన విద్యను అందించాలని, విద్యార్థులు ఆ దిశగా శ్రమించాలని, గమ్యం లేని విద్య ఉన్నత శిఖరాలను చేర్చదని ప్రభుత్వ విప్, డోర్నకల్ ఎమ్మెల్యే డా. రాంచంద్రునాయక్ అన్నారు. గురువారం ఆయన మరిపెడ మునిసిపల్ కేంద్రంలోని నర్సింహాలపేటకు చెందిన సాంఘీక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాలలో మరిపెడ వైద్యాధికారి డా.గుగులోత్ రవినాయక్ ఆధ్వర్యంలో జరిగిన జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవానికి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. తొలుత పాఠశాల విద్యార్థినులు ఎమ్మెల్యేకు గౌరవ వందనం అందించి స్వాగతం పలికారు. అనంతరం జ్యోతి ప్రజ్వలన చేసి విద్యార్థినులకు ఆల్బండజోలం మాత్రలు వేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాంచంద్రునాయక్ మాట్లాడుతూ గత పాలకుల హయాంలో తెలంగాణలో విద్య వ్యవస్థ పూర్తిగా నిర్వీర్యమైందని, సరైన విధానంలో భోధన లేక విద్యార్థులు నష్టపోయారన్నారు. బీఆర్ఎస్ నిర్లక్ష్యంతో రాష్ట్ర వ్యాప్తంగా 6వేలకు పైగా ఏకోపాధ్యాయ పాఠశాలలు మూత పడ్డాయని, తద్వారా గ్రామీణ ప్రాంతంలోని విద్యార్థులు నాణ్యమైన విద్యను కోల్పోయార్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటైన అనంతరం సీఎం రేవంత్ రెడ్డి పేదల విద్య అయిన ప్రభుత్వ బడుల బలోపేతానికి పెద్దపీట వేశారన్నారు. అందుకు గానూ అంతా ఎన్నికల హడావిడి ఉన్న బడులు తెరిచే సమయానికి విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, ఏకరూప దుస్తులు, పాఠశాలులు అన్ని సంసిద్ధం చేశారన్నారు. తెలంగాణలో విద్యార్థులకు నాణ్యమై విద్యను అందించి వారి భవిష్యత్ కు భరోసా కల్పించటమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమన్నారు. విద్యార్థులకు కూడా క్రమశిక్షణతో చదివి ఉన్నత శిఖరాలు చేరుకోవాలని, బాల్యంలో ఇరవై ఏళ్ళు శ్రమిస్తే భవిష్యత్ ఎనభై ఏళ్లు ప్రశాంత జీవనం కొనసాగించవచ్చన్నారు. గురుకులాల్లో సీట్ల కోసం చాలమంది ఎదురు చూస్తున్నారని, సీట్లు పొందిన విద్యార్థులు కుంటిసాకులు చెబుతూ విద్యను నిర్లక్ష్యం చెయొద్దన్నారు. అనంతరం విద్యార్థినిలకు ఏకరూప దుస్తులు, పాఠ్య పుస్తకాలు అందించారు.

పాఠశాల పరిసరాలను పరిశీలించిన ఎమ్మెల్యే

కార్యక్రమం ముగిశాక ఎమ్మెల్యే పాఠశాల పరిసరాలను తిరిగి పరిశీలించారు. గురుకులంలో తరచూ కరెంటు సమస్య ఉత్పన్నం అవుతుండటంతో విద్యుత్ శాఖ ఏడీఈ ని ఫోన్లో సంప్రదించి పాఠశాలలోని విద్యుత్ సమస్యను పరిష్కరించాలని ఆదేశించారు. అనంతరం వర్షపునీరు ఆవరణంలో నుంచి వెళ్లేందుకు ఏర్పాటు చేయాలని మునిసిపాలిటీ అధికారులను ఆదేశించారు. కొత్త నిర్మించబోయే అంతస్తులు, పాతవి ఆగిపోయిన అంతస్తుల గురించి ఆరా తీశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు పెండ్లి రఘువీరారెడ్డి, డిప్యూటీ డీఎంహెచ్వో డా. జి మురళీధర్, తహసీల్దార్ డి. సైదులు, సీడీపీవో శిరిషా, ఎంపీడీవో జీ. రేవతి, మునిసిపల్ కమిషనర్ కుమార స్వామి, ప్రిన్సిపల్ ఎం సునీత, హెల్త్ సూపర్ వైజర్ మౌనిక, పీఈటీ సంతు, తదితరులు పాల్గొన్నారు..

షెడ్యూల్డ్ కులాల సాంఘిక ఆర్థికాభివృద్ధికి కృషి చేయాలి

జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యులు జాటోత్ హుస్సేన్ నాయక్

నవతెలంగాణ-మహబూబాబాద్

షెడ్యూల్డ్ కులాల సాంఘిక, ఆర్థికాభివృద్ధికి అధికారులు కృషి చేయాలని జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యులు జాటోత్ హుస్సేన్ నాయక్ అన్నారు.గురువారం జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ అధ్యక్షతన అధికారులతో కలిసి నిర్వహించిన సమావేశంలో జాతీయ ఎస్.టి. కమిషన్ సభ్యులు జాటోత్ హుస్సేన్ నాయక్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జాతీయ ఎస్.టి. కమిషన్ సభ్యులు జాటోత్ హుస్సేన్ నాయక్ మాట్లాడుతూ జిల్లాలో షెడ్యూల్డ్ కులాల హక్కుల పరిరక్షణకై అధికారులు కషి చేయాలని, షెడ్యూల్డ్ కులాల సాంఘిక - ఆర్థిక అభివద్ధికి వివిధ ప్రణాళికల రూపకల్పనకు కషి చేయాలని, ప్రభుత్వం కల్పించే సంక్షేమ పథకాలు సక్రమంగా అందాలని, సామాజికంగా, ఆర్థికంగా అభివద్ధి చెందే విధంగా రూపొందించిన ప్రణాళికలను షెడ్యూల్డ్ కులాల వారికి అందేవిధంగా చూడాలని అన్నారు. ఈ కమిషన్‌కు ఏదైనా కేసును విచారించే విషయంలో సివిల్ కోర్టుకు ఉండే అధికారాలు ఉంటాయని, ఏ చిన్న సమస్యను అయినా నిర్లక్ష్యం చేయరాదని అన్నారు. అధికారులు తమ దష్టికి వచ్చిన ప్రతీ సమస్యపై స్పందించి పరిష్కార మార్గాలు చూపాలని అన్నారు. జిల్లాలోని గిరిజన ఆశ్రమ పాటశాలలు, కళాశాలలో చదువుకునే విద్యార్థుల హాజరు శాతాన్ని పరిశీలించారు. వారు ఉన్నతంగా చదివి మంచి స్థాయిలో ఉండే విధంగా వారికి కల్పిస్తున్న సంక్షేమ ఫలాలు సమయానికి అందేలా అధికారులు చూడాలని అన్నారు. అందుకు కమిషన్ తరపున అన్ని సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు. ఎక్కడ కూడా హక్కుల ఉల్లంఘన జరుగకుండా చూడాలని పోలీసు వారికి సూచించారు. అనంతరం వివిధ సమస్యలపై వచ్చిన జిల్లాలోని పలు మండలాల భాదితుల వివరాలు అడిగి తెలుసుకొని వినతులను స్వీకరించి వచ్చిన సమస్యలను వీలైనంత త్వరగా పరిష్కరించాలని కలెక్టర్ కు సూచించారు. ఈ సమావేశంలో రెవెన్యు అదనపు కలెక్టర్ ఎం. డేవిడ్, అదనపు ఎస్పీ చెన్నయ్య, మహబూబాబాద్, తొర్రూరు ఆర్డీఓ లో అలివేలు, నరసింహారావు ట్రైబల్ వెల్ఫేర్ డి.డి. ఎర్రయ్య, డి.ఎం.హెచ్.ఓ డాక్టర్ కళావతి బాయి ఆర్.సి.ఓ రాజ్యలక్ష్మి, డిప్యుటీ డి.ఎం.హెచ్.ఓ డాక్టర్ అంబరీష్, మహబూబాబాద్ తహసిల్దార్ భగవాన్ రెడ్డి, కలెక్టరేట్ సూపరింటెండెంట్ పవన్ కుమార్ పాల్గొన్నారు.



కార్మిక హక్కుల పరిరక్షణకై పోరాడుదాం



నవతెలంగాణ-బయ్యారం

దేశంలో మోడీ ప్రభుత్వం కార్మిక వర్గాన్ని బలహీనం చేయడం కోసం కార్పొరేట్ శక్తులకు జపం చేస్తూ వారికి అనుకూలమైన చట్టాలు చేస్తూ కార్మిక వర్గంతో వెట్టిచాకిరి చేయిస్తున్నారని సీపీఐఎంఎల్ మాస్ లైన్ (ప్రజాపంథ) మహబూబాబాద్ జిల్లా కార్యదర్శి పాయం చంద్రన్న అన్నారు. భారత కార్మిక సంఘాల సమైక్య ఐఎఫ్‌టీయూ బయ్యారం ఏరియా 2 వ మహాసభ మండల కేంద్రంలోని అమరుడు ముత్యాల భద్రయ్య నగర్ లో జక్కుల యాకయ్య అధ్యక్షతన గురువారం జరిగింది. ఈమహాసభలో ఆయన మాట్లాడుతూ.. కార్మికులు వారి హక్కుల సాధన కోసం ఈమహాసభల స్ఫూర్తితో ఉద్యమించాలని అన్నారు. కరోనా కాలంలో మోడీ ప్రభుత్వం రైతాంగానికి వ్యతిరేకంగా తెచ్చిన చట్టాలకు వ్యతిరేకంగా మన రాజధాని ఢిల్లీలో రైతాంగం చేసిన ఉద్యమానికి మోడీ మోకారిల్లక తప్పలేదని అన్నారు. దేశంలో 40 కోట్ల మంది సంఘటిత కార్మికులు ఏహక్కులు లేకుండా జీవిస్తున్నారని వారికి సరైన సంక్షేమం లేక దుర్భరమైన పరిస్థితులను ఎదుర్కొంటున్నారని అన్నారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఐఎఫ్టియు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కొత్తపల్లి రవి, బిళ్ళకంటి సూర్యం మాట్లాడుతూ.. ముందు తరాల కార్మిక వర్గం పోరాడి రక్త తరపున చేసి హక్కులు చట్టాలు సాధిస్తే ఆ చట్టాలను కార్మిక వర్గానికి వర్తింపజేసి చట్టబద్ధ హక్కులు కల్పించాల్సిన ప్రభుత్వాలు తమ బాధ్యతలను విస్మరించి కార్మిక శ్రమను కారు చౌకగా కార్పొరేట్ శక్తులకు దోచిపెడుతున్నారని అన్నారు. 44 కార్మిక చట్టాలను నాలుగు కోడ్స్ విభజించి కార్మికులకు ఏ విధమైన హక్కులు లేకుండా కట్టు బానిసలుగా తయారు చేయడానికి ప్రయత్నిస్తున్నారని అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల కార్మిక వర్గ వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా తమ హక్కుల పరిరక్షణ కోసం మెరుగైన జీవనం కోసం కార్మిక వర్గం పోరాడాల్సిన అవసరం ఉందన్నారు. బలమైన కార్మిక వర్గ నిర్మాణం కోసం ఈ మహాసభ స్ఫూర్తితో ఉద్యమాలకు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అఖిల భారత వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర నాయకులు ఉమ్మగాని సత్యం, ఐఎఫ్టియు బయ్యారం ఏరియా కమిటీ నాయకులు రామగిరి నాగరాజు, పూజలు లచ్చయ్య కట్యూరి సాంబయ్య, కాశమల్ల వెంకన్న, గుర్రం పూర్ణ, గుడిమెట్ల శ్రీను, కొమర కష్ణ, సిలివేరు నాగేశ్వరరావు, చిన్నం రమేష్, బత్తుల కష్ణ, కొలగాని వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

ఆదర్శ కమ్యూనిస్టు నేత ఆకుల లక్ష్మయ్య స్ఫూర్తితో ప్రజాపోరాటాలను ముందుకు తీసుకుపోవాలి

18వ వర్ధంతి సభలో..
సీపీఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు గునగంటి రాజన్న

నవతెలంగాణ-మహబూబాబాద్

ఆదర్శ కమ్యూనిస్టు నేత ఆకుల లక్ష్మయ్య స్ఫూర్తితో ప్రజా పోరాటాలను ముందుకు తీసుకపోవాలని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు గుణగంటి రాజన్న అన్నారు. ఆకుల లక్ష్మయ్య 18 వర్ధంతిని పురస్కరించుకొని సిపిఎం పార్టీ పట్టణ కార్యదర్శి బానోతు సీతారాం నాయక్ అధ్యక్షతన వర్ధంతి సభ జరిగింది. ఈ సభకు సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు గుణగంటి రాజన్న ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఆకుల లక్ష్మయ్య చిత్రపటానికి సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు అల్వాల వీరయ్య పూలమాలవేసి రెండు నిమిషాల పాటు మౌనం పాటించి నివాళులర్పించారు. ఈసందర్భంగా రాజన్న మాట్లాడుతూ నాడు మహబూబాబాద్ తాలూకాలో సిపిఎం పార్టీ అభివృద్ధికి తన ఇల్లే పార్టీ కార్యాలయంగా మార్చి, పార్టీ నిర్మాతల్లో ఒకరిగా పార్టీని విస్తరింప చేశారు. చివరి కంటూ ఎర్ర జెండా ఆశయానికి కట్టుబడి ఆదర్శ నేతగా ఆకుల లక్ష్మయ్య కొనసాగారని కొనియాడారు.. ఓంకార్ పార్టీని వీడిన అనంతరం సిపిఎం పార్టీ పునర్నిర్మాణంలో ఆకుల లక్ష్మయ్య కృషి ఎనలేనిదన్నారు. అనేక ఆటుపోట్లు, బూర్జువా పార్టీల, పోలీసు నిర్బంధాలు పార్టీపై దాడులు తీవ్ర నిర్బంధాల మధ్య మానుకోటలో సిపిఎం పార్టీని నిర్మించిన నాయకుల్లో ఆకుల లక్ష్మయ్య ఒకరన్నారు. కార్యకర్తకు కష్టం వచ్చిందంటే పోలీసు నిర్బంధమైన క్యాడర్కు ధైర్యాన్ని ఇచ్చి వెన్ను తట్టి నిలబెట్టే వారన్నారు. కుటుంబాన్ని సైతం పట్టించుకోకుండా పార్టీ కర్తవ్యాలే తన ప్రధాన కర్తవ్యం గా పయనించారని అన్నారు. తాను నమ్మిన సిద్ధాంతం కొరకు తన కుటుంబాన్ని సైతం ఆ సిద్ధాంత బాటలో నడిపించారని అన్నారు. ఈ వర్ధంతి సభలో పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు అల్వాల వీరయ్య మాట్లాడుతూ విద్యార్థి ఉద్యమ కార్యకర్త నుండి నాకు లక్ష్మయ్య పరిచయం ఉందన్నారు. చిన్నతనంలో పార్టీలో కార్యకర్తగా ఉద్యమ అనుభవాలు ఎన్నో చెప్పి ప్రోత్సహించేవారన్నారు. వారి ఆశయాలు, ఆదర్శాలు ఎంతో ప్రేరణకు గురి చేసేవని తెలిపారు. ఆకుల లక్ష్మయ్య వారసుడు నీ ఉద్యమ వారసుడిగా చేయటంలో మా నాన్న ఆశయానికి నేను ఉద్యమంలో ఉన్నందుకు ఎంతో అదృష్టంగా స్ఫూర్తిగా భావిస్తున్నానని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు సిఐటియు జిల్లా అధ్యక్షులు ఆకుల రాజు తన తండ్రి ఆకుల లక్ష్మయ్య ఉద్యమ ప్రస్థానాన్ని కుటుంబ నేపథ్యంలో ఎలా ఉండేవారని లక్ష్మయ్య స్మృతులను గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు కుర్ర మహేష్, సమ్మెట రాజమౌళి, దుడ్డెల రామ్మూర్తి, భూక్య హరినాయక్ సిపిఎం పార్టీ పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు అల్లి శ్రీనివాస్ రెడ్డి, చీపిరి యాకయ్య, రావుల రాజు, కుమ్మరి కుంట్ల నాగన్న, బూర్గుల లక్ష్మణ్, బానోతు ప్రకాష్, భానోత్ కిరణ్ కుమార్ మచ్చ వెంకన్న గాడి పెళ్లి శ్యామ్ రాపోలు ఐలయ్య, వెంకటాద్రి శ్రీనివాస్ నాయుడు మామోజి నాయక్ తదితరులు పాల్గొన్నారు.



ఆయిల్ ఫామ్ రైతులకు రాయితీ విడుదల

నవతెలంగాణ-మహబూబాబాద్

ఆయిల్ పామ్ రైతులకు ప్రోత్సాహక రాయితీ నిధుల విడుదల వ్యవసాయ, అనుబంద శాఖామాత్యులు తుమ్మల నాగేశ్వర రావు, ఉద్యానవన శాఖ సంచాలకులు కె.అశోక్ రెడ్డి, ఆయిల్ పామ్ రైతుల అభ్యున్నతికి ఆయిల్ పామ్ సాగుకు సంబంధించి రాయితీ నిధులు రైతుల బ్యాంకు ఖాతాలలో నేరుగా జమ చేయుటకు రాష్ట్ర వ్యాప్తంగా రూ.1621.28 లక్షల నిధులు విడుదల చేశారని జిల్లా ఉద్యానవన శాఖ అధికారి మరిఎన్న ఒక ప్రకటనలో తెలిపారు.

పెళ్లి పేరుతో నమ్మించి మోసం చేసిన వ్యక్తికి జైలు శిక్ష

నవతెలంగాణ-మహబూబాబాద్

యువతికి మాయమాటలు చెప్పి పెళ్లి చేసుకుంటానని మోసం చేసిన కారణంగా మనస్తాపానికి గురై పురుగుల మందు తాగి యువతీ ఆత్మ హత్య చేసుకున్న కేసులో నిందితుడికి పది సంవత్సరాల జైలు, రూ. 10,000/- జరిమానా విధిస్తూ జిల్లా జడ్జి పి. చంద్ర శేఖర ప్రసాద్ తీర్పును వెల్లడించారు. పూర్తి వివరాల ప్రకారం మహబూబాబాద్ పట్టణం సిగ్నల్ కాలనీ చెందిన మనబోతుల శిరీష అనే అమ్మాయిని అదే ప్రాంతానికి చెందిన శ్యామల కార్తీక్ అనే వ్యక్తి ప్రేమించి పెళ్లి చేసుకుంటానని నమ్మించి మాయమాటలు చెప్పి మోసం చేశారు దీంతో మనస్థాపాన్ని గురైన శిరీష కుర్ల మందు తాగి ఆత్మహత్య చేసుకుంది. ఈ ఘటనలో మృతురాలి తల్లి మణిభూతుల యశోద మానుకోట పోలీసులకు 2017 డిసెంబర్ 24న ఫిర్యాదు చేసింది. శ్యామల కార్తీక్ పై పోలీసులు కేసు నమోదు చేసి కోర్టుకు పంపించారు. జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ ఆదేశానుసారం కోర్టులో కేసు ట్రయల్ సమయంలో డిఎస్పీ తిరుపతి రావు సూచనలతో టౌన్ సి.ఐ దేవేందర్ పర్యవేక్షణలో కోర్ట్ డ్యూటీ ఆఫీసర్ భూక్యా రవీందర్ కోర్టులో సాక్ష్యం చెప్పే విధంగా సాక్షులను మోటివేట్ చేయడం జరిగింది. జిల్లా జడ్జి పి చంద్ర శేఖర ప్రసాద్ శ్యామల కార్తీక్ కు పది సంవత్సరాల జైలు శిక్ష రూ.పదివేలు జరిమానా విధిస్తూ తీర్పు వెల్లడించారు. నేరస్థుడికి జైలు శిక్ష పడడానికి పబ్లిక్ ప్రాసిక్యూటర్ సీహెచ్. వెంకటేశ్వర్లు , కోర్టు కానిస్టేబుల్ భూక్యా రవీందర్ లు సహకరించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ కేసు ఇన్వెస్టిగేషన్ అధికారులు అయిన అప్పటి ఎస్ఐలు నరసయ్య, రమేష్ బాబు, ప్రస్తుత ఎస్‌హెచ్‌వో దేవేందర్, పబ్లిక్ ప్రాసిక్యూటర్ వెంకటేశ్వర్లు ని, కోర్టు డ్యూటీ ఆఫీసర్ రవీందర్ ను జిల్లా ఎస్పీ అభినందించారు.

నాటు సారాపై అవగాహన సదస్సు



నవతెలంగాణ-గార్ల

ప్రభుత్వ నిషేధిత నాటు సారాను త్రాగి మరణానికి గురి కావద్దని ఎక్సైజ్ సీఐ చిరంజీవి అన్నారు.జిల్లా కలెక్టర్ అద్వైత్వ కుమార్ సింగ్ ఆదేశాల మేరకు మండలంలోని పినిరెడ్డిగూడెం గ్రామంలో వరంగల్ ఎన్ ఫోర్స్ మెంట్, జిల్లా ఎక్సైజ్ శాఖ ల ఆధ్వర్యంలో గురువారం నాటు సారా కేంద్రాల పై దాడులు నిర్వహించారు. ఈ సందర్భంగా నాటు సారా తయారీ చేస్తున్న బి.నరేష్ అనే వ్యక్తి పై కేసు నమోదు చేసినట్లు సిఐ చిరంజీవి తెలిపారు. అనంతరం గ్రామంలో నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన మాట్లాడుతూ నాటు సారా త్రాగడం వలన పలు అనారోగ్య సమస్యలు రావడంతో పాటు మరణించే అవకాశం ఎక్కువగా ఉందని చెప్పారు.నాటు సారా త్రాగడం వలన కుటుంబం లో గొడవలు, గ్రామాలలో అల్లర్లు చెలరేగే అవకాశం ఉందని చెప్పారు. నాటు సారా తయారీ చేసిన,అమ్మిన నిందితులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. నాటు సారా అమ్మిన,తయారీ చేసిన ఈ నెంబరు 8712659014 నెంబరు కు సమాచారం అందించాలని కోరారు. ఈ దాడులలో వరంగల్ ఎన్ ఫోర్స్ మెంట్ సిఐ నాగయ్య, డి టి ఎఫ్ సిఐ నిరజా,ఎస్సై అశోక్ కుమార్, చంద్రశేఖర్, కిరీటి,సిబ్బంది తదితరులు ఉన్నారు.

విద్యార్థులకు నులి పురుగుల మాత్రలు పంపిణీ

నవతెలంగాణ-గార్ల

దేశం లోని ప్రతీ బిడ్డను పురుగులు లేకుండా చూడడమే లక్ష్యంగా జాతీయ నులి పురుగుల నిర్మూలన దినోత్సవాన్ని నిర్వహిస్తున్నట్లు ముల్కనూరు పిహెచ్ సి వైద్య అధికారి సాయి లక్ష్మి అన్నారు. జాతీయ నులి పురుగుల నిర్మూలన దినోత్సవాన్ని పురస్కరించుకుని పిహెచ్ సి అధ్వర్యంలో గురువారం మండలంలోని వివిధ ప్రభుత్వ, ప్రయివేట్ పాఠశాలలో విద్యార్థుల కు,పలు గ్రామాలలో ని పిల్లలకు నులి పురుగుల మాత్రల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పేగు పురుగులు,సంబంధిత వ్యాధుల భారాన్ని తగ్గించడానికి 1-19 సంవత్సరాల పిల్లలకు నులి పురుగుల మాత్రలు వేస్తున్నట్లు తెలిపారు. మండలంలో మొత్తం 8307 మంది పిల్లలకు గాను 7425 మందికి పిల్లలకు నులి పురుగుల నిర్మూలన మాత్రలు పంపిణీ చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమం లో అధికారులు, సిబ్బంది సక్కుబాయి, ఇస్మాయిల్, శ్రీ హరి, రాధాకష్ణ, ఆశ్రమ పాఠశాల హెచ్ యం డి.కోటేశ్వరి,ఏ ఎన్ యంలు,ఆశాలు తదితరులు ఉన్నారు.

ఘనంగా జాతీయ నూలి పురుగుల నిర్మూలన దినోత్సవం

నవతెలంగాణ-నెల్లికుదురు

మండల కేంద్రంలోని స్థానిక ప్రథమిక ఆరోగ్య కేంద్రంలో జాతీయ నూలి పురుగుల నిర్మూలన దినోత్సవం ఘనంగా నిర్వహించినట్లు ఎంపీడీవో బాలరాజు స్థానిక వైద్యాధికారి డాక్టర్ వంశీకృష్ణ ఎంపీటీసీ వెన్నాకుల వాణి శ్రీనివాస్, మండల కేంద్ర గ్రామ స్పెషల్ ఆఫీసర్ ఎం పి ఓ బండారూ పార్థసారధి తెలిపారు. గురువారము మండల కేంద్రంలోని పి హెచ్ సి లొ సమవేశం నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 19 సంవత్సరాల లోపు ఉన్న బాల బాలికలకు ఆల్బెండజల్ మాత్రలను తప్పకుండా విద్యార్థిని విద్యార్థులకు వహించాలని అన్నారు ఈ మాత్రలు వేయించడం వల్ల పిల్లలు ఆరోగ్యవంతులుగా ఉంటారని విడుదల ఉంటుందని అన్నారు ఈ మాత్రలు వేసుకున్నట్లయితే కడుపులో ఉన్నటువంటి నూలు పురుగులు బయటికి వెళ్లి విద్యార్థులు మానసికంగా శరీరకంగా ఉత్సాహంతో ఉండి వారు విద్యపై ప్రత్యేక శ్రద్ధ చూపుతారని అన్నారు ప్రతి పాఠశాల చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు హాస్టల్లో ఉంటున్న విద్యార్థిని విద్యార్థులకు తప్పకుండా వేయించే కార్యక్రమం తీసుకుంటున్నామని అన్నారు దీనికి ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు ఈ కార్యక్రమంలో ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె శ్రీనివాస్ రెడ్డి హెచ్ ఈ ఓ వెంకటేశ్వర్లు పంచాయతీ కార్యదర్శి కోచర్ల వెంకటేశ్వర్లు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

అన్నారం బ్యారేజ్, కన్నెపల్లి పంప్‌హౌస్‌లను పరిశీలన

నవతెలంగాణ-మహాదేవపూర్



కాళేశ్వరం-అన్నారం బ్యారేజ్, కన్నెపల్లి పంప్‌హౌస్‌ను గురువారం ట్రెయినీ ఐఏఎస్ అధికారులు సందర్శించారు. మర్రి చెన్నారెడ్డి మానవవరుల అభివృద్ధి సంస్థ డైరెక్టర్ జనరల్ శశాంక్ గోయల్ ఆధ్వర్యంలో కోర్స్ డైరెక్టర్ ఉషారాణి సూచనల మేరకు నోడల్ అధికారి పెద్దబోయిన శ్రీనివాస్ ఆధ్వర్యంలో 7గురు శిక్షణలో ఉన్న 2023 బ్యాచ్ ఐఎస్ అధికారులు ఈశ్వర సత్యసాయి, దుర్గమనోజ్, గరిమ కాళేశ్వరం ఆలయాన్ని సందర్శించారు. అనంతరం శిక్షణలో భాగంగా కాళేశ్వరం-అన్నారం బ్యారుజీ, కన్నెపల్లి పంప్ హౌస్‌ని సందర్శించారు. ఈ కార్యక్రమంలో అన్నారం బ్యారేజ్ డీఈ రవిచంద్ర, ఇరిగేషన్ ఏఈ, జేఈలు, మహాదేవపూర్ ఇన్‌చార్జి తహసీల్దార్ కృష్ణ, ఆలయ ఈఓ మారుతి, హరిత హెూటల్ మేనేజర్ సురేష్, ఆర్ఐ జగన్మోహన్ రెడ్డి, జూనియర్ అసిస్టెంట్ రఘు పాల్గొన్నారు.



పనులను పూర్తి చేయాలి : జిల్లా కలెక్టర్

నవతెలంగాణ-భూపాలపల్లి

అమ్మ ఆదర్శ పాఠశాలల్లో చేపట్టిన మౌలిక సదుపాయాల కల్పన పనులను ఈ నెల 27 వరకు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. గురువారం ఐడీఓసీ కార్యాలయంలో అమ్మ ఆదర్శ పాఠశాలల్లో చేపట్టిన మరమ్మత్తు పనుల పురోగతిపై విద్యా, పంచాయతీరాజ్, గిరిజన ఇంజనీరింగ్, టీజీఈడబ్ల్యుఐడీసీ ఇంజనీరింగ్ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... జిల్లాలో 265 పాఠశాలల్లో మేజర్, మైనర్ మరమ్మత్తుల పనులు పర్యవేక్షణకు పంచాయతీరాజ్, గిరిజన, టీజీఈడబ్ల్యుఐడీసీ ఇంజనీరింగ్ శాఖలకు అప్పగించినట్లు తెలిపారు. పాఠశాలలు పునఃప్రారంభమై వారం రోజులు గడుస్తున్న ఇంకనూ పనులు పూర్తి కాకపోవడం పై అసంతృప్తి వ్యక్తం చేశారు. ముందస్తుగా 25 శాతం నిధులు మంజూరు చేశామని తెలిపారు. మరమ్మత్తులకు 14.21 కోట్ల రూపాయలకు పరిపాలనా పరమైన అనుమతులు మంజూరు చేశామని అన్నారు. ఇంకా ఎక్కడైన పనులు ప్రారంభించకుంటే ప్రారంభించాలని, పనుల ప్రగతిపై నివేదికలు అందచేయాలని ఆదేశించారు. అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, జిల్లా విద్యాశాఖ అధికారి రాంకుమార్, పిఆర్ ఈఈ దిలీప్, టిజిఈడబ్ల్యుఐడిసి ఈఈ నరేందర్‌రెడ్డి, గిరిజన సంక్షేమ ఇంజనీరింగ్ అధికారి వీరభద్రం, ఆయా శాఖల డిఈలు, ఏఈలు పాల్గొన్నారు.

ఆరోగ్యవంత సమాజం కోసం 'ఆల్బెండజోల్'

నవతెలంగాణ-గణపురం

ఆరోగ్యవంతమైన సమాజం కోసం ప్రతి ఒక్కరు తప్పని సరిగా 0-19 సంవత్సరాల వయస్సు వరకు నులి పురుగు నివారణ మాత్రలు వేసుకోవాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు. గురువారం మండలంలోని చెల్పూరు మండల పరిషత్ సెకండరీ, ప్రాథమిక పాఠశాలల్లో వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవంలో ఆయన పాల్గొని విద్యార్థులకు అల్బెండజోల్ మాత్రలను పంపిణీ చేశారు. అల్బెండజోల్ మాత్రలను అంగన్వాడీ, అన్ని ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలోని విద్యార్థులకు ఉచితంగా పంపిణీ చేస్తున్నట్టు తెలిపారు. నులిపురుగుల నివారణ వల్ల రక్త హీనత తగ్గి పోషణ మెరుగు పడుతుందని అన్నారు. ఈ ఒక్క రోజు కార్యక్రమంలో మిగిలినపోయిన పిల్లలకు ఈ నెల 27వ తేదీన మాపప్ డే నిర్వహించి మాత్రలు వేయనున్నట్లు తెలిపారు. అంతకు ముందు విద్యార్థులతో కలెక్టర్ ముఖాముఖి నిర్వహించారు. భవిష్యత్‌లో ఉన్నతంగా రాణించి ప్రజలకు సేవలు అందించాలని సూచించారు. జిల్లా వైద్యాధికారి డాక్టర్ మధుసూదన్, ఉప వైద్యాధికారి డా కొమురయ్య, ప్రోగ్రాం అధికారి డా పవన్ కుమార్, ఎంపిపి రజిత, ఎంపీటీసీ సుధర్మ మలహలరావు, ప్రధానోపాధ్యాయుడు లక్ష్మారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

బాధితులకు అండగా మంత్రి శ్రీధర్ బాబ

రూ.2.50 లక్షల ఎల్ఓసీ అందజేత



నవతెలంగాణ-మల్హర్‌రావు

మంథని నియోజకవర్గంలో అనారోగ్యంతో బాధపడుతున్న నిరుపేద బాధిత కుటుంబాలకు తెలంగాణ రాష్ట్ర ఐటి,పరిశ్రమల, శాసనసభ వ్యవహారాల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు పలువురికి అండగా నిలుస్తున్నారు. అనారోగ్యంతో బాధపడుతూ వైద్యం చేయించుకోలేని పరిస్థితుల్లో ఉన్న పేదలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా ఎల్ఓసిలు ఇప్పిస్తూ పేదలకు భరోసా కల్పిస్తున్నారు. ఈ క్రమంలో కాటారం మండలంలోని ఇప్పలగూడెం గ్రామానికి దుర్గం దేవపాల అనారోగ్యంతో బాధపడుతున్నాడు. విషయం తెలుసుకున్న మంత్రి రూ.2.50 లక్షల ఎల్ఓుని మంజూరు చేయించి మంత్రి ఆసుపత్రి సహాయకుడి ద్వారా హైదరాబాద్ లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో అందజేశారు.

ఓసీ త్రీ ప్రాజెక్టును ట్రెయినీ కలెక్టర్ల సందర్శన



నవతెలంగాణ-గణపురం

మండలంలోని ధర్మరావుపేట శివారులో ఉన్న సింగరేణి ఓసి త్రీ ప్రాజెక్టు ను గురువారం 7 గురు ట్రెయినీ కలెక్టర్లు బృందం పరిశీలించింది. వారికి ప్రాజెక్టు ఆఫీసర్ బిక్షమయ్య. ఎస్టేట్ ఆఫీసర్ కార్తీక్ .వారికి ప్రాజెక్టు విషయాన్ని వివరించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ మురళీధర్, ఎమ్మార్వైలు దేవేందర్, రహమత్ పాషా తదితరులు పాల్గొన్నారు.

అల్బెండ జోల్ మాత్రలు పంపిణీ

నవతెలంగాణ-మహాదేవపూర్



జాతీయ నులిపురుగుల నిర్మూళన దినోత్సవం సందర్భంగా మహాదే వపూర్ మండలకేంద్రంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో గురువారం ఎంపీపీ బాన్సోడ రాణిబాయి, జెడ్పీటీసీ గుడాల అరుణ, ప్రోగ్రాం అధికారిని డాక్టర్ ఉమాదేవి, మెడికల్ ఆఫీసర్ డాక్టర్ సుస్మిత, హెడ్ మాస్టర్ సరిత ఆధ్వర్యంలో విద్యార్థులకు అల్బెండజోల్ మాత్రలు పంపిణీ చేశారు. ఎన్‌సీవీబీడీసీ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ ఉమాదేవి మాట్లాడుతూ 1-19 సంవత్సరాలు నిండిన పిల్లందరికి అల్బెండజోఖం మాత్రలు అందజేస్తున్నామన్నారు. విద్యార్థులు వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రత పాటించాలన్నారు. డాక్టర్ దీప్తి, డాక్టర్ రవి,హెల్త్ సూపర్వైజర్ సమ్ము, హెల్త్ అసిస్టెంట్ అడప రాజరమణయ్య, ఏఎన్ఎంలు హేమలత, వెంకటమ్మ, ఉపాధ్యాయులు మధు, శ్రీనివాస్, పాష, పూర్ణిమ, సరిత, తదితరులు పాల్గొన్నారు.

నీట్ ప్రవేశ పరీక్ష పేపర్ లీకేజీ దోషులను శిక్షించాలి

- సీపీఐ(ఎం) జిల్లా నాయకులు
- జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్‌లో ధర్నా

నవతెలంగాణ-భూపాలపల్లి





నీట్ ప్రవేశ పరీక్ష పేపర్ లీకేజీ దోషులను శిక్షించి 24 లక్షలమంది విద్యార్థులకు న్యాయం చేయాలని సీపీఐ(ఎం) జిల్లా నాయకులు డిమాండ్ చేశారు. గురువారం జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్‌లో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఐ(ఎం) జిల్లా నాయకులు వెలిశెట్టి రాజయ్య, ఆతుకూరి శ్రీకాంత్, ఆకుదారి రమేష్, గడప శేఖర్, వంగాల విజయ లక్ష్మి, నవీన్, మల్లేశ్వరి మాట్లాడుతూ... ఓవైపు మార్కుల గందరగోళం, మరోవైపు పేపర్ లీకేజీలు జరుగుతుంటే కేంద్ర ప్రభుత్వం పట్టించుకోకపోవడం లేదన్నారు. పేపర్ లీకేజీలు చేస్తున్న వారిపై విచారణ చేపట్టి దోషులను తక్షణమే శిక్షించాలని అన్నారు. కష్టపడి చదివిన విద్యార్థులకు నష్టం జరగకుండా చూడాల్సిన కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించడం బాధాకరం అన్నారు. బీహార్ గుజరాత్‌లో పేపర్ లీకేజీ అంటున్న వార్త ప్రసారాలు అవుతున్న ఇప్పటివరకు కేంద్ర ప్రభుత్వం స్పందించకపోవడం విడ్డూరంగా ఉందని అన్నారు. ఎప్పుడు లేని విధంగా నీట్ ఎగ్జామ్‌లో ఏకంగా 67 మందికి ఫస్ట్ ర్యాంకు రావడం అనుమానాలకు తావిస్తోందని అన్నారు. ఒకే సెంటర్ నుంచి 8 మంది విద్యార్థులు ఏకంగా 720 మార్కులు సాధించడం చూస్తే పేపర్ లీకేజీ వ్యవహారం ఏ స్థాయిలో జరిగిందో అర్థం అవుతుందన్నారు. ఈ ఘటనకు కారకులైన వారిపై కఠినమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. రవికుమార్, గట్టయ్య, ధనుంజయ్య, స్వరూప, రాజేందర్, కోమల, శారద అఫ్సానా తదితరులు పాల్గొన్నారు.

సమగ్ర విచారణ జరపాలి : తుమ్మల వెంకట్‌రెడ్డి

ములుగు : నీట్ పరీక్షల అవకతవకలపై సుప్రీంకోర్టు న్యాయమూర్తితో విచారణ జరిపించాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి తుమ్మల వెంకటరెడ్డి డిమాండ్ చేశారు. గురువారం జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా కార్యక్రమం నిర్వహించారు. అనంతరం జిల్లా అదనపు కలెక్టర్ మహేందర్‌జీకి వినతి పత్రం అందజేసి ఆయన మాట్లాడారు. 2024 మే 5న నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ ఎన్‌ఏటి ఆధ్వర్యంలో 4750 కేంద్రాలలో 24 లక్షల మంది వైద్య విద్యార్థులు పరీక్షలు హాజరయ్యారన్నారు. మే 4న బీహార్ రాష్ట్రంలో పాట్నా లో విద్యార్థి ఒకరికి 30 లక్షలు నుండి 45 లక్షలు తీసుకొని పేపర్ లీక్ చేసినట్లు ఆరోపణలు వచ్చాయన్నారు. ఈ విషయంలో 13 మందిని పోలీసులు అరెస్టు చేసి దర్యాప్తు చేస్తున్నారని, గుజరాత్ రాష్ట్రంలో ఫారిన్ ఎడ్యుకేషన్ కన్సల్టెన్సీ అధినేత పురుషోత్తం రాయి, తుషార్ బట్టలే ఉపాధ్యాయ సహకారంతో అక్కడ కూడా పేపరు లీకేజ్ అయినట్లు వార్తలు వస్తున్నాయన్నారు. ఇక్కడ పది లక్షలు తీసుకున్నట్టు వార్తలు వచ్చాయన్నారు. అసలు నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ మీద కూడా అనుమానాలు వ్యక్తం అవుతున్నాయన్నారు. వాస్తవంగా నీట్ ఎగ్జామ్ అయిపోయిన తర్వాత పది రోజులకు కీ విడుదల చేస్తారు కానీ నెల రోజుల దాకా కీ విడుదల చేయలేదన్నారు. విద్యార్థులకు అభ్యంతరాలు చెప్పడం కోసం అవకాశం లేకుండా చేశారన్నారు. నీట్ ఫలితాలు పార్లమెంట్ ఎన్నికల ఫలితాలు ఒకేసారి రావడంతో అనుమానాలకు దారి తీస్తున్నదని అన్నారు. పది సంవత్సరాల నుండి ఫస్ట్ ర్యాంకు ఇద్దరు ముగ్గురికి మాత్రమే వచ్చేదని, ఈ సంవత్సరం 69 మంది విద్యార్థులకు 720 మార్కులు రావడం గమనార్హం అన్నారు. కేంద్ర ప్రభుత్వం వెంటనే సుప్రీంకోర్టు న్యాయమూర్తితో విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. లేదంటే దశలవారి పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. పార్టీ జిల్లా కమిటీ సభ్యుడు ఎండీ గఫూర్ పాషా, పార్టీ మండల కమిటీ సభ్యులు కొర్ర రాజు, రత్నం ప్రవీణ్, డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి , ఎంసిపిఐ జిల్లా నాయకులు చంద్రయ్య, రైతు కూలీ సంఘం జిల్లా నాయకుడు బానోతు నరసింహ, రాజు, జన్ను దేవేందర్, ఎండి సద్దాం, రాజన్న, గుండు సత్యనారాయణ, గుండు రామస్వామి, తదితరులు పాల్గొన్నారు.

నీడకోసం ఆదివాసీల పోరు

- పేదల ఇంటి స్థల పోరాటానికి అండగా సీపీఐ(ఎం)
- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బీ రెడ్డి సాంబశివ, గ్యానం వాసు

నవతెలంగాణ-వెంకటాపురం



ఆదివాసీ గిరిజనులు నిలువ నీడకోసం(ఇంటి స్థలం కోసం) చేస్తున్న పోరాటానికి సీపీఐ(ఎం) అండగా ఉంటుందని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బీ రెడ్డి సాంబశివ, గ్యానం వాసు హామీని ఇచ్చారు. మండల పరిధిలోని బొదాపురం గ్రామములో ఉన్న ప్రభుత్వ స్థలంలో సీపీఐ(ఎం) ఆలుభాక జోన్ కమిటీ ఆధ్వర్యంలో ఆదివాసీలు ఇంటి స్థలాల కోసం పాకలు వేశారు. ఈ ప్రాంతాన్ని సీపీఐ(ఎం) బృందం గురువారం పరిశీలించింది. పేదలన్యాయ పోరాటానికి పూర్తిస్థాయిలో అండగా ఉంటామని సీపీఐ(ఎం) నాయకులు అదీవాసీలకు హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బీరెడ్డి సాంబశివ, గ్యానం వాసు మాట్లాడుతూ... ప్రభుత్వ స్థలంలో కొందరు అన్యాక్రాంతం చేయాలని ప్రయత్నిస్తున్నారని, ఈ విషయాన్ని పలు మార్లు రెవెన్యూశాఖ అధికారులకు వినతిపత్రాలు అందజేశామన్నారు. ఆస్థలం ఇంటి స్థలం లేని ఆదివాసీలకు కేటాయించాలని వివరించారు. కానీ ఒక రెవెన్యూశాఖ ఉద్యోగే ఆ స్థలం కబ్జా చేయాలని చూస్తుంటే అతనిపై చర్యలు తీసుకోకుండా అతనికే రెవెన్యూశాఖ అధికారులు సహకారం అందిస్తున్నారని ఆరోపించారు. అందుకే నిలువ నీడ లేని ఆదివాసీలు ఈ ప్రభుత్వ స్థలంలో ఇంటి నిర్మాణం కోసం గుడిసెలు వేశారని అన్నారు. సీపీఐ(ఎం) మండల కార్యదర్శి కుమ్మరి శ్రీను, నాయకులు పాండా శ్రీను, కృష్ణ, తోటపల్లి రాము, తదితరులు పాల్గొన్నారు.

నాసిరకంగా జాతీయ రహదారి విస్తరణ పనులు

- గుత్తే దారుపై చర్యలు తీసుకోవాలి : సీపీఐ(ఎం)

నవతెలంగాణ-వాజేడు



వాజేడు మండలంలో 163 జాతీయ రహదారి విస్తరణ పనులు నాసిరకంగా జరుగుతున్నాయని, గుంతలు ఏర్పడి వాహనదారులు ప్రమాదాల బారిన పడుతున్నారని, ప్రభుత్వ అధికారులు పట్టించుకోవటం లేదని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బీరెడ్డి సాంబశివ అన్నారు.గురువారం స్థానికంగా నిర్వహించిన పార్టీ జనరల్ బాడీ సమావేశంలో సాంబశివ మాట్లాడారు. పాయబట్ల, సుందరయ్య కాలనీ, గుమ్మడిదొడ్డి, చీకుపల్లి, నల్లవాగు బ్రిడ్జ్, టేకులగూడెం గ్రామాలలో జాతీయ రహదారిపై గుంతలు ఏర్పడ్డాయని, మర్మతులు చేయడంలో అధికారులు అలసత్వం ప్రదర్శిస్తున్నారని అన్నారు. పెదగొల్లగూడెంలో చేపట్టిన పనులు నాసిరకంగా ఉన్నాయని, దీంతో రోడ్డు కుంగిపోయి గుంతలు పడ్డాయని అన్నారు. పర్యవేక్షణ లేకపోవటంతో గుత్తేదారు ఇష్టారాజ్యంగా విస్తరణ పనులు చేపట్టాడని అన్నారు. జగన్నాధపురం వై జెంక్షన్ దగ్గర విద్యుత్ లైట్స్ లేకపోవటంతో రాత్రి సమయంలో ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. బస్టాండ్ ప్రాంతాల్లో అయినా వీధి దీపాలు లేకపోవటం సరైంది కాదని అన్నారు. ఇప్పటికైనా జాతీయ రహదారి అధికారులు ప్రభుత్వం స్పందించి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో పార్టీ మండల కార్యదర్శి కొప్పుల రఘుపతి రావు, నాయకులు గుగ్గిళ్ల దేవయ్య, బచ్చల కష్ణబాబు, జెజ్జరీ దామోదర్, తోలేం ముతయ్య, పెదం రమాదేవి, బచ్చల సోమ్య, పూనెం కష్ణబాబు, కుర్సం ప్రవీణ్, శాంతకుమారి, నరేష్ మధు పాల్గొన్నారు..

చర్యలు తీసుకోవాలి : సీపీఐ

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

నీట్ పరీక్ష లీకేజీ బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని సీపీఐ పట్టణ కార్యదర్శి సోతుకు ప్రవీణ్ కుమార్ డిమాండ్ చేశారు. గురువారం జిల్లా కేంద్రంలోని కొమురయ్య భవనం నుండి ర్యాలీ నిర్వహించి అంబేద్కర్ సెంటర్ లో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ప్రవీణ్‌కుమార్ మాట్లాడుతూ... నీట్ పరీక్ష పేపర్ లీకేజీతో విద్యార్థులజీవితాలతో చెలగాటమాడిన వారిని కఠినంగా శిక్షించాలని కోరారు. నీట్ పరీక్ష పత్రాలను లీక్ చేయడం వల్లనే ఎన్నడూ లేని విధంగా 67 మంది విద్యార్థులకు టాప్ ర్యాంకులు వచ్చాయని అన్నారు. వెంటనే ఎన్‌టిఏను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. వైద్య విద్య ప్రవేశ పరీక్షను రాష్ట్రాలకు అప్పగించాలని కోరారు. దేశవ్యాప్తంగా విద్యార్థి సంఘాలు, రాజకీయ పార్టీలు,విద్యార్థుల తల్లిదండ్రులు పెద్ద ఎత్తున ఆందోళన పోరాటాలు నిర్వహిస్తుంటే ప్రధాని మోడీ మౌనం పాటించడం సిగ్గుచేటన్నారు. విద్యార్థులకు న్యాయం చేయకపోతే దేశవ్యాప్తంగా సమరశీల పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. అనంతరం ప్రధానమంత్రి నరేంద్ర మోడీ దిష్టిబొమ్మను దహనం చేస్తుండగా పోలీసులు అడ్డుకున్నారు. తోపులాట, ఉద్రిక్తతల నడుమ మోడీ దిష్టిబొమ్మను దహనం చేశారు. పార్టీ నాయకులు క్యాథరాజు సతీష్, నేరెళ్ల జోసఫ్, వేముల శ్రీకాంత్, గోనెల తిరుపతి, లోకి రమేష్, ఎండి యాకూబ్ పాషా, అయిలి శరత్, గోలి లావణ్య, నాగచందన, రజిత, మౌనిక, తదితరులు పాల్గొన్నారు.

పోషణ మెరుగవుతుంది : డాక్టర్ ఆశాజ్యోతి

నవతెలంగాణ-టేకుమట్ల

అల్బెండజోల్ మాత్రలు వేసుకోవడం వల్ల పిల్లలకు రక్తహీనత తగ్గి పోషణ మెరుగవుతుందని వెలిశాల ప్రాథమిక డాక్టర్ ఆశాజ్యోతి అన్నారు. గురువారం మండలంలోని వెలిశాల ప్రాథమిక ఆసుపత్రి డాక్టర్ ఆశాజ్యోతి ఆధ్వర్యంలో జాతీయ నులిపురుగుల నివారణ కార్యక్రమం నిర్వహించారు. వెలిశాల జడ్పీహెచ్ఎస్ హైస్కూల్, మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ ఆశ్రమ పాఠశాల లోని 0 నుండి 19 ఏండ్లలోపు విద్యార్థులకు అల్బెండజోల్ మాత్రలను పంపిణీ చేశారు. డాక్టర్ ఆశాజ్యోతి మాట్లాడుతూ... ప్రతి పాఠశాలలో, అంగన్వాడీ సెంటర్లలో అల్బెండజోల్ మాత్రలు అందిస్తున్నట్టు తెలిపారు. ఎంపీపీ రెడ్డి మల్లారెడ్డి, జెడ్పీటీసీ పులి తిరుపతిరెడ్డి, వెలిశాల గ్రామ మాజీ సర్పంచ్ చింతలపల్లి విజయ స్వామి రావు, ఎమ్మెల్‌హెచ్‌పి డాక్టర్ మధురిమ, హెచ్‌ఈఓ జమాలుద్దీన్, హెచ్ఏలు కష్ణారెడ్డి, సతీష్, ఏఎన్ఎం సంగీత రాజ్యలక్ష్మి, సునీత, ఆశా వర్కర్లు కోమల, కష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.

పోగొట్టుకున్న మొబైల్స్ అందజేత

నవతెలంగాణ-ఏటూరునాగారం ఐటీడీఏ

ఇద్దరి యువకులు ఏటూరు నాగారం మండల కేంద్రంలో రెండు మొబైల్స్ ని పోగొట్టుకోగా స్థానిక సీఐ శ్రీనివాస్ ఎస్ఐ తాజుద్దీన్లు మొబైల్ లను వారికి గురువారం అప్పగించారు. ఏటూరు నాగారం గ్రామానికి చెందిన రాము డిగ్రీ కాలేజ్ వద్ద తన మొబైల్‌ని పోగొట్టుకున్నాడు. అదేవిధంగా కన్నాయిగూడెం మండలం కంతనపల్లి గ్రామానికి చెందిన ఎం నాగేష్ స్రవంతి నర్సింగ్ హోమ్ హాస్పిటల్ వద్ద పోగొట్టుకున్నాడు. ఈ నెల 16న పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా సిఐ, ఎస్ఐలు మొబైల్‌లను రికవరీ చేసి బాధితులకు అప్పగించారు. మొబైల్ పోగొట్టుకుంటే ఈఎంఐ నెంబర్‌తో సహా ఫిర్యాదు చేయాలని తెలిపారు. గుర్తుతెలియని లారీ ఆటోను ఢీ, ఆటో డ్రైవర్‌కు తీవ్రగాయాలు

ఆటోను ఢీకొన్న లారీ.. వ్యక్తికి తీవ్ర గాయాలు

నవతెలంగాణ -తాడ్వాయి

గుర్తుతెలియని లారీ ఆటోను ఢీకొని డ్రైవర్ తీవ్ర గాయాల పాలైన సంఘటన ఒడ్డుగూడెం- బంధాల పరిధిలో చోటుచేసుకుంది. కుటుంబ సభ్యులు తెలిపి న వివరాల ప్రకారం.. మండలంలోని బంధాల గ్రామానికి చెందిన ఆదివాసీ యు వకుడు కురుసం తిరుపతి ఆటో కొనుక్కుని జీవనం సాగిస్తున్నాడు. గురువారం బంధాల గ్రామం నుండి పస్రాకు వెళ్తున్న క్రమంలో గుర్తు తెలియని లారీ అతి వేగంగా ఆటోను ఢీకోగా తిరుపతి తలకు తీవ్ర గాయం కాగా ములుగు ఏరియా ఆస్పత్రికి తరలించారు. తిరుపతి ఆరోగ్య పరిస్థితి విషమంగా ఉంది. కాగా భద్రాది కొత్తగూడెం జిల్లా గుండాల మండలం పోలీస్ స్టేషంలో ఫిర్యాదు చేశారు. కాగా అక్కడి నుండి పరారైన లారీ డ్రైవర్‌ను కాచినపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో పోలీసులు పట్టుకున్నట్టు సమాచారం.

'స్థూప నిర్మాణంలో భాగస్వామ్యం కావాలి'

నవతెలంగాణ-మంగపేట

మండల కేంద్రంలోని గంపోనిగూడెం క్రాస్ రోడ్డు వద్ద నిర్మించ తలపెట్టిన తెలంగాణ అమరవీరుల స్థూప నిర్మాణంలో ప్రజలందరూ భాగస్వాములు కావాలని బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కాకుల మర్రి లక్ష్మణ్ బాబు అన్నారు. గురువారం మండలానికి వచ్చిన ఆయన వివాదాస్పదంగా మారిన స్థూపం నిర్మాణ స్థల ప్రదేశాన్ని సందర్శించి మాట్లాడారు. మంగపేట మండల కేంద్రంలోని మరో కూడలిలో ఎన్టీఆర్ విగ్రహాన్ని ఏర్పాటు చేస్తే తాను కూడా భాగస్వామిని అవుతానని వెల్లడించాడు. బీఆర్ఎస్ మండల శాఖ అధ్యక్షుడు కుడుముల లక్ష్మీనారాయణ. తాటి కృష్ణ, చిట్టిమల్ల సమ్మయ్య, పీఏసీఎస్ చైర్మన్ తోట రమేష్, నూనె లింగయ్య, మల్లూరు హేమాచల లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం చైర్మన్ నూతల కంటి ముకుందం, కాకుల మర్రి ప్రదీప్ రావు, పీఏసీఎస్ డైరెక్టర్ సిద్ధంశెట్టి లక్ష్మణరావు పాల్గొన్నారు.

అధికారులు అప్రమత్తంగా ఉండాలి

జిల్లా కలెక్టర్ టీఎస్ దివాకర

నవతెలంగాణ-వెంకటాపురం

వర్షాకాలంలో ఏజెన్సీలో విధులు నిర్వహిస్తున్న అధికారులు అప్రమత్తంగా విధులు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ టీఎస్ దివాకర అధికారులను ఆదేశించారు. జిల్లా కలెక్టర్‌గా విధుల్లో చేరిన కలెక్టర్ ఏజన్సీలో తొలిసారిగా పర్యటించారు. గోదావరి ముంపు ప్రాంతాలైన కంకలవాగు, బల్లకట్టువాగు, పాలెంవాగు ప్రాంతాలను అధికరులతో కలిసి పరిశీలించారు. వర్షాకాలంలో అధికారులు తీసుకోవాల్సిన జాగ్రత్తల పై పలు ఆదేశాలు జారీ చేశారు. కంకల వాగు, బల్ల వాగు, పాలెం ప్రాజెక్ట్ పరిశీలించి వరద ఉధృతి, నీటి నిల్వ సామర్థ్యం తదితర అంశాలను మండల అధికారులను అడిగి తెలుసుకున్నారు. వరదల సమయంలో వాగులు ఉప్పొంగి రహదారులపై రాకపోకలకు ఆటంకం ఏర్పడితే పడవలు అందుబాటులో ఉండేలా చూసుకోవాలని ఆదేశించారు. గర్భిణీల వివరాలు ముందుగానే సేకరించి డెలివరీ సమయానికి ఆస్పత్రులకు తరలించేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. లోతట్టు ప్రాంతాల్లో ఉండే గ్రామస్తులను వెంటనే దగ్గర్లో ఉండే ఎత్తైన ప్రదేశాలకు తరలించాలని సూచించారు. గ్రామాలకు దగ్గరగా ప్రవహించే వాగులను నిరంతరం పరిశుభ్రంగా ఉండేలా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో వెంకటాపురం మండల ప్రత్యేక అధికారిని స్వర్ణ లత లేనిన, తహసిల్దార్ వరప్రసాద్, ఎంపీడీవో రాజేంద్రప్రసాద్, ఎంపిఓ హనుమంతరావు, మిషన్ భగీరథ డీఈ వెంకట సతీష్, ఏఈ శ్రీనివాస్‌రావు, వెంకటాపురం సీఐ కుమార్ పాల్గొన్నారు.

పారదర్శకంగా వివరాల నమోదు చేపట్టాలి

మిషన్ భగీరథ పథకం ద్వారా తాగు నీరు ప్రతి ఇంటికి అందుతున్నదా, నీరు తాగడానికి పనికి వస్తుందా, మురుగు నీరు సరఫరా జరుగుతున్నదా వివిధ అంశాలపై చేస్తున్న సర్వే పారదర్శకంగా చేయాలని సర్వే అధికారులను జిల్లా కలెక్టర్ టీఎస్ దివాకర హెచ్చరించారు. గురువారం మండలంలో జరుగుతున్న మిషన్ భగీరథ సర్వే ప్రక్రియను జిల్లా కలెక్టర్ ఆకస్మి కంగా తనిఖీ చేశారు. భగీరథ మొబైల్ అప్లికేషన్ సర్వేయర్‌తో మాట్లాడుతూ వివరాలు నమోదు చేసేటప్పుడు ఎలాంటి పొరపాట్లు జరగకుండా చూసుకోవాలన్నారు. మిషన్ భగీరథ నల్లాల పనితీరు, కుటుంబ సభ్యులకు సరిపడా నీరు వస్తున్నాయా లేదా అనే అంశాలను స్థానిక గ్రామస్తులను అడిగి తెలుసుకున్నారు. మండల ప్రత్యేక అధికారిని స్వర్ణలత లేనిన, తహసీల్దార్ వరప్రసాద్, ఎంపీడీవో రాజేంద్రప్రసాద్, ఎంపీఓ హనుమంతరావు, మిషన్ భగీరథ డీఈ వెంకట సతీష్, ఏఈ శ్రీనివాస్ రావు, తదితరులు పాల్గొన్నారు.

కరకట్ట పనులు ప్రారంభించాలి : జిల్లా కలెక్టర్

నవతెలంగాణ-మంగపేట

గోదావరి కరకట్ట నిర్మాణ పనులను తక్షణమే ప్రారంభించాలని నాణ్యత ప్రమాణాలు తగ్గకుండా చూసుకోవాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ ఇరిగేషన్ అధికారులను ఆదేశించారు. గురువారం మండల కేంద్రంలోని గోదావరి నది కరకట్టను జిల్లా కలెక్టర్ పరిశీలించి పనులు వేగంగా పూర్తి చేయాలని ఆదేశించారు. రూ.64 కోట్లతో 2.5 కిలోమీటర్ల మేర కరకట్టను నిర్మించనున్నట్లు తెలిపారు. కరకట్ట నిర్మాణం పూర్తి అయితే గోదావరి పరివాహక ప్రాంతంలో ఉన్న గ్రామలు సురక్షితంగా ఉంటాయన్నారు. కరకట్ట నిర్మాణంలో ఉపయోగించే ముడి సరుకు నాణ్యతను అధికారులు పరిశీలించాలని అన్నారు. కాంట్రాక్టర్లు, అధికారులు నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని అన్నారు. తహసిల్దార్ వీరస్వామి, ఇరిగేషన్ డీఈ రవికుమార్, ఏఈ వలి మహ్మద్ తదితరులు పాల్గొన్నారు.

నులి పురుగులను నిర్మూలిద్దాం : డీఎంహెచ్ఓ

నవతెలంగాణ - ములుగు

నులి పురుగులను నిర్మూలిద్దాం, పిల్లల ఆరోగ్యాన్ని కాపాడుదామని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి, డాక్టర్ అప్పయ్య పిలుపునిచ్చారు. ములుగు మండలం బండారుపల్లి తెలంగాణ మోడల్ స్కూల్‌లో నులిపురుగుల నిర్మూలన దినోత్సవ కార్యక్రమంను గురువారం ప్రారంభించారు. ఇందులో భాగంగా 19 సంవత్సరాల లోపు విద్యార్థులందరికీ ఆల్బెండజోల్ మాత్రలు వేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పిల్లల ఆరోగ్యంపై నులిపురుగుల ప్రభావంపై వివరించి ఆల్బెండజోల్ మాత్రలు వినియోగించుకోవాలని సూచించారు. జిల్లా ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ రణధీర్ మాట్లాడుతూ జిల్లాలో 611 అంగన్‌వాడీ సెంటర్లలో 13,349 మంది, ప్రభుత్వ, ప్రైవేటు స్కూళ్లలో 73,544 మంది లబ్ధిదారులు ఉన్నా రని, వారందరికీ ఆల్బెండజోల్ మాత్రలు పంపిణీ చేస్తున్నట్టు తెలిపారు. మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ శోభారాణి మాట్లాడుతూ నులిపురుగుల సంక్రమణ వల్ల విద్యార్థులలో చదువుపై ఆసక్తి తగ్గుతుందని అన్నారు. పోషకాహార లోపంతో వచ్చే అనీమియా లాంటి వ్యాధులు ఏర్పడతాయని, ప్రతి ఒక్క విద్యార్థి తప్పనిసరిగా ఆల్బెండజోల్ మాత్ర వేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాయని గూడెం పీహెచ్‌సీ వైద్యాధికారి ప్రసాద్, రాష్ట్రీయ బాల స్వస్త కార్యక్రమం వైద్యాధికారులు మల్లికార్జున్, శ్రీలత, కార్యాలయ సిబ్బంది డెమో తిరుపతయ్య, మానిటరింగ్ సూపర్వైజర్స్ సంపత్, దుర్గారావు, భాస్కర్, సంపత్రావు, డిపిఎంఓ సాంబయ్య ప్రాథమిక ఆరోగ్య కేంద్రం రాయని గూడెం వైద్య సిబ్బంది ఏఎన్ఎంలు, ఆశ కార్యకర్తలు, మోడల్ స్కూల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కలెక్టర్ స్పందనకు వందనం !

నవతెలంగాణ-తాడ్వాయి



అధికారులు అంటే కేవలం ఆదేశాలే కాదు. సామాజిక బాధ్యత అని నిరూపించారు ములుగు జిల్లా నూతన కలెక్టర్ ఆయన స్పందించిన తీరును అంతా శభాష్ అంటున్నారు. ములుగు జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ తాడ్వాయి మండలం సమస్యపై తక్షణమే స్పందించారు. గురువారం తాడ్వాయి గ్రామ సమీపంలో రహదారికి అడ్డంగా చెట్టు పడిపోవడం తో ప్రయాణికులు వాహనదారులు ఇబ్బందులు పడుతున్నా నేపథ్యంలో ఏటూరునాగారం నుంచి ములుగు వెళ్తున్నా జిల్లా కలెక్టర్ ఘటన స్థలం వద్దకు చేరుకొని వెంటనే ఫైర్ సిబ్బంది, స్థానిక పోలీస్ అధికారులతో ఫోన్‌లో మాట్లాడి చెట్టును తొలగించేలా చర్యలు తీసుకున్నారు. దీంతో రాకపోకలకు సుగమమం అయింది.ప్రయాణికులు కలెక్టర్‌కు ధన్యవాదాలు తెలిపారు.



విద్యా వ్యాపారాన్ని అరికట్టాలి

ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి కుమ్మరి సాగర్

నవతెలంగాణ-ములుగు

ములుగు జిల్లా వ్యాప్తంగా ఉన్న ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థలు విద్యా వ్యాపారానికి తెర లేపాయని, నిబంధనలకు విరుద్ధంగా నడుస్తూ విద్యాశాఖ ఉత్తర్వులను బేఖాతరు చేస్తున్నారని జిల్లాలో అలాంటి విద్యాసంస్థలపై కఠిన చర్యలు తీసుకోవాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి కుమ్మరి సాగర్ విద్యాశాఖ అధికారులను కోరారు. గురువారం రోజున ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో నిబంధనలు పాటించని ప్రయివేటు విద్యాసంస్థలను గుర్తించి,పర్మిషన్ లేకుండా నడుస్తున్న పాఠశాలలను సీజ్ చేయాలని,యూనిఫామ్ పుస్తకాల పేరుతో దోపిడీ చేస్తున్న స్కూళ్లపై చర్యలు తీసుకోవాలని కోరుతూ జిల్లా విద్యాధికారి కార్యాలయంలో డీఈవో పాణి కి వినతి పత్రం అందించారు.ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు అనుముల రాజకుమార్, మాతంగి మోహన్, దేవరాజ్, నవీన్, ప్రవీణ్ పాల్గొన్నారు.



ఆరోగ్య పరిరక్షణలో ముందుండాలి

డాక్టర్ యమున

నవతెలంగాణ-మంగపేట

వ్యాధుల బారిన పడకుండా ఆరోగ్యాన్ని రక్షించుకోవడంలో విద్యార్థులు ముందు వరసలో ఉండాలని చుంచుపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యురాలు డాక్టర్ యమున అన్నారు. జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా గురువారం మండలంలోని నరసింహసాగర్ జడ్పిహెచ్ పాఠశాల విద్యార్థులకు ఆల్బెండజోల్ 400ఎంజి మాత్రలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వైద్యురాలు యమునా మాట్లాడుతూ ఒకటి నుంచి 19ఏండ్ల వయసు గల పిల్లలందరికీ ఆల్బెండజోల్ మాత్రాలను వేయించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం రాంబాయి, పిహెచ్ఎన్ సారమ్మ, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

ఏటూరునాగారం ఐటీడీఏ : నులి పురుగుల నివారణకు అందరూ సహకరించాలని మిడ్ లెవెల్ హెల్త్ ప్రొవైడర్ వైద్యురాలు వజ్జ అనుష తెలిపారు. నులిపురుగుల నివారణలో భాగంగా గురువారం వైద్యురాలు మండల కేంద్రంలోని తీగలవాయి ఒకటి అంగన్వాడి కేంద్రాన్ని సందర్శించి చిన్నారులను పరీక్షించారు. అందరికీ ఆల్బెండజోల్ మాత్రలను వేయించారు. తల్లిదండ్రులు పిల్లల పట్ల శుద్ధ వహించి నులిపురుగుల మాత్రలను విధిగా వేయించాలన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ ఇరుస వడ్ల సరోజ ఆశా కార్యకర్త వినోద ఆయా రోజా చిన్నారుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

నూతన కలెక్టర్‌ను కలిసిన ఎంపీపీ

నవతెలంగాణ-టేకుమట్ల

జయశంకర్ భూపాలపల్లి జిల్లా నూతన కలెక్టర్‌గా బాధ్యతలు చేపట్టిన రాహుల్ శర్మను గురువారం స్థానిక ఎంపీపీ రెడ్డి మల్లారెడ్డి, కొండ్ర ఓదెలు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపినట్లు చెప్పారు.

వరదల వల్ల నష్టం కలుగకుండా చూడాలి

జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్

నవతెలంగాణ-ములుగు



అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేసి వరదల వల్ల నష్టం కలగకుండా చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ దివాకర ఎస్ అధికా రులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో వర్షాలు, వరదలపై తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అదనపు కలెక్టర్లు పి శ్రీజ, హెచ్. మహేందర్ జి, డిఎఫ్ఓ రాహుల్ కిషన్ జాదవ్‌లతో కలిసి వివిధ శాఖల జిల్లా అధికారులు, మండల ప్రత్యేక అధికారులు, తహసీల్దార్లు, ఎంపీడీవోలతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గత సంవత్సరం సాధారణ కంటే ఎక్కువ వర్షాలు కురవడం వల్ల వరదలు వల్ల నష్టం వాటిల్లిందని తెలిపారు. జిల్లాలో ఎక్కువ వాగులు, గోదావరినది ఉందని ఎగువ కురిసిన వర్షాలకు ఉధతంగా వరదలు సంభవిస్తాయని, జిల్లా యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని అధికారులను సూచించారు. మండలాల్లో మూడేండ్లుగా వర్ష పాతం నమోదైన ప్రాంతాలను గుర్తించి నివేదికలు తప్పులు లేకుండా తయారు చేయాలన్నారు. వరదలు సంభవించినప్పుడు యుద్ధ ప్రాతిపదికన చర్యలు చేపట్టే విధంగా సిద్ధంగా ఉండాలాన్నారు. గ్రామ స్థాయిలో మొబైల్ టీమ్ ను ఏర్పాటు చేయాలని, గ్రామాలలో వరద ఉధతికి కారణమయ్యే ప్రాంతాలు, గుర్తించాలని సూచించారు. గ్రామాలలో ఉన్న చెరువులు, కుంటల మత్తడీల వద్ద అడ్డంకులు లేకుండా చూడాలని అన్నారు. ఈ సమావేశంలో ఆర్‌డీఓ కె సత్య పాల్ రెడ్డి, అన్ని శాఖల జిల్లా అధికారులు, ఇరిగేషన్, నేషనల్ హైవే, ఆర్అండ్‌బి, పంచాయతీరాజ్, విద్యుత్ అధికారులు, తహసీల్దార్లు, ఎంపీడీవోలు, ఎంపిఓలు పాల్గొన్నారు.

సికిల్‌సెల్ వ్యాధిని నిర్మూలించాలి

నవతెలంగాణ-మహదేవ్‌పూర్

కేంద్ర, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సంయుక్తంగా సికిల్ సెల్ అనీమియా నిర్మూలించడానికి చేపట్టిన కార్యక్రమంలో పలిమెల, మహాదేవపూర్ మండలాల పరిధిలోని అంబటిపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో, జిల్లా పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో గురువారం విద్యార్థినీవిద్యార్థులకు డాక్టర్ రఘురామన్ సికిల్ సెల్ అనీమియా ఎలిమినేషన్‌పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఆదివాసి సముదాయాలకు చెందిన ప్రజల జీవితాల భద్రత కల్పించి సికిల్ సెల్ ఎనీమియర్ నుండి విముక్తితో పాటు ఈ వ్యాధి బారిన పడిన 2.5లక్షల మంది పిల్లలు కుటుంబాల జీవితాలను రక్షించాలని సంకల్పించారు. ఈ సికిల్ సెల్ వ్యాధి ముఖ్యంగా గిరిజన జనాభాలో ఎదురవుతున్న ఆరోగ్య సవాళ్లను పరిష్కరించడం ఈ మిషన్ ముఖ్య లక్ష్యమన్నారు.సికిల్ సెల్ వ్యాధి లేదా సికిల్ సెల్ అనిమల్ అనేది ఒక వంశానుగత రక్త రుగ్మత సాధారణంగా మనిషి రక్తంలోని ఎర్ర రక్త కణాలు గుండ్రని ఆకారంలో ఉంటాయి. ఈ కణాలు రక్తనాళాల ద్వారా శరీరమంతా ప్రయాణిస్తూ వివిధ అవయవాలకు ప్రాణవాయువుని(ఆక్సిజన్) సరఫరా చేస్తుంటాయి. అయితే కొంతమందిలో జన్యు సంబంధ మార్పుల వల్ల ఎర్ర రక్త కణాలు కొడవలి(సికిల్) ఆకారంలో మార్పు చెందుతాయి. సాధారణంగా రక్త కణాల జీవితకాలం 120 రోజులైతే, సికిల్ సెల్ రక్త కణాల జీవితకాలం 20-25 రోజులు మాత్రమే. ఉంటుందని తెలిపారు ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ మసుకలి హెల్త్ అసిస్టెంట్ సత్యనారాయణ ఏఎన్ఎంలు ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

జిల్లా కేంద్రంలో బస్సు డిపో ఏర్పాటు చేయాలి

ప్రజా సంఘాల జేఏసీ చైర్మన్ ముంజల బిక్షపతిగౌడ్

నవతెలంగాణ-ములుగు



ములుగు జిల్లా కేంద్రంలోనే బస్సు డిపో ఏర్పాటు చేయాలని ప్రజా సంఘాల జేఏసీ చైర్మన్ ముంజల బిక్షపతి గౌడ్ అన్నారు. జిల్లా కేంద్రం అయినా కూడా బస్సు డిపో ఏర్పాటు కాలేదని, ప్రక్క ప్రాంతాలైన నర్సంపేట, భూపాలపల్లి, పరకాల ప్రాంతాలలో బస్సు డిపోలు ఉన్నాయని,ములుగు జిల్లా కేంద్రంలో బస్సు డిపో ఏర్పాటు చేయాలని ఎన్నో ఉద్యమాలు నిర్వ హించినా గత ప్రభుత్వాలు పట్టించుకోలేదని ఆరోపించారు. హనుమకొండ నుండి మణుగూరు వరకు బస్సు డిపోలేదని ములుగు జిల్లా కేంద్రంలో బస్సు డిపో ఏర్పాటు చేస్తూ ఏటూర్ నగరంలో మినీ బస్సు డిపో ఏర్పాటు చేయాలని అన్నారు. మల్లంపల్లి మండలం ఏర్పాటు చేయాలని, గిరిజన యూనివర్సిటీ పనులు ప్రారంభించాలని, వైటిసి భవనంలో తరగతులు ప్రారంభించాలని కోరారు. రాజుపేట మండలం ఏర్పాటు చేయాలని ఏటూరు నాగారం రెవెన్యూ డివిజన్ చేయాలని కమలాపూర్ ఫ్యాక్టరీ తెరిపించాలని కోరారు. ములుగు జిల్లాలో ఇందిరమ్మ ఇండ్లు అర్హులైన వారికి ప్రతి ఒక్కరికి ఇవ్వాలని, గుడిసెలు వేసుకున్న ప్రతి ఒక్కరికి ఇంటి స్థలం ఇవ్వాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే ములుగు జిల్లాకు సమ్మక్క సారక్క నామకరణం చేస్తానని హామీ ఇవ్వడం జరిగినదని ములుగు ప్రాంత సమస్యలను పరిష్కరించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నామని ముంజాల ముక్షపతిగౌడ్ తెలిపారు.

మహిళా కానిస్టేబుల్‌కు పుట్ట మధు క్షమాపణలు చెప్పాలి

నవతెలంగాణ-మహదేవ్‌పూర్

లైంగిక వేధింపులకు గురైె కానిస్టేబుల్‌కు మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు వెంటనే క్షమాపణ చెప్పాలని కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షుడు లేతకారి రాజబాబు డిమాండ్ చేశారు. పుట్ట మధు అధికారంలోవుండగానే లైంగిక ఆరోపణలు ఎదుర్కొంటున్న ఎస్సైని రెబ్బనా నుంచి మహదేవ్‌పూర్ టూటౌన్ ఎస్సైగా తీసుకురావడం నిజం కాదా అని ప్రశ్నించారు. మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు పాలనలో మహిళలకు పూర్తి స్థాయిలో రక్షణ కల్పించి వాళ్ల హక్కులను తప్పకుండా అమలు చేసి తిరుతారని దీమా వ్యక్తం చేశారు. ఇలాంటి సంఘటనలు మరొక్క సారి పునవతం కాకుండా కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు. ప్రభుత్వంపై బురద జల్లే కార్యక్రమలు చేస్తే కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు.

మృతుల కుటుంబాలకు పరామర్శ

నవతెలంగాణ-మంగపేట

ఇటీవల గుండెపోటుతో మరణించిన మండలంలోని కమలాపురం, రాజుపేట గ్రామాలకు చెందిన బండారి నరసమ్మ, అనుముల అప్పిరెడ్డి కుటుంబాలను గురువారం బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కాకులమర్రి లక్ష్మణ్ బాబు పరామర్శించారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట బీఆర్ఎస్ మండల శాక అధ్యక్షుడు కుదుముల లక్ష్మి నారాయణ, పిఎసిఎస్ చైర్మన్ తోట రమేష్ ,జిల్లా నాయకులు తుమ్మ మల్లారెడ్డి, కాకులమర్రి ప్రదీప్‌రావు, తాటి కష్ణ, కూర్బన్ అలీ, కర్రీ శ్యాంబాబు, మండల ప్రధాన కార్యదర్శి గుండేటి రాజుయాదవ్, పిఏసిఎస్ వైస్ చైర్మన్ నరేందర్ పాల్గొన్నారు.

ములుగు సీఐని కలిసిన కాంగ్రెస్ నాయకులు

నవతెలంగాణ-ములుగు

ములుగు నూతన సీఐగా బాధ్యతలు తీసుకున్న శంకర్‌ను కాంగ్రెస్ పార్టీ నాయకులు గురువారం మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి పూల బొకే ఇచ్చి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా యూత్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు భానోత్ రవిచందర్, ములుగు మండల పార్టీ అధ్యక్షుడు ఎండి చాంద్ పాషా, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ నల్లెల్ల భరత్, యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి జక్కుల రేవంత్ యాదవ్, ములుగు ఎంపీటీసీ మావురాపు తిరుపతి రెడ్డి, పిఎసిఎస్ ఛైర్మెన్ బొక్కా సత్తి రెడ్డి, డైరెక్టర్ మర్రి రాజు, యూత్ కాంగ్రెస్ జిల్లా అధికార ప్రతినిధి సుమన్ రెడ్డి, అంగోత్ వంశి, ములుగు పట్టణ కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ ఎల్లవుల అశోక్, పట్టణ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు అభినయ్ చారి, యూత్ కాంగ్రెస్ నాయకులు నేపాల్‌రావు, రాజేందర్, శివ, అనిల్ పాల్గొని సీఐకి శుభాకాంక్షలు తెలిపారు.

మృతుడి కుటుంబానికి ఆర్థికసాయం

నవతెలంగాణ-ములుగు

మండలంలోని కాసీందేవిపేటలో ఇటీవల అనారోగ్యంతో మరణించిన రాజం రమేష్ కుటుంబాన్ని మాజీ సర్పంచ్, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి అహ్మద్‌పాషా పరామర్శించి, వారికి అండగా ఉంటామని హామీ ఇచ్చారు.ఈ సందర్భంగా బాధిత కుటుంబ సబ్యులకు 50కిలోల బియ్యం, రూ.2వేల నగదు ఆర్థికసాయం అందజేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షులు ఎన్నిళ్ల ప్రదీప్, ప్రవీణ్ ఎన్నిళ్ల ప్రవీణ్, వాంకుడోత్ వీరస్వామి పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
హనుమకొండ
శుక్రవారం | జూన్ 21, 2024 | www.navatelangana.com

ఏకశిలలో ముందస్తు అంతర్జాతీయ యోగ దినోత్సవం



నవతెలంగాణ-ఐనవోలు

ఐనవోలు మండలం, ఖమ్మం హైవేలోని ఏకశిల సీబీఎస్ఈ అండ్ స్టేట్ స్కూల్స్‌లో ముందస్తుగా అంతర్జాతీయ యోగ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించినట్లు ప్రిన్సిపాల్ ఎండి.బాబా తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఏకశిల విద్యా సంస్థల చైర్మన్ డాక్టర్ గౌరు తిరుపతి రెడ్డి మాట్లాడుతూ మనసు, శరీరాన్ని ఏకం చేసి, జ్ఞాపకశక్తిని, సహనాన్ని, ఏకాగ్రతతో పని వేగాన్ని పెంచేందుకు ఒక ఉత్తమ సంపూర్ణ, ప్రశాంత జీవితాన్ని యోగా ప్రసాదిస్తుందన్నారు. చిన్నా, పెద్దతేడా లేకుండా ప్రతి రోజూ యోగా చేయాలన్నారు. అనంతరం ఏకశిల పాఠశాల సహజ యోగ సాధకులు గుండా కిషోర్ పాఠశాల విద్యార్థులతో యోగముద్రలు, యోగాసనాలు, ధ్యానం ప్రదర్శించారు. అనంతరం వైస్ ప్రిన్సిపాల్ కూనూరు రవికిరణ్ మాట్లాడుతూ గతంలో తాను యోగ సాధకుడిగా ఉన్నానని, ఆనాటి యోగ సాధన నేడు తన ఆరోగ్యానికి రక్ష అని చెప్పారు. ఈ కార్యక్రమంలో పాఠశాల స్టాఫ్ ఇన్‌చార్జీలు, ఉపాధ్యాయులు నరేష్, రవీందర్ పాల్గొన్నారు.

కిట్స్ అసిస్టెంట్ ప్రొఫెసర్ షేక్ మునావర్‌కి డాక్టరేట్



నవతెలంగాణ-హసన్‌పర్తి

మండలంలోని ఎర్రగట్టుగుట్ట కిట్స్ ఇంజనీరింగ్ కళాశాల సీఎస్ఈ విభాగపు అసిస్టెంట్ ప్రొఫెసర్ షేక్ మునావర్‌కి చిదంబరంలోని అన్నామలై విశ్వవిద్యాలయం డాక్టరేట్ ప్రకటించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ డాక్టర్ కె.అశోక్‌రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా కళాశాల ఆవరణలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ షేక్ మునావర్ "డీప్ లెర్నింగ్ మోడల్స్ యూజింగ్ కార్డియోవాస్క్యులర్ డిజార్డర్స్ రిస్క్ ప్రిడిక్షన్" అనే థీసిస్‌ను సమర్పించారని తెలిపారు. అతను చిదంబరం అన్నామలై విశ్వవిద్యాలయం కంప్యూటర్ సైన్స్, ఇంజనీరింగ్ విభాగం ప్రొఫెసర్ డాక్టర్ ఎ.గీత, సీఎంఆర్ టెక్నికల్ క్యాంపస్ హైదరాబాద్ సీఎస్ఈ డేటా సైన్స్ హెడ్ ప్రొఫెసర్ డాక్టర్ కొండా శ్రీనివాస్ సంయుక్త పర్యవేక్షణలో తన పరిశోధనను విజయవంతంగా కొనసాగించారని తెలిపారు. తన పరిశోధనలో షేక్‌మునావర్ గుండెలయ రుగ్మతల నిర్ధారణ, చికిత్సలో అరిథ్మియా వర్గీకరణ కీలకమైన పని అని తెలిపారు. ఈసీజీ సిగ్నల్‌లను వివిధ అరిథ్మియా వర్గాలుగా ఖచ్చితంగా వర్గీకరించడం తన పరిశోధన లక్ష్యంమన్నారు. ఆటోమేటెడ్ అరిథ్మియా వర్గీకరణ ఈసీజీ సిగ్నల్స్ మాన్యువల్ విశ్లేషణ అవసరాన్ని తొలగించడం ద్వారా ఆరోగ్య సంరక్షణ ఖర్చును తగ్గించడంలో సహాయపడుతుందన్నారు. పరిశోధనా ప్రయాణంలో షేక్ మునవర్‌ప్రఖ్యాత అంతర్జాతీయ పత్రికలలో మూడు సాంకేతిక పత్రాలను ప్రచురించడం అభినందనీయమన్నారు.

ఈ సందర్భంగా కిట్స్ కళాశాల చైర్మెన్ కెప్టెన్ వి.లక్ష్మీకాంతరావు, కోశాధికారి పి.నారాయణరెడ్డి, అదనపు కార్యదర్శి వొడితల సతీష్‌కుమార్‌లు అడ్వాన్స్‌డ్ ఇమేజ్ ప్రాసెసింగ్, మిచిన్ లెర్నింగ్ రంగంలో మరింత అన్వయించ దగిన సమాజానికి అవసరమైన పరిశోధనలు చేసినందుకు షేక్ మునవర్‌ని శుభాకాంక్షలతో అభినందించారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ ప్రొఫెసర్ ఎం.కోమల్ రెడ్డి, సీఎస్ఈ విభాగపు హెడ్ ప్రొఫెసర్ డాక్టర్ పొలాల నిరంజన్‌రెడ్డి, ఫిజికల్ సైన్స్, కెమిస్ట్రి అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ డి.ప్రభాకరాచారి, వివిధ విభాగాల డీన్‌లు, విభాగాధిపతులు, అధ్యాపకులు, సిబ్బంది పాల్గొన్నారు.

హోటల్ మేనేజ్‌మెంట్‌లో శిక్షణ, నియమాకానికి దరఖాస్తులు ఆహ్వానం



నవతెలంగాణ-సుబేదారి

హోటల్ మేనేజ్‌వమెంట్‌లో శిక్షణ, నియమాకానికి దరఖాస్తులు ఆహ్వాని స్తున్నట్లు జిల్లా ఉపాధి కల్పన అధికారి ఎం. మల్లయ్య తెలిపారు. తెలం గాణ ఓవర్సీస్ మ్యాన్ పవర్ కంపెనీ లిమిటెడ్ టామ్ కామ్ తెలంగాణ ప్రభుత్వ కార్మిక, ఉపాధి శిక్షణ కర్మాగారాల శాఖ కింద రిజిస్టర్డ్ రిక్రూట్మెంట్ ఏజెన్సీ జపాన్ ప్రభుత్వ పథకం స్పెసిఫైడ్ స్కిల్డ్ వర్కర్స్ కింద జపాన్లో పనిచేసేందుకు అర్హత కలిగిన హోటల్ మేనేజ్‌మెంట్ సిబ్బందికి శిక్షణ ,నియామకం కోసం ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహిస్తోందని మల్లయ్య పేర్కొన్నారు. నెలకు రూ.1లక్ష నుండి రూ.1.5 లక్షల వరకు జీతం ప్యాకేజీతో ఆకర్షణీయమైన ఉద్యోగ అవకాశాలు ఉన్నాయని అన్నారు. సురక్షితమైన,చట్టబద్ధమైన వలస మార్గాల ద్వారా రిక్రూట్మెంట్ ప్రక్రియను సులభతరం చేయడంలో టామ్ కామ్ అభ్యర్థులకు సహాయం చేస్తుందని పేర్కొన్నారు. తెలంగాణ నుంచి ఎంపికైన 20 మంది హాస్పిటాలిటీ అభ్యర్థుల పైలట్ బ్యాచ్ ప్రత్యేక శిక్షణ కార్యక్రమాన్ని టామ్ కామ్ 2024 ఫిబ్రవరి 20న విజయవంతంగా ప్రారంభించింది. ఇప్పుడు హాస్పిటాలిటీ రంగంలో తదుపరి బ్యాచ్ జపనీస్ భాషా శిక్షణ కోసం అభ్యర్థుల ఎంపిక ప్రక్రియని నిర్వహిస్తోంది. ఈ ఉద్యోగాలకు అర్హత సాధించడానికి, అభ్యర్థులు తప్పనిసరిగా హెూటల్ మేనేజ్ మెంట్ లో డిప్లొమా లేదా డిగ్రీని కలిగి ఉండాలి లేదా హెరీటల్ పరిశ్రమలో ఎఫ్, బీ గా అనుభవం కలిగి ఉండాలి, 22 నుండి 27 వయస్సులో ఉండాలని తెలిపారు. జపనీస్ భాషపై రెసిడెన్షియల్ శిక్షణ,జపాన్ లో పని చేయడానికి అవసరమైన అదనపు వత్తిపరమైన నైపుణ్యాలు ఎంపిక చేయబడిన అభ్యర్థులకు తరువాత అందించబడతాయని పేర్కొన్నారు. ఆసక్తి అర్హత గల అభ్యర్థులు టామ్ కామ్ వెబ్సైట్, మొబైల్ యాప్ లో నమోదు చేసుకోవాలని అన్నారు. వివరాలకు 8125251408 ని సంప్రదించాలని డిఈఓ మల్లయ్య కోరారు.

ప్రభుత్వ పాఠశాలల్లోనే మెరుగైన నాణ్యమైన విద్య

- ఎమ్మెల్యే కేఆర్.నాగరాజు



నవతెలంగాణ-హసన్‌పర్తి

కార్పొరేట్ విద్యాసంస్థలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలల్లోనే మెరుగైన నాణ్యమైన విద్య సాధ్యమని వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్.నాగరాజు అన్నారు. మండల కేంద్రంలోని జడ్పీఎస్ఎస్ బాలికల ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాల ఆవరణలో ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సదంర్భంగా వర్ధన్నపేట ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరై గ్రీన్ డేను ప్రారంభించి, విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, నోటుపుస్తకాలు, యూనిఫాంలను పంపిణీ చేసి మాట్లాడారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నాయకత్వంలో ప్రభుత్వ పాఠశాలలో సెమీ రెసిడెన్షియల్ విధానాన్ని ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. రెసిడెన్షియల్ పాఠశాల కంటే ప్రభుత్వ పాఠశాలల్లో చదివిన విద్యార్థులే అత్యధికంగా ఉన్నత స్థాయికి వెళ్లి ఉన్నత ఉద్యోగంలో స్థిరపడుతున్నారని చెప్పారు. ప్రభుత్వం విద్యారంగానికి పెద్దపీట వేస్తూ ప్రభుత్వ పాఠశాలల్లో అనేక మౌలిక సదుపాయాలను కల్పిస్తూ విద్యార్థులకు ఉన్నత విద్యనుఅందించడం లక్ష్యంగా మంచి విద్యను బోధించడం జరుగుతుందన్నారు. ఉచితంగా అందిస్తున్న విద్యను అభ్యసించి ఉన్నతస్థాయికి ఎదగాలను విద్యార్థులకు సూచించారు. ప్రతి తల్లిదండ్రులు పిల్లలను ప్రభుత్వ పాఠశాలకు పంపించడమే కాకుండా తల్లిదండ్రులు కూడా భాగస్వాములు కావాలని కోరారు. పాఠశాల ఆవరణలో విరివిగా మొక్కలను నాటి బాధ్యతగా వాటి నిర్వహణ బాద్యతలు తీసుకొని కాపాడాలని కోరారు. ఈ సందర్భంగా పాఠశాలకు హాజరైన ఎమ్మెల్యేకు ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు సన్మానించి పాఠశాలలో నెలకొని ఉన్న సమస్యలను పరిష్కరించాలని అభ్యర్థించారు.

ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సుమాదేవి, ఉపాధ్యాయులు, ఏపీ చైర్మన్ రజిత, స్థానిక డివిజన్ కార్పొరేటర్ గురుమూర్తి శివకుమార్, ప్రజా ప్రతినిధులు డివిజన్ అధ్యక్షుడు కనపర్తి కిరణ్, మండల అధ్యక్షుడు పోరెడ్డి మహేందర్‌రెడ్డి, పార్టీ నాయకులు రాజేశ్వరరావు, మాజీ సర్పంచ్ జోరిక పూల, ఆనంద్, గొర్రె కిరణ్, ఎర్రగట్టు దేవస్థానం చైర్మన్ ఆరెల్లి వెంకటస్వామి, యూత్ నాయకులు గొర్రె కిరణ్, బాక్సింగ్ కోచ్ శీలం పార్థసారథి, పెద్దమ్మ నర్సింహరాములు, ఎన్‌టీఆర్ మొగిళి, డివిజన్, మండల, గ్రామస్థాయి నాయకులు, కార్యకర్తలు, పాఠశాల విద్యార్థులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

నీట్ పరీక్షను తక్షణమే రద్దు చేయాలి : సీపీఐ



నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

నీట్ పరీక్షను తక్షణమే రద్దు చేయాలని, నీట్ పేపర్ లీకేజీ ఘటనపై జ్యుడీషియల్ విచారణ జరపాలని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు తక్కళ్లపల్లి శ్రీనివాసరావు డిమాండ్ చేశారు. గురువారం హనుమకొండ కాళోజీ జంక్షన్ లో సీపీఐ జిల్లా సమితి ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దగ్ధం చేసి నిరసన ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా తక్కళ్లపల్లి శ్రీనివాస రావు మాట్లాడుతూ మే 5వ తేదీన దేశవ్యాప్తంగా జరిగిన నీట్ పరీక్షను దాదాపు 24 లక్షల మంది విద్యార్థులు రాశారని, జూన్ 4న విడుదలైన నీట్ ఫలితాలలో ఎన్నడూ లేని విధంగా 67 మందికి 720/720 మార్కులు వచ్చాయని, టాప్ స్కోర్ వచ్చిన 67 మందిలో 6 గురు హర్యానా లోని ఒకే పరీక్ష కేంద్రంలో పరీక్ష రాయడంతో పలు అనుమానాలు తలెత్తాయని అన్నారు. నీట్ పరీక్ష కు ఒక రోజు ముందే మే 4న పక్కా ప్లాన్ ప్రకారం పేపర్ లీక్ చేయడం, ఇందుకోసం బీహార్ కు చెందిన ముఠా 35 మంది విద్యార్థుల నుండి రూ. 30 లక్షల చొప్పున భారీ మొత్తంలో డబ్బు వసూలు చేసినట్లు తేలిందని తెలిపారు.నీట్ పేపర్ లీకేజీ వ్యవహారం విద్యార్థుల పాలిట శాపంగా మారిందని, విద్యార్థుల జీవితాలతో అటు కేంద్ర ప్రభుత్వం, ఇటు నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ చెలగాటం ఆడాయని ఆరోపించారు. నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీని రద్దు చేయాలని డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు నేదునూరి జ్యోతి, జిల్లా కార్యదర్శి కర్రె బిక్షపతి, మాజీ జిల్లా కార్యదర్శి సిరబోయిన కర్ణాకర్, జిల్లా సహాయ కార్యదర్శి మద్దెల ఎల్లేష్, ఏఐఎస్ఎఫ్ జాతీయ ఉపాధ్యక్షుడు ఎన్. అశోక్ స్టాలిన్, జిల్లా కార్యవర్గ సభ్యులు మునిగాల బిక్షపతి,బాషబోయిన సంతోష్,ఏఐటీయూసి జిల్లా అధ్యక్షుడు వేల్పుల సారంగపాణి, కొట్టెపాక రవి, మాలోతు శంకర్ నాయక్, ఏశబోయిన శ్రీనివాస్, బత్తిని సదానందం, సుదర్శన్, కండె నర్సయ్య, రాజమణి, అనుకారి అశోక్, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

చేనేత పనిలేక ప్రత్యామ్నాయ మార్గాల్లో కార్మికులు



నవతెలంగాణ-శాయంపేట

చేనేత వత్తిపై ఆధారపడి జీవిస్తున్న కార్మికులకు చేనేత సొసైటీలో ఉపాధి లేకపోవడంతోప్రత్యామ్నాయ మార్గాలను అన్వేషిస్తున్నారు. శాయంపేట గ్రామానికి చెందిన చేనేత కార్మికుడు రంగు అనిల్ కుమార్ చేనేత పని లేక మసాలాలు అమ్ముతుండడం గురువారం నవతెలంగాణ క్లిక్ మనిపించింది. మండల కేంద్రంలోని చేనేత సొసైటీలో తయారైన వస్త్రాలను టెస్కో కొనుగోలు చేయకపోవడం, కొనుగోలు చేసిన వస్త్రాలకు బిల్లులు చెల్లించక పోవడంతో, ముడిసరకు లేక, ఆర్డర్లు రాక సొసైటీ మూతపడే పరిస్థితిలో కొట్టుమిట్టాడుతుంది. ఈ పరిస్థితులో చేనేతను నమ్ముకున్న కార్మికుడు రంగు అనిల్ కుమార్ సొసైటీ లో పనిచేస్తూ ఉపాధి లేక భీమండి, సూరత్ లాంటి ప్రదేశాలకు వలస వెళ్లాడు. కరోనా మహమ్మారి విజృంభించడంతో మార్చి 2020న స్వంత గ్రామానికి చేరుకొని సొసైటీలో చేనేత పని చేస్తున్నాడు. సొసైటీలో ఈ ఏడాది మార్చి నెల నుండి పని లేకపోవడంతో గత్యంతరం లేక వరంగల్ పట్టణం నుండి కిలోల చొప్పున మసాలాలు కొనుగోలు చేసుకుని వచ్చి, చిన్న చిన్న ప్యాకెట్లు తయారు చేసుకొని దుకాణాలకు, గ్రామస్తులకు విక్రయిస్తున్నాడు. భార్య బీడీ పనిచేస్తుందని, ఇద్దరు కుమారులను పోషించుకుంటున్నానని తెలిపాడు.